నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శనివారం 14, ఫిబ్రవరి 2026 16 పేజీలు





# ఆధిక్యత చాటుకున్న.. హస్తం

## మెజారిటీ మున్సిపాలిటీలో ఎగిరిన కాంగ్రెస్ జెండా



**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)**
ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలు శుక్రవారం ప్రకటించారు. ఉదయం ఏడు గంటలకు ఎన్నికల సిబ్బంది, ఏజెంట్లు, వివిధ పార్టీల అభ్యర్థులు కౌంటింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. ముందుగా బ్యాలెట్ పేపర్లను డ్రమ్ముల్లో పోశారు. ఆ తర్వాత 25 బ్యాలెట్ పేపర్లను కట్టలు కట్టారు. ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభమైంది. మధ్యాహ్నానికి ఒక్కొక్క వార్డు ఫలితం ప్రకటించారు. నల్లగొండ, సూర్యాపేట జిల్లాలోని కౌంటింగ్ కేంద్రాల వద్ద పోలీస్ శాఖ అధికారులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆంక్షలు విధించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకున్నారు. జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు నిరంతరం కౌంటింగ్ ప్రక్రియ పర్యవేక్షించారు. ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ ప్రక్రియ పూర్తి చేశారు. సూర్యాపేట జిల్లాలోని కోదాడ, నేరేడుచర్ల, హుజూర్నగర్, తిరుమలగిరి, సూర్యాపేట మున్సిపాలిటీల ఓట్ల లెక్కింపు శ్రీ వెంకటేశ్వర

2 లో..

- నల్లగొండ కార్పొరేషన్ కాంగ్రెస్ కైవసం
- మిర్యాలగూడలో మెజారిటీ వార్డులు గెలుచుకున్న హస్తం పార్టీ
- తిరుమలగిరి మున్సిపాలిటీని గెలుచుకున్న గులాబీ జెండా
- చిట్యాల మున్సిపాలిటీలో ట్రాన్స్ జెండర్ గెలుపు
- పోస్టల్ బ్యాలెట్‌లో సైతం కొనసాగిన హస్తం హవా
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 16 మున్సిపాలిటీలలో కాంగ్రెస్ గెలుపు
- పటిష్ట బందోబస్తు నడుమ కౌంటింగ్
- సంక్షేమ పథకాలే కాంగ్రెస్ ను గెలిపించాయన్న మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి
- రాజకీయ పక్షాల శ్రేణుల సంబరాలు
- క్యాంపు రాజకీయాలకు తెర
- ఈనెల 16న ప్రమాణస్వీకారోత్సవం



2 లో..

## నల్లగొండను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతా

**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

- నల్లగొండ అంటే కాంగ్రెస్...కాంగ్రెస్ అంటే నల్లగొండ
- నల్లగొండ కార్పొరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే కాకుండా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మున్సిపాల్టీల్లో సత్తా చాటాం
- బిఆర్ఎస్ ఓటమి ఒప్పుకొని...ఆత్మ విమర్శ చేసుకోవాలి
- రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యల పరిష్కార ఎజెండాగా మా పాలన కొనసాగుతుంది
- ప్రజలు మాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టేలా ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తా : మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

**నల్లగొండ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :**
నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలలో విజయం సాధించి చైర్మన్ పీఠం కైవసం చేసుకోవడం పట్ల



2 లో..

## యాదాద్రిలో క్లీన్‌స్లీప్..

- ఆరు మున్సిపాలిటీల్లో హస్తం హవా
- కారుశ్రేణులకు భారీ షాక్
- హస్తం శ్రేణుల్లో నయా జోష్
- యాదాద్రి జిల్లాలో ఆరు మున్సిపాలిటీని కైవాసం చేసుకున్న అధికార పార్టీ
- 64 వార్డుల్లో కాంగ్రెస్, 12 వార్డుల్లో బిజెపి, 19 వార్డుల్లో బిఆర్ఎస్, ఏడు వార్డుల్లో స్వతంత్రులు, సిపిఐ ఒక స్థానం ,సిపిఎం ఒక స్థానాల్లో విజయకేతనం
- జిల్లావ్యాప్తంగా సంబరాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ శ్రేణులు

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**
జిల్లాలో జరిగిన పురపాలక పోరులో అధికార పార్టీ ఘన విజయం సాధించి రాజకీయ సమీకరణాలను పూర్తిగా మార్చేసింది. ఆరు మున్సిపాలిటీల్లో స్పష్టమైన ఆధిక్యంతో పట్టణ పాలనపై పట్టు సాధించింది. మొత్తం 104 వార్డుల్లో జరిగిన పోరులో కాంగ్రెస్ 64 స్థానాలు కైవసం చేసుకోగా, బిఆర్ఎస్ 19, బిజెపి 12, స్వతంత్రులు 7, సిపిఐ 1, సిపిఎం 1 స్థానాల్లో విజయం సాధించాయి. ఇదిలా ఉండగా యాదాద్రి భువనగిరి జిల్లాలోని మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలో 12 స్థానాలకు ఎన్నికలు జరగగా



## సూర్యాపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ ఘన విజయం




**సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:**
శుక్రవారం, జిల్లా కేంద్రం లోని జరిగిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలలో జిల్లా కేంద్రంలోని మొత్తం 48, వార్డులకు గాను అధికార కాంగ్రెస్ పార్టీ 31 వార్డులు గెలిచి చైర్మన్ పీఠం కాంగ్రెస్ కైవాసం చేసుకుంది బి ఆర్ఎస్ పార్టీ 11 సీట్లకే పరిమితం అయింది. బిజెపి 1, ఒక స్థానం కైవాసం చేసుకుంది స్వతంత్ర అభ్యర్థులు 5, స్థానాలను గెలిచారు కాంగ్రెస్ నాయకులు బాణాసంచాలతో విజయోత్సవాలు జరుపుకున్నారు

## ఆధిక్యతను చాటుకున్న హస్తం

### మొదటి పేజీ తరువాయి..

ఇంజనీరింగ్ కళాశాల సూర్యాపేట జిల్లా కేంద్రంలో చేశారు. నల్లగొండ కార్పొరేషన్, మిర్యాలగూడ, దేవరకొండ, హాలియా, నందికొండ, చిట్యాల, చండూరు మున్సిపాలిటీల ఓట్ల లెక్కింపు కేటాయించిన కేంద్రాలలో సజావుగా జరిగే విధంగా చర్యలు తీసుకున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 1617 మంది అభ్యర్థుల భవితవ్యం తేలింది. గెలిచిన కౌన్సిలర్లు సంబరాలు చేసుకున్నారు. స్వీట్లు పంపిణీ చేశారు. ఈనెల 3న నామినేషన్ల ఉపసంహరించుకున్నప్పటినుండి వివిధ పార్టీల అభ్యర్థులు విస్తృతంగా ప్రచారం చేశారు. ఈనెల 11న పోలింగ్ జరిగింది. శుక్రవారం ఫలితాలను ప్రకటించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నల్లగొండ కార్పొరేషన్, 17 మున్సిపాలిటీలలో కాంగ్రెస్ హవా కొనసాగింది. కాంగ్రెస్ పూర్వ వైభవాన్ని చాటుకుంది. ఆధిక్యతను నిలుపుకుంది. నల్లగొండ కార్పొరేషన్ లో 48 వార్డులు ఉన్నాయి. కాంగ్రెస్ 28 వార్డులు, భారత రాష్ట్ర సమితి 9 వార్డులు, బిజెపి నాలుగు, ఎంఐఎం రెండు, సింహం గుర్తు 4, స్వతంత్రులు ఒకరు గెలుపొందారు. నల్లగొండ కార్పొరేషన్ గా ఏర్పడిన తర్వాత మొదటిసారి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పాగా వేసింది. మొదటి కార్పొరేషన్ మేయర్ గా ఎన్నికైన అవకాశం కాంగ్రెస్కు ప్రజలు కల్పించారు. హాలియా మున్సిపాలిటీలో 12 వార్డులో ఉండగా 11 వార్డులను కాంగ్రెస్ గెలుచుకోగా భారత రాష్ట్ర సమితి ఒక వార్డును మాత్రమే గెలుచుకుంది. దేవరకొండ మునిసిపాలిటీ పరిధిలో 20 వార్డులు ఉన్నాయి. కాంగ్రెస్ 11 వార్డులు, భారత రాష్ట్ర సమితి ఆరు వార్డులు, బిజెపి ఒక వార్డు, స్వతంత్ర అభ్యర్థులు రెండు వార్డుల్లో గెలిచారు. చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో 12 వార్డులు ఉండగా కాంగ్రెస్ 9 వార్డులు గెలుచుకుంది. భారత రాష్ట్ర సమితి రెండు వార్డులు స్వతంత్ర అభ్యర్థి ఒకరు గెలుపొందారు. నందికొండ మున్సిపాలిటీ పరిధిలో 12 వార్డులు ఉండగా కాంగ్రెస్ 11 వార్డులను గెలుచుకుంది. భారత రాష్ట్ర సమితి ఒక వార్డుకే పరిమితమైంది. నల్లగొండ తర్వాత మిర్యాలగూడ పెద్ద మున్సిపాలిటీ. మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో 48 వార్డులు ఉన్నాయి. కాంగ్రెస్ 31 వార్డులను గెలుచుకొని కాంగ్రెస్ జెండాను ఎగురవేసింది. భారత రాష్ట్ర సమితి అభ్యర్థులు 14 వార్డుల్లో గెలిచారు. స్వతంత్ర అభ్యర్థులు ఇద్దరు, బిజెపి అభ్యర్థులు ఒకరు గెలిచారు. చైర్మన్గా కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నిక కావటానికి 25 స్థానాల మ్యాజిక్ ఫిగర్ దాటడంతో మున్సిపల్ చైర్ పర్సన్ స్థానం కాంగ్రెస్ అభ్యర్థికి దక్కుతుంది. చండూరు మున్సిపాలిటీ పరిధిలో 10 వార్డులు ఉన్నాయి. ఆరు వార్డులు కాంగ్రెస్ గెలుచుకోగా భారత రాష్ట్ర సమితి మూడు వార్డులను సిపిఐ ఒక వార్డు గెలుచుకుంది. కాంగ్రెస్ మద్దతు సిపిఐ గెలుపొందింది. సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో 48 వార్డులు ఉన్నాయి. కాంగ్రెస్ 31 వార్డుల్లో గెలుచుకొని తన సత్తా చాటింది. భారత రాష్ట్ర సమితి 11 వార్డులు గెలుచుకుంది. స్వతంత్ర అభ్యర్థులు ఐదుగురు గెలుపొందగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ఒకరు మాత్రమే గెలిచారు. రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న హుజూర్నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ మెజార్టీ స్థానాలు గెలుచుకుంది. 28 వార్డులు ఉండగా కాంగ్రెస్ 19 వార్డులు భారత రాష్ట్ర సమితి నాలుగు వార్డులు సిపిఐ ఒకటి, సిపిఎం ఒకటి స్వతంత్ర అభ్యర్థులు ముగ్గురు గెలిచారు. ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కోదాడ మున్సిపాలిటీ కాంగ్రెస్ ఖాతాలో చేరింది. 35 వార్డులు ఉండగా కాంగ్రెస్ 27 వార్డులు గెల్చుకుంది. భారత రాష్ట్ర సమితి మూడు వార్డులు స్వతంత్ర అభ్యర్థులు ఐదుగురు గెలుపొందారు. కోదాడలో మూడు వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఏకగ్రీవమైన సంగతి తెలిసిందే. నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో 15 వార్డులు ఉన్నాయి. 9 వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందారు. ఐదు వార్డులు భారత రాష్ట్ర సమితి కైవసం చేసుకుంది. ఒక వార్డు టిఆర్ఎస్ పొత్తుతో బరిలోకి దిగిన జనసేన అభ్యర్థి గెలుపొందాడు. హుజూర్నగర్ నియోజకవర్గంలోని నేరేడుచర్ల, హుజూర్నగర్ రెండు మున్సిపాలిటీలు కాంగ్రెస్ తన ఖాతాలో వేసుకుంది. తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ ఓటమిపాలైంది. 15 వార్డులు ఉండగా 10 వార్డులలో భారత రాష్ట్ర సమితి అభ్యర్థులు విజయం సాధించగా కాంగ్రెస్ అభ్యర్థులు ఐదు స్థానాల్లో మాత్రమే గెలుపొందారు. దీంతో తిరుమలగిరి మున్సిపాలిటీ భారత రాష్ట్ర సమితి ఖాతాలోకి వెళ్ళింది. నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీలో ఒకటో వార్డులో కాంగ్రెస్ బలపరిచిన సిపిఎం అభ్యర్థి జిట్ట నగేష్ పై స్వతంత్ర అభ్యర్థి నాగిళ్ల సుధాకర్ ట్రాన్స్ జెండర్ 102 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అధికార కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థిని ఓడించి ట్రాన్స్ జెండర్ తన సత్తా చాటుకున్నారు. సూర్యాపేట జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలకు ఎన్నికలు జరగగా 4 మున్సిపాలిటీలలో కాంగ్రెస్ బాగా వేసింది. తిరుమలగిరి మున్సిపాలిటీ భారత రాష్ట్ర సమితి కైవసం చేసుకుంది. నల్లగొండ జిల్లాలోని ఆరు మున్సిపాలిటీలు, నల్లగొండ కార్పొరేషన్ కాంగ్రెస్ గెలుచుకుంది. భారత రాష్ట్ర సమితి అభ్యర్థులు అంతగా ప్రభావం చూపలేకపోయారు. అధికార పార్టీ కాంగ్రెస్ తన సత్తా చాటుకుని ఉమ్మడి నల్గొండ జిల్లాలో పూర్వ వైభవాన్ని నిలుపుకుంది. పార్టీపరమైన ఎన్నికలు కావడంతో స్వతంత్ర అభ్యర్థులు కూడా అంతగా ప్రభావం చూపలేదు. వామపక్షాలు బలంగా ఉన్న చోట పోటీ చేసి గెలిచారు. పలుచోట్ల రాజకీయ సమీకరణల ప్రకారం కాంగ్రెస్కు, మరి కొన్నిచోట్ల భారత రాష్ట్ర సమితికి మద్దతు ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేసిన సంక్షేమ పథకాలే కాంగ్రెస్ గెలుపును ఆశీర్వదించాలని ఆ పార్టీ నేతలు పేర్కొన్నారు. జరగబోయే మండల పరిషత్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ హవా కొనసాగుతుందని ధీమా మా వ్యక్తం చేస్తున్నారు. భారత రాష్ట్ర సమితి అభ్యర్థులు కూడా గట్టి పోటీ ఇచ్చారని ఆ పార్టీ నేతలు పేర్కొన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సఫలీకృతమయ్యామని, ఓట్లు కూడా ఆశించిన దాని కంటే ఎక్కువగానే సాధించినట్లు టిఆర్ఎస్ నాయకులు పేర్కొంటున్నారు. పట్టణాలలో బిజెపి పటిష్టంగా ఉందని అనుకున్నప్పటికీ ఫలితాలను పరిశీలిస్తే అందుకు భిన్నంగా పరిస్థితులు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆరు మున్సిపాలిటీలను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. భువనగిరి, భూదాన్ పోచంపల్లి, యాదగిరిగుట్ట, ఆలేరు, చౌటుప్పల్, మోత్కూరు మున్సిపాలిటీలను కాంగ్రెస్ తన ఖాతాలో వేసుకుంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నల్లగొండ కార్పొరేషన్ మేయర్ స్థానాన్ని 16 మున్సిపాలిటీల చైర్పర్సన్ల పీఠాలను కాంగ్రెస్ గెలుచుకుంది. సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మున్సిపాలిటీలో మాత్రం భారత రాష్ట్ర సమితి గులాబీ జెండాను ఎగురవేసింది. మోత్కూరు మున్సిపాలిటీలో 12 వార్డులు ఉండగా కాంగ్రెస్ ఎనిమిది భారత రాష్ట్ర సమితి మూడు స్వతంత్ర అభ్యర్థి ఒకరు గెలుపొందారు. యాదాద్రి భువనగిరి మున్సిపాలిటీలో 35 వార్డులు ఉండగా కాంగ్రెస్ 22 భారత రాష్ట్ర సమితి నాలుగు బీజేపీ నాలుగు స్వతంత్ర అభ్యర్థులు ఐదు స్థానాల్లో గెలుపొందారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో 20 వార్డులు ఉండగా 13 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందారు. భారత రాష్ట్ర సమితి అభ్యర్థులు ముగ్గురు బిజెపి అభ్యర్థులు ముగ్గురు సిపిఎం ఒకరు గెలుపొందారు. యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో 12 వార్డులు ఉండగా 9 వార్డులు కాంగ్రెస్ కైవసం చేసుకుంది. బిజెపి రెండు స్థానాలను భారత రాష్ట్ర సమితి ఒక స్థానంలో గెలుపొందింది. నల్లగొండ కార్పొరేషన్ కాంగ్రెస్ గెలుచుకోవడంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేసిన కృషి ఫలించింది. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం నల్లగొండలో కార్పొరేషన్ గా రూపొందించి పార్టీ అభ్యర్థులను గెలిపించి స్మార్ట్ సిటీగా నల్లగొండను తీర్చిదిద్దుతానని ఇచ్చిన హామీ నెరవేర్చేందుకు ఇక ఆయన ప్రయత్నాలు ప్రారంభించనున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు కాంగ్రెసును గెలిపించాయన్నారు. రాష్ట్ర మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎన్నికల ఫలితాలపై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయాలు రాష్ట్ర ప్రభుత్వ పనితీరును ప్రతిబింబిస్తుందన్నారు. ప్రభుత్వం చేపట్టిన విప్లమాత్మక సన్నబియ్యం పంపిణీ ఈ ఎన్నికల్లో గేమ్ చేంజర్ గా మారిందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందడంతో ఆశీర్వదించారన్నారు. సాగునీటి రంగంలో సాధించిన విజయాలు భారతదేశ చరిత్రలోనే నిలిచిపోయింద న్నారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ విధానాలు ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేశాయన్నారు. గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలను పరిశీలిస్తే ప్రజలంతా కాంగ్రెస్ వెంటే ఉన్నారని స్పష్టమవుతుందన్నారు. సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా నిలిచిందన్నారు. పార్టీ కార్యకర్త ల అహర్నిశల కృషి ఫలితంగా పురపాలక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించిందని సూర్యాపేట జిల్లాలో కాంగ్రెస్కు తిరుగు లేదన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. స్వీట్లు పంపిణీ చేశారు. ఈనెల 16న ప్రమాణస్వీకారం జరగనున్నందున క్యాంపు రాజకీయాలు కూడా ప్రారంభమయ్యాయి. గెలుపొందిన వార్డు సభ్యులను ప్రలోభాలకు గురి చేయకుండా ఉండేందుకుగాను ఆయా పార్టీల అధిష్టానాలు గెలుపొందిన వార్డు సభ్యులను క్యాంపు కు తరలించారు . మరో రెండు రోజులపాటు వారిని రహస్య ప్రాంతాలలో ఉంచనున్నారు. నేరుగా ప్రమాణ స్వీకారానికి హాజరయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. మున్సిపాలిటీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించిన వివిధ రాజకీయ పక్షాల నాయకులకు, అభ్యర్థులకు, అధికారులకు ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు కృతజ్ఞతలు తెలిపారు.

## యాదాద్రిలో క్లీన్ స్లిప్..

### మొదటి పేజీ తరువాయి..

అందులో కాంగ్రెస్ 8స్థానాలు ,బిఆర్ఎస్ మూడు, స్థానాలు, ఇండిపెండెంట్ ఒక స్థానాన్ని కైవసం చేసుకున్నారు .భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో 35 వార్డు స్థానాలకు ఎన్నికలు జరగగా 22 స్థానాల్లో కాంగ్రెస్ ,నాలుగు స్థానాల్లో బిజెపి, నాలుగు స్థానాల్లో బిఆర్ఎస్ ,ఐదుగురు స్వతంత్రులు విజయం సాధించారు. అదే ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో 12 స్థానాలకు ఎన్నికలు జరగా అందులో ఏడు స్థానాలకు కాంగ్రెస్, రెండు స్థానాలు బిజెపి ,మూడు స్థానాలు బిఆర్ఎస్ కైవాసం చేసుకుంది .యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలో 12 స్థానాలకు ఎన్నికలు జరగా అందులో 8 స్థానాలు కాంగ్రెస్, రెండు స్థానాలు బిజెపి, ఒక స్థానం బిఆర్ఎస్, మరోస్థానం సిపిఐ కైవసం చేసుకుంది .చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో 20 వార్డు స్థానాలకు ఎన్నికల జరగా అందులో 13 స్థానాలు కాంగ్రెస్ ,మూడు స్థానాలు బిజెపి, మూడు స్థానాలు బిఆర్ఎస్ మరోస్థానం సిపిఎం గెలుచుకుంది .పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో 12 స్థానాలకు ఎన్నికలు జరగా అందులో ఆరు స్థానాలు కాంగ్రెస్ ,ఒక స్థానం బిజెపి, ఐదు స్థానాలు బిఆర్ఎస్, మరో స్థానం ఇండిపెండెంట్ గెలుచుకున్నారు. ఇది ఇలా ఉండగా యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆర్ మున్సిపాలిటీలో ఉండగా కేవలం పోచంపల్లి స్థానం మినహా మిగిలిన ఐదు స్థానాల్లో టిఆర్ఎస్ శ్రేణులు అధికార పార్టీ హావాకు బ్రేకులు వేయలేకపోయారు.

**పట్టణ ఓటర్ల తీర్పు స్పష్టం...**

ఈ ఎన్నికల్లో పట్టణ ఓటర్లు అభివృద్ధి, పారదర్శక పాలన, మౌలిక వసతుల మెరుగుదల అంశాలపై స్పష్టమైన తీర్పు ఇచ్చినట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. డ్రైనేజీ, తాగునీటి సరఫరా, రహదారుల నిర్మాణం, వీధి దీపాల సమస్యలు ప్రధాన చర్చగా మారాయి. యువత, మహిళా ఓటర్ల ప్రభావం గణనీయంగా కనిపించింది. స్వయం సహాయక సంఘాల మహిళలు, ఉద్యోగార్థి యువత ఈసారి నిర్ణయాత్మక ఓటు వేశారు.

**కారుశ్రేణులకు గట్టి దెబ్బ...**

గత ఎన్నికల్లో బలమైన ప్రదర్శన చేసిన కారుశ్రేణులు ఈసారి వెనుకబడ్డాయి. కొన్ని వార్డుల్లో స్వల్ప తేడాతో ఓటమి చవిచూడటం, అంతర్గత విభేదాలు ప్రభావం చూపినట్లు పార్టీ వర్గాలు అంగీకరిస్తున్నాయి. బిజెపి కొన్ని పట్టణ ప్రాంతాల్లో ఓటు వాటాను పెంచుకున్నప్పటికీ, అధికారానికి దూరంగానే నిలిచింది.

**కీలక వార్డుల్లో ఆసక్తికర పోటీ...**

కొన్ని వార్డుల్లో వందకు లోపే ఓట్ల తేడాతో ఫలితాలు తేలడం ఆసక్తికరంగా మారింది. స్వతంత్ర అభ్యర్థులు 7 స్థానాలు గెలుచుకోవడం స్థానిక అసంతృప్తికి సంకేతంగా విశ్లేషిస్తున్నారు. ఎన్నికల లెక్కింపు కేంద్రాల వద్ద ఉదయం నుంచే ఉత్కంఠ వాతావరణం నెలకొంది. భద్రతా చర్యల మధ్య ఫలితాలు ప్రకటించగా, ఎక్కడా పెద్దగా అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోలేదు.

**చైర్పర్సన్ ఎన్నికలపై దృష్టి...**

ఇప్పుడు అందరి దృష్టి చైర్పర్సన్, వైస్ చైర్పర్సన్ ఎన్నికలపై కేంద్రీకృతమైంది. స్పష్టమైన మెజార్టీ ఉండటంతో అధికార పార్టీకి ఏకగ్రీవ అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే స్వతంత్రుల మద్దతు కోసం రాజకీయ చర్చలు వేగం పుంజుకున్నాయి.

**జిల్లావ్యాప్తంగా సంబరాలు...**

ఫలితాల ప్రకటన వెంటనే పట్టణాల్లో పార్టీ కార్యాలయాల వద్ద మిఠాయిల పంపిణీ, ర్యాలీలు, బాణాసంచా పేలుళ్లతో సంబరాలు నిర్వహించారు. నాయకులు ఈ విజయాన్ని "ప్రజల విశ్వాసానికి నిదర్శనం"గా అభివర్ణించారు. మరోవైపు ప్రతిపక్ష శ్రేణులు ఓటమిపై సమీక్షకు సిద్ధమవుతున్నాయి.

**రాజకీయ విశ్లేషణ...**

ఈ ఫలితాలు రానున్న స్థానిక సంస్థల రాజకీయాలకు దిశానిర్దేశం చేసే అవకాశముంది. పట్టణాల్లో అధికార పార్టీ బలపడటం జిల్లా స్థాయి రాజకీయ సమీకరణాలపై ప్రభావం చూపనుంది. పట్టణ అభివృద్ధి పనులు వేగవంతం చేయడమే తదుపరి సవాల్‌గా నిలుస్తోంది. ప్రజల ఆశలు నెరవేర్చగలిగితేనే ఈ విజయాన్ని నిలబెట్టుకోవచ్చని విశ్లేషకులు సూచిస్తున్నారు.

## నల్లగొండను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతా

### మొదటి పేజీ తరువాయి..

రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. నల్లగొండకు చేరుకుని గెలుపొందిన పార్టీ అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా క్లాక్ టవర్ సెంటర్లో మాట్లాడారు. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ను హైదరాబాదుకు దీటుగా అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. గెలుపొందిన అభ్యర్థులంతా అభివృద్ధి కోసం కృషి చేయాలని తెలిపారు. ఎన్నికలలో గెలుపోటములు సహజమని అన్నారు. ఓడిపోయిన అధైర్య పడకుండా డివిజన్లో ఉన్న సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. నల్లగొండ అంటే కాంగ్రెస్ అని...కాంగ్రెస్ అంటే నల్లగొండ అని ప్రజలు మరోసారి రుజువు చేశారని పేర్కొన్నారు. మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక తర్వాత నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో మరిన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరుగుతుందని అన్నారు. వారానికి రెండు రోజులు నల్లగొండలోనే ఉండి పేదోళ్ల కష్టాలు, సమస్యలు నిర్వహిస్తానని పేర్కొన్నారు. ఇకనుంచి ప్రతి డివిజన్లో ప్రజా దర్బారు నిర్వహిస్తానని వెల్లడించారు. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పీఠాన్ని కాంగ్రెస్ కైవసం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గెలుపొందిన పార్టీ అభ్యర్థులందరికీ విషెస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, తిప్పర్తి మాజీ జెడ్పిటిసి పాశం రామ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, కార్పొరేటర్లు ఇటికాల మంగమ్మ శ్రీనివాస్, మారగొని నవీన్ గౌడ్ తదితరులు ఉన్నారు

# మోజార్టీలో నెంబర్ 1 స్థానం దక్కించుకున్న కోదాడ మున్సిపాలిటీ.

**..... 30వ వార్డులో కారింగుల ఉమా**

**అంజన్ గౌడ్ 1236 ఓట్ల మెజారిటీ.**

....కోదాడ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త : కోదాడ మున్సిపల్ పరిధిలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగి శుక్రవారం ఫలితాలు వెల్లడైనాయి. మోజార్టీలో నెంబర్ 1 స్థానం కోదాడ మున్సిపాలిటీకి దక్కింది. కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని 30వ వార్డులో కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి కారింగుల ఉమా అంజన్ గౌడ్ 1236 ఓట్ల మెజారిటీతో గెలుపొందింది. 30వ వార్డులో మొత్తం ఓటర్లు 1913 ఉండగా 1434 ఓట్లు పోలయ్యాయి. 12 ఓట్లు రిజెక్ట్ కాగా, నోట కు 9 ఓట్లు పడ్డాయి. సమీప బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని సైదమ్మ కు 98 ఓట్లు వచ్చాయి. దీంతో అత్యధిక మెజార్టీతో నెంబర్ వన్ మెజార్టీ వచ్చిన వార్డుగా



నిలిచింది. ఈ సందర్భంగా గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థి కారింగుల ఉమా అంజన్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా పాలన కు, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లు కోదాడ నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి కి ప్రజలు పట్టం కట్టారన్నారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తన భర్త కాంగ్రెస్ నాయకులు కారింగుల అంజన్ గౌడ్ గత పది సంవత్సరాల నుండి వార్డు ప్రజలకు చేసిన సేవకు వార్డు ప్రజలు తనకు మెజార్టీ రూపంలో కానుక ఇచ్చారని, వార్డు లోని ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. మున్సిపల్ ఎన్నికలల్లో ఇన్చార్జిలుగా వ్యవహరించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేఎల్ఎన్ ప్రసాద్, చిలుకూరు మాజీ జడ్పిటిసి బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, కోదాడ మండల కాంగ్రెస్ నాయకులు, వార్డు కార్యకర్తలు, నాయకులు శక్తి వంచన లేకుండా కృషి చేశారని వారి కృషికి దక్కిన ఫలితమే ఈ విజయమని, ఈ విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీస్వయంభూ ధర్శనములో భక్తులకు అసౌకర్యం కలుగకుండా చూడాలి

.......డి.యస్.పి. శ్రీనివాసరెడ్డి



**మేళ్ళచెరువు ఫిబ్రవరి 13 ప్రభాతవార్త** స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభూ శంభు లింగేశ్వరస్వామి వారి మహా శివరాత్రి కళ్యాణ మహోత్సవముల, బ్రహ్మోత్సవముల 5రోజుల తిరునాళ్ళజాతర ఏర్పాట్లను శుక్రవారం డి.యస్.పి. శ్రీనివాపరెడ్డి పరిశీ లించారు. క్యూలైన్లు, ఎదుల పందెముల, కబడ్డీ పోటీల ఏర్పాట్లను పరి శీలించారు. ఈ సంధర్భముగా డి.యస్.పి. మాట్లాడుతూ లక్షలాదిమంది పాల్గొనే తిరునాళ్ళజాతరా కార్యక్రమాలలో శ్రీస్వయంభూశివలింగమును దర్శించుకునేందుకు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు జరుగకుండా చూడాలని కోరారు. జాతర బంధోబస్తుకు 11మంది సి.ఐ.లను, 37 మంది యస్.ఐ.లను, 600మంది పోలీసులను ఏర్పాటుచేసామని తెలిపారు. ఈ కార్యక్రమాలలో యస్.ఐ. పరమేశ్, ఆలయ చైర్మన్ వెండ్లి అచ్చయ్య, కార్యనిర్వహణాధికారి నాగేళ్ళ శంభిరెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ తో పాటు ధర్మకర్తలు, జాతరకమిటీల సభ్యులు పాల్గొన్నారు.

## డీఎస్పీ ని వెంటనే సస్పెండ్ చేయాలి

నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 13



అధికార పార్టీకి వత్తాసు పలుకుతూ దొంగ ఓట్లకు సహకరించిన డిఎస్పి శివరాంరెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ నార్కెట్పల్లి పట్టణ భారతీయ జనతా పార్టీ నాయకులు ధర్నా నిర్వహించారు. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల పోలింగ్ రోజున 10వ డివిజన్ లో దొంగ ఓట్లు వేస్తున్నారు అన్న సమాచారం మేరకు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి వచ్చి పరిశీలుస్తుండగా డి ఎస్ పి శివరాం రెడ్డి అసభ్య పదజాలంతో దూషించారని వారన్నారు. అధికార పార్టీకి తొత్తుగా మారి దొంగ ఓట్లు వేపిస్తున్న డియస్పీ శివరాం రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని కోరుతూ శుక్రవారం నార్కట్ పల్లి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు మేడబోయిన శ్రీనివాస్ ఆద్వర్యంలో నల్గొండ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శులు నోముల రాజు, బిళ్ళకంటి శ్రీకాంత్, 1వ వార్డు సభ్యులు వడ్డెగోని రామలింగం, 3వ వార్డు సభ్యులు పాలకూర రమేష్, తోటకూర శివ కుమార్, రావుల తిరుమలేష్, పసునూరి సంపత్, పల్లెర్ల నాగరాజు, పానుగుల్ల శివ, దినేష్, మంచికంటి సంతోష్, వెంకట్ రెడ్డి, వేణు తదితరులు పాల్గొన్నారు.

## చింత్రియాల గ్రామంలో నేటి నుండి తిరునాళ్లు

చింతలపాలెం (ప్రభాతవార్త) ఫిబ్రవరి 13:



నేటి నుండి చింత్రియాల గ్రామంలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి, శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ నీలకంటేశ్వర స్వామి 34వ వార్షికోత్సవ కళ్యాణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయని గ్రామ సర్పంచ్ సకినాల తిరుపతిరావు, ఆలయ చైర్మన్లు ఎర్రగొర్ల ఫకీరయ్య యాదవ్, కొంకాయల సందీప్ రెడ్డి, శుక్రవారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు. 14, 15 వ తేదీలలో స్వామి వారి కళ్యాణ వేడుకలు జరుగు తాయని, పరిసర ప్రాంతాల ప్రజలు కళ్యాణ మహోత్సవ వేడుకలలో భక్తిశ్రద్ధలతో పాల్గొనాలని కోరారు. అదే విధంగా 16 వ తేదీ నుండి 20 వ తేదీ వరకు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల ఎద్దుల బండ బండలాగుడు ప్రదర్శనలు, కబడ్డీ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తెలిపారు. ఎద్దుల పందాల సీనియర్ విభాగంలో మొదటి బహుమతి విజేతకు హోండా షైన్ బైక్ ను, రెండవ బహుమతి విజేతకు హెచ్ఎఫ్ డీలక్స్ బైక్ ను,

## పరమేశ్వరుని సన్నిధిలో మహాశివరాత్రి వేడుకలు

నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 13

తెలంగాణ శ్రీశైలంగా విరాజిల్లుతున్నటువంటి నల్లగొండ జిల్లా నార్కట్పల్లి మండలంలోని ప్రసిద్ధ సేవ క్షేత్రం చెరువుగట్టు శ్రీ శ్రీ పార్వతి జడల రామ లింగేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి, అమావాస్య పర్వదినములు వైభవంగా నిర్వహించడానికి అని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎస్ మోహన్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 15 నుండి 17 వరకు జరగనున్న కార్యక్రమాలలో భాగంగా మహాశివరాత్రి పర్వదినమున ప్రాత:కాలార్చన, ఏకాదశ రుద్రాభిషేకములు, సహస్ర నామార్చన, భక్తులచే అభిషేకములు మరియు సాంస్కృతిక కార్య క్రమములు ఏర్పాటు చేయబడినవని, అదేవిధంగా అమావాస్య పర్వదినము సందర్భంగా గట్టుపైన మహామండపము నందు శ్రీ స్వామివారికి లక్షపుష్పార్చన కార్యక్రమము అత్యంత వైభవముగా నిర్వహించబడును కావున మహాశివరాత్రి మరియు అమావాస్య పర్వదినముల కార్య క్రమములను, దర్శనములు చేసుకొనుటకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## పేదలకు అండగా తపాలా ప్రమాణాల బీమా

కాటారం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

కాటారం మండలం చిద్నేపల్లి గ్రామానికి చెందిన తోటపల్లి బాపు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారు చిద్నేపల్లి పోస్టాఫీసులో ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి భీమా పాలసీ (సంవత్సరానికి రూ.436 ప్రీమియం) తీసుకోవడంతో, బీమా కింద వారి కుటుంబానికి రూ.2 లక్షలు మంజూరు కావడం జరిగింది. రేగులగూడెంలో చెక్కులు అందజేస్తు, దీనికి సంబంధించిన చెక్కులను బుధవారం మృతుని కుటుంబ సభ్యులకు తపాలా సిబ్బంది రేగులగూడెం గ్రామంలో అందజేశారు.




## దేవాలయానికి రథం బహుకరణ

గరిడేపల్లి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :



గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలోని సత్యభామ సమేత వేణుగోపాల స్వామి దేవాలయానికి దాతలు లక్ష రూపాయల విలువగల రథాన్ని శుక్రవారం అందించారు. పొనుగోడు గ్రామానికి చెందిన ఏడిపాల రాములమ్మ జ్ఞాపకార్థం ఆమె భర్త లింగారెడ్డి, కుమారుడు ఎడిపాల సత్య నారాయణ రెడ్డి, ధర్మపత్ని నాగమణి, మనుమడు పవన్ కుమార్ రెడ్డిలు రథాన్ని దేవాలయానికి బహూకరించారు. పొనుగోడు గ్రామంలో ప్రతి ఏడాది వేణుగోపాల స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. కళ్యాణం అనంతరం స్వామివారిని ఊరేగించేందుకు ఈ రథాన్ని ఉపయోగించుకునే అవకాశం కలిగింది. వేణుగోపాల స్వామి ఆలయానికి లక్ష రూపాయలతో రథాన్ని బహుకరించడం పట్ల గ్రామస్తులు, భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

## నేరేడుచర్ల మున్సిపాలిటీలో జనసేన పార్టీ పాగా

నేరేడుచర్ల ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



మున్సిపాలిటీ రెండవ సాధారణ ఎన్నికలలో నేరేడు చర్ల మున్సిపాలిటీలో జరిగిన ఎన్నికలో 14వ వార్డు నుండి జనసేన పార్టీ అభ్యర్థి అర్రురి విజయలక్ష్మి 29 ఓట్లతో గెలుపొందారు, 14వ వార్డు జనరల్ మహిళ రిజర్వేషన్ కాగా బి ఆర్ఎస్ పార్టీ మద్దతుతో జనసేన పార్టీ హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్ చార్జ్ సరికొప్పుల నాగేశ్వరరావు సతీమణి అర్రురి విజయలక్ష్మి పోటీ చేయగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వల్లంశెట్ల జ్యోతి పై 29 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు, జనసేన పార్టీ బి ఆర్ఎస్ మద్దతుతో ఒక స్థానంలో పోటీ చేయగా ఆస్థానం లో విజయం సాధించి మొట్టమొదటిసారిగా నేరేడుచర్ల మున్సిపాలిటీలో జనసేన పార్టీ అభ్యర్థి విజయం సాధించారు

## పోస్టల్ బ్యాలెట్‌లో బిఆర్ఎస్ ఆధిక్యం

**నేరేడుచర్ల ఫిబ్రవరి 13 ప్రభాతవార్త** నేరేడుచర్ల మున్సిపాలిటీలో జరిగిన ఎన్నికల లో పోస్టల్ బ్యాలెట్ లలో బిఆర్ఎస్ పార్టీ ఆధిక్యం సాధించింది, 71 ఓట్లు పోస్టల్ బ్యాలెట్ లో పోలింగ్ జరగ గా బి ఆర్ఎస్ పార్టీ 35 ఓట్లు, కాంగ్రెస్ పార్టీ 31 ఓట్లు, జనసేన పార్టీ 3 ఓట్లు, బిజెపి ఒక ఓటు, స్వతంత్ర అభ్యర్థి ఒక ఓటు పొందారు

## గుంటూరు పల్లి లో ఉచిత పశువైద్య శిబిరం

చిట్యాల, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:



మండలంలోని గుంటూరు పల్లి గ్రామంలో జిల్లా పశు గణనాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యం లో శుక్రవారం పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్స అందించడం జరిగిందని పశు వైద్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి వెంకన్న తెలిపారు. శిబిరానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ గుంటిపల్లి నాగమల్లేశ్వర్ రావు, ఉప సర్పంచ్ ముద్దన నాగరాజు లు హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. పశు వైద్య శిబిరంలో 52 పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందని అసిస్టెంట్ డైరెక్టర్ జి వెంకన్న తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిన ప్రతి దూడకు గంటలోపు జున్నుపాలు తాగించడం వలన రోగ నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు, 24 గంటల లోపు దూడకు టిటి ఇంజక్షన్ వేయించాలని, దీనివలన ధనుర్వాతం రాకుండా నివారించవచ్చని పేర్కొన్నారు. ప్రతి రైతు పశుగ్రాసం కోసం కొత్త స్థలాన్ని కేటాయించి పచ్చి గడ్డిని పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో చల్లగారిగ పశు వైద్యాధికారి అప్పని అజయ్, గోపాలమిత్ర సూపర్ వైజర్ ప్రకాష్ రెడ్డి, ఎల్ ఎ సి దివ్య, సిబ్బంది సుజాత, కర్ణాకర్, గోపాల మిత్రులు లక్ష్మణ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.




# కోదాడ మున్సిపాలిటీ హస్తగతం.....

**కోదాడ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :**

ఈనెల 11న జరిగిన మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి సూర్యాపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించబడింది కోదాడ మున్సిపాలిటీలో 35 వార్డులకు గాను 27 వార్డులను కాంగ్రెస్ పార్టీ గెలిచి చైర్మన్ పీఠాన్ని హస్తగతం చేసుకుంది. 35 వార్డులలో 27 వార్డులను కాంగ్రెస్ దక్కించుకోగా బీఆర్ఎస్ కు మూడు వార్డులు స్వతంత్ర అభ్యర్థులకు స్వతంత్ర అభ్యర్థులకు ఐదు వార్డులు దక్కాయి. చైర్మన్ పీఠానికి కావాల్సిన మ్యాజిక్ ఫిగర్ 18 కావడంతో సునాయాసంగా కాంగ్రెస్ పార్టీకి చైర్మన్ పీఠం దక్కింది ఎన్నికల ఫలితాలు వార్డుల వారీగా1 వార్డు కాంగ్రెస్ సామినేని రజనినరేష్ (1038),2 వ వార్డు కాంగ్రెస్ కాటంరాజు, 3 వా వార్డు కాంగ్రెస్ గోపి, 4 వా వార్డు కాంగ్రెస్ సుజాత (168),5 వ వార్డు బి ఆర్ ఎస్ కందుల చంద్రశేఖర్ (70), 6 వ వార్డు కాంగ్రెస్ తుమ్మల నాగేంద్రమ్మ కన్నయ్య (468), 7 వ వార్డు కాంగ్రెస్ చైతన్య నాయక్ (381), 8 వ వార్డు కాంగ్రెస్ రామిశెట్టి ఉదయశ్రీ హరిప్రసాద్ (727), 9 వ వార్డు బి ఆర్ ఎస్ చీమ నరేష్ (50), 10 వ వార్డు బి ఆర్ ఎస్ మామిడి రామారావు (78), 11 వ వార్డు కాంగ్రెస్ మల్లీశ్వరి రెడ్డి (ఏకగ్రీవం),12 వ వార్డు కాంగ్రెస్ గుండపనేని పద్మావతి (106), 13 వ వార్డు కాంగ్రెస్ సైదాబాబు గురవమ్మ (160), 14 వ వార్డు కాంగ్రెస్ కందుల కోటేశ్వరరావు (854), 15 వ వార్డు కాంగ్రెస్ షఫీ (237), 16వ వార్డు కాంగ్రెస్ ఖాజా అబ్బాస్ (16), 17 వ వార్డు కాంగ్రెస్ నర్సయ్య (356), 18 వ వార్డు స్వతంత్ర అభ్యర్థి కర్రిసుబ్బారావు (20),19 వ వార్డు కాంగ్రెస్ కొల్లా కోటిరెడ్డి.(171), 20 వ వార్డు స్వతంత్ర అభ్యర్థి జిల్లపల్లి నాగేశ్వరావు (204), 21 వ వార్డు కాంగ్రెస్ కట్టెబోయిన జ్యోతి శ్రీనివాస్ యాదవ్ (ఏకగ్రీవం),22 వ వార్డు కాంగ్రెస్ త్నున కృష్ణ (324),23 వ వార్డు కాంగ్రెస్ వాడపల్లిరంగమ్మ (230),24వ వార్డు కాంగ్రెస్ చలపాటి శివ (364),25వ వార్డు స్వతంత్ర అభ్యర్థి బాబా, 26 వ వార్డు కాంగ్రెస్ షేక్ నేహా నాజు,27వ వార్డు కాంగ్రెస్ షాబుద్దీన్,28 వ వార్డు కాంగ్రెస్ తోట జ్యోతిశ్రీనివాస్ (764),29 వ వార్డు స్వతంత్ర అభ్యర్థి స్వప్న (78),30వ వార్డు కాంగ్రెస్ కారింగుల ఉమా(1234),31 వ వార్డు కాంగ్రెస్ ఎర్నేని కుసుమ బాబు (ఏకగ్రీవం), 32 వ వార్డు కాంగ్రెస్ పాశం శ్రీనివాస్(44),33 వ వార్డు కాంగ్రెస్ ఏసు పాదం, 34వ వార్డు స్వతంత్ర అభ్యర్థి గంధం బాలేంద్ర పాండు (230), 35వ వార్డు కాంగ్రెస్ పార సీతయ్య సత్యవతి. (794) లు కౌన్సిలర్లుగా ఎన్నిక కాబడ్డారు.

## కోదాడ మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజల తీర్పు కాంగ్రెస్ అభివృద్ధికి నిదర్శనం

**అనంతగిరి ఫిబ్రవరి 13 ప్రభాత వార్త:**



కోదాడ మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజల తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధికి నిదర్శనమని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి ఓ ప్రకటన ద్వారా అన్నారు. కోదాడ మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం చేసుకున్న సందర్భంగా ఆయన ఆనందం వ్యక్తం చేశారు.మరో సారి కోదాడ అడ్డ పద్మమ్మ అడ్డా అని స్పష్టం అయిందన్నారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ల అభివృద్ధి,పారదర్శక పాలనతోనే కాంగ్రెస్ అభ్యర్థులను విజయతీరలకు చేర్చిందని తెలిపారు.ఎన్నికల సమయంలో ప్రతిపక్షాలు అనేక విమర్శలు చేసిన,అపోహలు సృష్టించేందుకు ప్రయత్నాలు చేసినా ఉత్తమ్ దంపతులపై ప్రజలకున్న నమ్మకంతో ప్రతిపక్షాలకు ప్రజలు ఓటుతో సరైన సమాధానం చెప్పారన్నారు.ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి నాయ..

## పురుగుమందు డబ్బాతో రైతులు నిరసన



**అనంతగిరి ఫిబ్రవరి 13 ప్రభాత వార్త:**

పైరుకు అదును దాటుతున్నా యూరియా అందడం లేదంటూ రైతులు ఆందోళనకు దిగారు. మండల పరిధిలోని ఖానాపురం గ్రామాల్లోని రైతులు పురుగు మందు డబ్బాలు పట్టుకుని రోడ్డుపై నిరసన తెలిపారు.ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ గత వానాకాలం సీజన్‌లో కూడా యూరియా కొరత ఏర్పడిందన్నారు.యాసంగి వరి సాగుకు యూరియా కావాలని అడిగినా అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.వానాకాలం సీజన్‌లో యూరియా ఎంత అవసరమో యాసంగిలోనూ అంతే అవసరం ఉంటుందన్నారు.ముందస్తుగా యూరియా సప్లై చేయడంలో వ్యవసాయ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు.ముందస్తు ఆలోచన లేదని రైతుల గోస పట్టడంలేదని వాపోయారు.సహకార సంఘ కార్యాలయానికి ఒక లారీ లోడు వస్తే యాప్‌లో రెండు నిమిషాల్లోనే పక్క మండలాల రైతులు బుక్ చేసుకున్నారని తెలిపారు.చదువురాని వారు,టచ్ ఫోన్లు లేని రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మాయదారి యాప్ వల్ల బుకింగ్ చేసుకోవడం తెలియక ఆందోళన చెందుతున్నారన్నారు.యాప్‌ను ఎత్తేయాలని డిమాండ్ చేశారు.రెండోసారి యూరియా వేయాల్సిన పొలాలకు సరియైన సమయంలో అందక పోవడంతో దిగుబడి తగ్గిపోయే అవకాశం ఉందని వాపోయారు.ఇప్పటికైనా అధికారులు,ప్రజాప్రతినిధులు స్పందించి యాప్‌ను తొలగించి యథావిధిగా యూరియా అందించాలని కోరారు.

## మొక్కల పెంపకం పై దృష్టి సారించాలి

**నడిగూడెం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:**

మొక్కల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ వహించి నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు పెంచాలని సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఎ నర్సరీలో మొక్కల పెంపకం పనులను పరిశీలించారు. వేసవికాలం దృష్ట్యా నర్సరీలో నాటిన మొక్కలకు ఉదయం సాయంత్రం వాటర్ స్ప్రే చేసి, ప్రతి మొక్కను సంరక్షించాలని వన సేవకురాలు లక్ష్మికి సూచించారు.ప్రతి ఒక్కరు తమ ఇళ్లలో చెట్లను నాటి పర్యావరణ సమతుల్యాన్ని కాపాడాలని కోరారు.

## బేతవోలులో వైభవంగా సాగుతున్న జాతర

**చిలుకూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :**



బేతాళుడు గ్రా మంలో శ్రీ కనకదుర్గమ్మ జాతర వైభవంగా కొనసాగుతుంది. రెండో రోజైన శుక్రవారం అమ్మవారికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేసి ము క్కులు చెల్లించుకున్నారు అనంతరం వనభోజలకు వెళ్లారు. తమ తమ ఇళ్ల వద్ద అలంకరించిన ప్రభ బండ్లతో దేవాలయం వద్దకు వెళ్లి ప్రదక్షిణాలు చేశారు ప్రభ పనులను ఆలయం వద్ద వదిలి వెళ్లారు. శనివారం ప్రభవములను ఇళ్లకు తీసుకెళ్లడం ఇక్కడి ఆచారం జాతర సందర్భంగా బేతోలు గ్రామం తో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చారు కనకదుర్గమ్మ ఆలయంలో పూజారి శ్యాంసుందర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**పోటా పోటీగా కోలాట ప్రదర్శనలు :** కనకదుర్గమ్మ జాతర సందర్భంగా వివిధ పార్టీల ఆధ్వర్యంలో పోటాపోటీగా కోలాట ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లో, సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల ఎదురుగా టిఆర్ఎస్ ఆధ్వర్యంలో చిన్నారి గూడెం పోయే రోడ్డు లో కోలాట ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కోలాట సంస్క ృతి కార్యక్రమాలను ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ప్రారంభించారు. టిఆర్ఎస్ నిర్వహించే కోలాట ప్రదర్శనను మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ప్రారంభించారు. సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించే ప్రదర్శనను సిపిఎం నాయకురాలు మల్లు లక్ష్మి ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రదర్శనను స్థానిక సర్పంచ్ వట్టికూటి నాగయ్య ప్రారంభించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జాతరను ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు.

## చెన్నారి గూడెంలో కంజర్ల బహుకరణ

**చిలుకూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :**

మండలంలోని చిన్నారి గూడెం గ్రామంలో పాపయ జ్ఞాపకార్థం వారి కుమారుడు పెండ్రాతి హనుమంతరావు 8 కంజర్లను గ్రామంలో ఉన్న వారికి బహుకరించారు. కంజర్లు లేనివారికి జీవిత బత్యం సత్యం కోసం ఉపయోగపడాలనే ఉద్దేశంతో వారికి ఇవ్వడం జరిగిందన్నారు. కందెల్లో తీసుకున్నవారు హనుమంతరావు మాకు అన్నివేళలా కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాతంగి నాగేశ్వరరావు, పుట్టపాక పంతులు, ఒబయ, గోపి, వీరబాబు, మంగయ్య తదితరులు ఉన్నారు.

## బోనస్ కోసం ఎదురుచూపులు

**నడిగూడెం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**

:సన్న రకం వరి సాగు చేసిన రైతులకు బోనస్ ఇవ్వకపోవడంతో కొంతకాలంగా ఎదురుచూస్తున్నారు. సన్న రకం దాన్యం క్వింటాకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం రెండు సీజన్ల నుండి జమ కాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. 202425 యాసంగి సీజన్ కు సంబంధించి బోనస్ నేటికీ చెల్లించలేదు. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా సుమారు రూ. 65.25 కోట్లు చెల్లించాల్సి ఉంది. 202526 వానాకాలం సీజన్ కు సంబంధించి బోనస్ సుమారు 40 చెల్లించాల్సి ఉంది. ప్రభుత్వము క్వింటాకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని ప్రకటించటంతో సన్న రకం ధాన్యం సాగుపై రైతులు ఆసక్తి చూపారు. సన్న రకం ధాన్యము సాగు చేయగా తెగుళ్లు అధికంగా సోకినప్పటికీ రైతులు పెట్టుబడి ఎక్కువగా పెట్టి వివిధ రకాల మందులను పిచికారి చేసి తెగుళ్ల నివారణకు చర్యలు తీసుకున్నారు. పెట్టుబడి భారమైనప్పటికీ రైతులు ఆశించిన పంట దిగుబడికి కృషి చేయగా బోనస్ ఇవ్వకపోవడంతో అన్నదాత అవస్థలు పడుతున్నారు. బకాయి పడ్డ బోనస్ వెంటనే చెల్లించాలని రైతుల కోరుతున్నారు.

## సిఎం కప్ పోటీలు

**నడిగూడెం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :**

ఈనెల 16, 17 తేదీలలో రెండు రోజులపాటు సూర్యాపేట జిల్లా కేంద్రంలో రెండవ చీఫ్ మినిస్టర్ 2025 జిల్లా స్థాయి టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. ఈ మేరకు జిల్లా క్రీడల యువజన శాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 16న వాలీబాల్ (జూనియర్) కబడ్డీ(సీనియర్) కోకో(జూనియర్) అథ్లెటిక్స్(సబ్ జూనియర్, జూనియర్, సీనియర్) బాస్కెట్బాల్(జూనియర్) చెస్సు(సబ్ జూనియర్) క్యారమ్స్(సీనియర్) బ్యాట్మెంటన్(సబ్ జూనియర్, జూనియర్), బేస్ బాల్, జూడో, తైక్వాండో పోటీలను నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈనెల 17న ఫుట్బాల్, యోగ, కరాటే, బాక్సింగ్, సైక్లింగ్, హ్యాండ్ బాల్, కిక్ బాక్సింగ్, నెట్ బాల్, స్విమ్మింగ్, వెజ్లింగ్, ఉగా, బాల్ బ్యాట్మెంటన్, జిమ్నాస్టిక్స్, హాకీ, పారా గేమ్స్, పవర్ లిఫ్టింగ్, స్కేటింగ్, సాఫ్ట్ బాల్, లాను టెన్నిస్, మల్ల కంబ, పీకిల్ బాల్, రోయింగ్, సైలింగ్, స్పీక్, టాక్రో, షూటింగ్, టేబుల్ టెన్నిస్, వెయిట్ లిఫ్టింగ్, త్రైత్రలాన్ పోటీలను నిర్వహిస్తున్నారు. ఉదయం 9 గంటలకు సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెండు రోజులపాటు జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడలు ప్రారంభం కానున్నాయి.

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన ర్యాలీ



**నడిగూడెం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:**

మండలంలోని వల్లాపురం లో నడిగూడెం కు చెందిన కిసాన్ సేవా రత్న, ప్రకృతి వ్యవసాయ ప్రచారకర్త డాక్టర్ మొలుగూరి గోపయ్య (గోపి ) ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం పై శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయంమనందరి భాద్యత, నేల ఆరోగ్యమే పంట ఆరోగ్యం, పంట ఆరోగ్యమే మన ఆరోగ్యం, జీవామృతం నేలకు అమృతం, ఆవు మూత్రం పేడతో తెగుళ్ల నివారణ, లాంటి నినాదాలతో గ్రామంలోని వీధుల్లో తిరుగుతూ వినూత్నంగా ప్రచారం చేశారు. అనంతరం వచ్చే వానాకాలం నుండి ఒక అర ఎకరంలో ప్రకృతి వ్యవసాయం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ కేశగాని సరిత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వనం సత్యనారాయణ, రైతులు బజ్జూరి వీరారెడ్డి, బజ్జూరి అచ్చిరెడ్డి, ఉపాధ్యాయులు శ్రీకరుణలత, మధుసూదన్ రెడ్డి, నాగరాజు, శ్రీలక్ష్మి, సుబ్బారావు, శంకర్, రాజశేఖర్, అంగన్వాడీ కార్యకర్తలు గోవిందమ్మ, మైభూబీ, ఆశ కార్యకర్తలు ప్రమీల, నసీమ, సుశీల, విద్యార్థులు పాల్గొన్నారు.

# వ్యవసాయ యాంత్రీకరణను ప్రోత్సహించాలి

**త్రిపురారం, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త:**

అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతికతను వినియోగించుకుని వ్యవసాయ రంగంలో యాంత్రికరణను ప్రోత్సహించాలని ఎఫ్ ఐ యం స్కీమ్ ప్రిన్సిపా ల్ డాక్టర్ రాజయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని కంప సాగర్ వ్యవసాయ పరిశోధనా స్థానంలో సాంకేతిక నూతన వ్యవసాయ యంత్ర పరికరాల ప్రదర్శన మేళలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయరంగంలో వ్యయం, కార్మికుల కొరత వాతావరణ మార్పుల నేపథ్యంలో నూతన యంత్రాలు, ఆధునిక పరికరాల వినియోగం పెరిగిందన్నారు. నూతన వ్యవసాయ పరికరాలతో విత్తనాలు, ఎరువులు వేయడం, పిచికారి, వరి కోత వంటి పనులను తక్కువ సమయం లో పూర్తి చేయడం లో సహాయపడతాయన్నారు. మధ్యతరహా రైతులకు ఉపయోగపడే వీటి వల్ల పంట దిగుబడి పెరగడంతో పాటు ఖర్చులు తగ్గుతాయని, ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయ యాంత్రికలను ప్రోత్సహించడం ద్వారా ఆధునిక యంత్రాల వల్ల శ్రమ తగ్గి సమయపాలన మెరుగుపడటం రైతుల




ఆదాయం పెంపు సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ఎస్ అధినేత డాక్టర్ ఎన్.లింగయ్య, శాస్త్రవేత్తలు డాక్టర్ రాములమ్మ, మాజీ సర్పంచ్ కలగాని శ్రవణ్, వివిధ కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నందికొండపై ఎగిరిన హస్తం జెండా

**నాగార్జునసాగర్,ప్రభాతవార్త: ఫిబ్రవరి 13**

నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించింది శుక్రవారం మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు పూర్తి కాగానే మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి అధికారికంగా ఫలితాలను ప్రకటించారు, మున్సిపాలిటీ లోని 12 వార్డులకు గాను 11 స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించి మున్సిపాలిటీకే విజేతలుగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు నిలిచారు,కౌంటింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం విజేతలుగా నిలిచిన అభ్యర్థులకు మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి ప్రశంసా పత్రాలను అందజేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ అత్యంత పారదర్శకంగా, ప్రశాంతంగా ముగిసిందని తెలిపారు. నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు ప్రజలకు జవాబుదారీగా ఉంటూ వార్డుల అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షి ంచారు,వార్డుల వారీగా విజేతల వివరాలు 1వ వార్డు యాకిడి నాగ మల్లేశ్వరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 225 ఓట్ల మెజార్టీ,2వ వార్డు నటువ నరేందర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 71 ఓట్ల మెజార్టీ,3వ వార్డు గూడపర్తి రాజా ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 314 కోట్ల మెజారిటీ,4వ వార్డు మంద గౌతమి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 256 ఓట్ల మెజారిటీ,5వ వార్డు పాయర్డు బాబు రావు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 359 ఓట్ల మెజారిటీ,6వ వార్డు అంగోతు చందులాల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి




247 ఓట్ల మెజారిటీ,7వ వార్డు మైలపల్లి జానకి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 342 ఓట్ల మెజారిటీ,8వ వార్డు నకిరేకంటి రమణ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి 129 ఓట్ల మెజారిటీ,9వ వార్డు ఇర్ల రామకృష్ణ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 399 ఓట్ల మెజారిటీ,10వ వార్డు వి.వినిషా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 361 ఓట్ల మెజారిటీ,11వ వార్డు పగడాల నాగరాజు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 295 ఓట్ల మెజారిటీ 12వ వార్డు స్వర్ణ మానస కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 324 ఓట్ల మెజారిటీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లు భారీగా గెలవడంతో మున్సిపల్ కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తున విజయోత్సవ ర్యాలీలు.. ముందుగా డాక్టర్ అంబేద్కర్ గారి కి ఎమ్మెల్యే జయవిర్ రెడ్డి.. వీరితోపాటు రాజప్రసాద్. సుమన్ బిని. మార్కెట్ యార్డ్ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి పూలమాలయేసి విజయోత్సవాలు నిర్వహించారు,

## కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ ర్యాలీ



**త్రిపురారం,ఫిబ్రవరి 13. ప్రభాతవార్త:**

మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం వెలువడిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలలో నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని నందికొండ, హాలియా మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ విజయ బావుటా ఎగరవేయడంతో మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అనుముల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించి బాణాసంచ పేల్చారు. అనంతరం మాట్లాడిన పలువురు వక్తలు ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో అమలు చేస్తున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలలో లబ్ధి పొందిన లబ్ధిదారులే ప్రచారకర్తలుగా పనిచేసే ఈ విజయాన్ని అందించారన్నారు. సీఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డికి కానుకగా విజయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మర్ల చంద్రారెడ్డి, నాయకులు మార్తి భారత్ రెడ్డి, అనంతరెడ్డి, ఆలంపల్లి జానయ్య, కసిరెడ్డి నరేష్, సాంబయ్య, అంజిరెడ్డి, గోపు శ్యాంసుందర్ రెడ్డి, పి.బి రవి, వేణు,చంటి, ఎస్.కె హుస్సేన్, రవి తదితరులున్నారు.

## 5వ 6వ వార్డులో సంబరాలు



**తిరుమలగిరి ఫిబ్రవరి 13 ప్రభాతవార్త.**

తిరుమలగిరి మున్సిపాలిటీలోని 11న జరిగిన ఎన్నికల శుక్రవారం ఫలితాలలో ఐదవ ఆరవ కౌన్సిలర్ గా కేసిడి సరళ వెంకట్ రెడ్డి ఆరవ వార్డు కౌన్సిలర్ గా తిరుమని యాదగిరి కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందారు గెలుపొందిన సందర్భంగా వారి వార్డులలో సంబరాలు చేసుకున్నారు గెలుపొందిన సంతోషంతో అభ్యర్థులతో ఊరేగింపుగా వెళ్లి జై కాంగ్రెస్ అంటూ నినాదాలతో వెళ్లారు. రంగులు చాలుతూ సీట్లు పంపిణీ చేసుకున్నారు.

## ఎన్నికల అధికారుల నుండి నియామక పత్రం అందుకుంటున్న కౌన్సిలర్




**తిరుమలగిరి ఫిబ్రవరి 13 ప్రభాతవార్త.**

తిరుమలగిరి మున్సిపల్ కౌన్సిలర్ గా గెలుపొందిన తర్వాత ఎన్నికల రిటర్నింగ్ అధికారితో గెలుపొందిన నియామక పత్రాన్ని అందుకుంటున్న ఏడో వాడు కౌన్సిలర్ బత్తుల శ్రీనివాస్




## మోత్కూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ ఘన విజయం

**మోత్కూర్ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త;**



జిల్లావ్యాప్తంగా వెలువడిన మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన ఆధిపత్యాన్ని ప్రదర్శించి, మోత్కూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ జైత్రయాత్ర కొనసాగించింది. మొత్తం 12 వార్డులకు గాను కాంగ్రెస్ పార్టీ ఏకంగా 8 వార్డులను కైవసం చేసుకుని మున్సిపల్ పీఠాన్ని దక్కించుకుంది. ప్రత్యర్థి పార్టీలు కాంగ్రెస్ దాటికి నిల్వ లేకపోయాయి. బలమైన క్యాడర్, కాంగ్రెస్‌కు ఈ విజయాన్ని చేకూర్చాయని చెప్పుకోవచ్చు. వార్డుల వారీగా ఫలితాలను పరిశీలిస్తే, కాంగ్రెస్ అభ్యర్థులు మెజారిటీ స్థానాల్లో తమ పట్టును నిరూపించుకున్నారు. 1వ వార్డులో పల్లెర్ల వెంకన్న, 2వ వార్డులో కుర్మిళ్ల ప్రమీల ఘనవిజయం సాధించారు.6వ వార్డులో గడ్డం స్వప్న, 7వ వార్డులో గనగాని శైలజ, 8వ వార్డులో పన్నాల శ్రీవిద్య విజేతలుగా నిలిచారు. 9వ వార్డు నుండి బీసు శ్రీకాంత్, 11వ వార్డులో కారుపోతుల వెంకన్న, 12వ వార్డులో మెంట రమణ సాధించిన విజయాలు కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని మెజారిటీని కట్టబెట్టాయి. గతంలో బలంగా ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఈ ఎన్నికల్లో ఆశించిన స్థాయిలో తన బలాన్ని నిలుపుకోలేకపోయింది. కేవలం మూడు వార్డులకే పరిమితమైంది. ఆ పార్టీ తరపున 3వ వార్డులో సుల్తాన్ స్వామి, 4వ వార్డులో కొండ శోభ, 10వ వార్డులో నల్ల మధు తమ ఉనికిని చాటుకున్నారు. ఇక 5వ వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగిన మొగుళ్ళ అనురాధ విజయం సాధించడం గమనార్హం. ఈ ఫలితాలతో మోత్కూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ చైర్మన్ పీఠానికి పూర్తి మెజార్టీ లభించడంతో ఆ పార్టీ శ్రేణులు విజయోత్సవాలు జరుపుకుంటున్నాయి.

## దేవాలయ అభివృద్ధికి దాతలు సహకరించాలి

**.. నార్కట్పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 13**



చిన్న నారాయణపురం గ్రామ శివారులో గుట్టపై మూడు గుండ్ల మధ్యలో స్వయంభుగా వెలసి భక్తుల కోరిన కోరికలు తీరుస్తూ కొలువుదీరిన శ్రీ శంభు లింగేశ్వర స్వామి వారి దేవాలయం గర్భగుడిలో శుక్రవారం రూపాయలు25 000.వేల రూపాయల ఖర్చుతో గ్రానైట్ వేయించి స్వామివారి దేవాలయ అభివృద్ధికి సహకరించిన భక్తులు నార్కట్పల్లి వాస్తవ్యులు దోసపాటి విష్ణుమూర్తి ధర్మ పత్ని కీర్తి“ శే“ జ్యోతి జ్ఞాపకార్థం కుమారుడు నవదీప్. ఇచ్చారు దేవస్థాన నిర్వాహకులు వారిని శాలువాలతో సన్మానించి ధన్యవాదాలు తెలియజేస్తూ వారిని వారి కుటుంబ సభ్యులను శ్రీ శంభు లింగేశ్వర స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.

# చండూర్ మున్సిపాలిటీ ఫలితాలు

**చండూరు,ఫిబ్రవరి13,ప్రభాతవార్త:**

చండూరు మున్సిపాలిటీ ఎన్నికల అనంతరం నిర్వహించిన ఓట్ల లెక్కింపులో ఫలితాలు ఇలా ఉన్నాయి. కాంగ్రెస్ 06, బిఆర్ఎస్: 03 సిపిఐ 01. గెలుపొందగా, వార్డులవారిగా 11వ వార్డు బీఆర్ఎస్ తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్ (109 ఓట్ల మెజార్టీ), 2వ వార్డు కాంగ్రెస్ బుషిపాక వాసు(51 ఓట్ల మెజార్టీ), 3వ వార్డు బీఆర్ఎస్ సామ సుజాత యాదవరెడ్డి(116 ఓట్ల మెజార్టీ )4వ వార్డు సిపిఐ జెల్లా ధనమ్మ (136 ఓట్ల మెజార్టీ), 5వ వార్డుబీఆర్ఎస్ ( కొండ్రెడ్డి మధు(358 ఓట్ల మెజార్టీ), 6వవార్డు కాంగ్రెస్ కోడి శ్రీనివాసులు(471ఓట్ల మెజార్టీ), 7వ వార్డు కాంగ్రెస్ కోడి సుష్మ వెంకన్న (307ఓట్ల మెజార్టీ), 8వ వార్డు కాంగ్రెస్ భూతరాజు దశరథ(180 ఓట్ల మెజార్టీ), 9వ వార్డు కాంగ్రెస్ కలిమికొండ జనార్ధన్(240 ఓట్ల మెజార్టీ ),10వ వార్డు కాంగ్రెస్ కటకం రమేష్(25 ఓట్ల మెజార్టీ) గెలుపొందారు.










# చండూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ విజయం

## విజయోత్సవ ర్యాలీ ...

**చండూరు,ఫిబ్రవరి13,ప్రభాతవార్త:**

చండూరు పట్టణంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చండూరులో నిర్వహించిన ˘విజయోత్సవ ర్యాలీలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ తనపై, పార్టీ మీద, నిలబడ్డ అభ్యర్థుల మీద నమ్మకంతో గెలిపించిన వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. చండూరు ప్రజలను కడుపులో పెట్టుకుంటామని గెలిచిన ఏడుగురు వార్డు కౌనిలర్ల తరపున మాటిస్తున్నామన్నారు. ఎవరికి కష్టమొచ్చినా కుటుంబ సభ్యుడిలాగా ఉంటానని అన్నారు. కడపలో వైయస్ రాజశేఖర్‌రెడ్డికి పులివెందుల ఎట్లనో మునుగోడు రాజ్ గోపాల్‌రెడ్డికి అట్ల అని, ఇది రాజగోపాల్‌రెడ్డి అడ్డ



అన్నారు. మునుగోడు నియోజకవర్గ ప్రజలు తలదించుకునే పని ప్రాణం పోయినా చేయను అని అని స్పష్టం చేశారు. ఎంంది యువకులు మద్యానికి బానిసై జీవితాలు నాశనం చేసుకుంటున్నారని, వారిని కాపాడాల్సిన బాధ్యత తనపై ఉందని అన్నారు. రాబోయే మూడు సంవత్సరాలలో చండూరు పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఇండ్లు లేని పేదవారికి ప్రభుత్వ భూమిని గుర్తించి వార్డుకు 50 మంది చొప్పున పేదవారికి ఇండ్లు కట్టించి ఇస్తామన్నారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ రాజ్ గోపాల్‌రెడ్డి డైరెక్షన్ తో సిపిఐ కాంగ్రెస్ పార్టీలు కలిసి పోటీ చేశాయని, చండూరు మున్సిపాలిటీని సిపిఐ కాంగ్రెస్ పార్టీ మిత్ర పక్షాలు కైవసం చేసుకున్నాయని తెలిపారు. రాజగోపాల్ రెడ్డి ప్రతి పేదవాని గుండెలో ఉంటారని, ప్రజల కోసం తపన పడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం వినూత్నంగా ఆలోచిస్తారని, ఐక్యంగా సాగి నియోజకవర్గంలో కలిసికట్టుగా పని చేస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కోడిగిరిబాబు, కోడి శ్రీనివాసులు, కోడి సుష్మ వెంకన్న, భూతరాజు దశరథ , కలిమి కొండ పారిజాత జనార్ధన్, బుషిపాక వాసు, జెల్లా ధనమ్మశ్రీనివాస్, కటికం రమేష్, నాయకులు కేసాని కరుణాకర్ రెడ్డి, కారింగు రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి పట్టం కట్టిన చండూరు మున్సిపాలిటీ ఓటర్లు

**చండూరు,ఫిబ్రవరి13,ప్రభాతవార్త:**



చండూరులో జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల అనంతరం వెలువడిన ఫలితాలలో ఆరు కాంగ్రెస్ పార్టీ, ఒకటి సిపిఐ పార్టీ, 03 బిఆర్ఎస్ పార్టీలు కైవసం చేసుకున్నాయి. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిర్వహించిన సమావేశాలలో అభివృద్ధికి పట్టం కట్టాలని పదేపదే కోరారు. మున్సిపాలిటీ ప్రజలకు కూడా అభివృద్ధికి పట్టం కట్టి కాంగ్రెస్ పార్టీకి మున్సిపల్ చైర్మన్ కైవసం చేశారు.

## చండూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ జెండా....

## గెలుపొందిన డాక్టర్ కోడి శ్రీనివాసులు:

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా డాక్టర్ కోడి శ్రీనివాసులు˘ గెలుపు కైవసం చేసుకున్నారు. మున్సిపల్ చైర్మన్‌గా 16న ప్రమాణస్వీకారం చేయనున్నారు. చండూరు మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత రెండవసారి మున్సిపల్ చైర్మన్ పదవిని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్నికల్లో తనపై నమ్మకం ఉంచి అత్యధిక మెజార్టీతో గెలిపించిన ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## జెడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**చింతపల్లి,ఫిబ్రవరి13,ప్రభాతవార్త:**

చింతపల్లి మండలంలోని కుర్మపల్లి జెడ్పీహెచ్ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులే ఒకరోజు ఉపాధ్యాయులు, అధికారులు ప్రజాప్రతినిధులుగా మారి పాఠశాల నిర్వహణ బాధ్యతలను స్వీకరించి ఆదర్శంగా నిలిచారు. స్వపరిపాలన దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశ్యం విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాభావం, ప్రజాస్వామ్య విలువలు, పరిపాలనా అవగాహన పెంపొందించడమని ప్రాఠశాల ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాల పరిపాలన విధానాన్ని అనుభవాత్మకంగా తెలుసుకుంటూ బాధ్యతతో వ్యవహరించారు. ఈ కార్యక్రమంలోపాఠశాల ప్రధానోపాధ్యాయులుగా కె. హరీష్ (10వ తరగతి)ఎడ్యుకేషన్ మినిస్టర్‌గా ఈ. చందఎమ్మెల్యేగా కె. హరీష్, ఎంపీగా కార్తీక్, కలెక్టర్‌గా అక్షి త, డీఈఓగా ఈ. చరణ్, డీవైఈఓగా ఈ. చరణ్˘సర్పంచ్‌గా బి. శివ శంకం˘విధులు నిర్వహించి అందరి ప్రశంసలు పొందారు. అలాగే ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు బి. శ్రీధర్ విద్యార్థులందరికీ తిధి భోజనం ఏర్పాటు చేశారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. భవిష్యత్తులో సమాజానికి ఆదర్శ నాయకులుగా ఎదగాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమం పాఠశాల సిబ్బంది సమన్వయంతో విజయవంతంగా ముగిసింది.




## యూరియా స్లాట్ బుకింగ్ కోసం వచ్చిన రైతులకు నిరాశ

**మర్రిగూడ, ఫిబ్రవరి 13:ప్రభాతవా**

నల్గొండ జిల్లా మర్రిగూడ మండల కేంద్రంలో యూరియా ఎరువు కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంటలు పెరుగుదల దశలో ఉండగా సమయానికి యూరియా అందకపోవడం రైతుల్లో ఆందోళనకు కారణమైంది. యూరియా కోసం స్లాట్ బుకింగ్ చేసుకునేందుకు కేంద్రానికి వచ్చిన పలువురు రైతులకు˘ఐడి రాలేదు, రేపు రండి" అంటూ అధికారులు వెనక్కి పంపినట్లు రైతులు ఆరోపించారు. ఉదయం నుంచే వచ్చి వేచి చూసినా బుకింగ్ జరగకపోవడంతో నిరాశతో తిరిగి వెళ్లాల్సి వచ్చిందని వారు తెలిపారు.˘పంటలకు ఇదే కీలక సమయం. రోజులు వృథా అయితే దిగుబడి తగ్గిపోతుంది. మేము రోజూ తిరగలేము" అంటూ రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై వ్యవసాయ అధికారి (ఏఓ)ను సంప్రదించగా,˘ఐడి ఈరోజు వచ్చిన వెంటనే రేపటినుంచి స్లాట్ బుకింగ్ ప్రారంభిస్తాం. సరఫరా సమస్య తాత్కాలికమే" అని తెలిపారు. పంటల సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని యూరియా సరఫరాను వేగవంతం చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## శంభు లింగేశ్వర స్వామి జాతర మహోత్సవాలు ప్రారంభం



**మర్రిగూడ, ఫిబ్రవరి 13:ప్రభాతవా**

ఇందుర్తి మేటి చందాపురం గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ పార్వతి సమేత శంభు లింగేశ్వర స్వామి వారి మహా జాతర ఉత్సవాలు మూడు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఫిబ్రవరి 14 నుండి 16 వరకు ఈ జాతర కార్యక్రమాలు వైభవంగా కొనసాగనున్నాయి. ఫిబ్రవరి 14 శనివారం ఉదయం గణపతి పూజతో జాతర ఉత్సవాలకు శ్రీకారం చుట్టనున్నారు. అనంతరం అఖండ దీపారాధన, నవగ్రహ మండపారాధన, రుద్రాభిషేకాలు నిర్వహించబడతాయి. గ్రామ దేవతలకు ప్రత్యేక అభిషేకాలు చేసి, వస్త్రాలంకరణతో ఆలయాన్ని సుందరంగా అలంకరించనున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొననున్నారు. ఫిబ్రవరి 15 ఆదివారం స్వామివారి కళ్యాణ మహోత్సవం ఘనంగా జరుగుతుంది. తలంబ్రాలు, మంగళ నీరాజనం, మంత్ర పుష్పాలు కార్యక్రమాలు నిర్వహించనున్నారు. భక్తులకు తీర్థప్రసాదం పంపిణీ చేసి, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి పరిసర గ్రామాల నుండి కూడా భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉంది. ఫిబ్రవరి 16 సోమవారం రుద్రాభిషేకాలు, పూర్ణాహుతి, తీర్థప్రసాద వినియోగం, ఒడిబియ్యం కార్యక్రమం, ఆశీర్వచన కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ఈ కార్యక్రమాలతో మూడు రోజుల మహా జాతర ఉత్సవాలు ముగియనున్నాయి. జాతరను విజయవంతం చేయాలని విజ్ఞప్తి ఈ పవిత్ర మహా జాతర ఉత్సవాలను భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్ కోరారు. గ్రామ ప్రజలు, పరిసర ప్రాంతాల భక్తులు ఉత్సవాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మూడు రోజుల పాటు జరిగే ఈ మహోత్సవాలు ఇందుర్తి మేటి చందాపురం గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పనున్నాయి.

# హస్తగతమైన చిట్యాల మున్సిపల్

**చిట్యాల, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**

చిట్యాల మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయ దంకా మోగించారు. స్థానాల్లో గెలిచి చిట్యాల మున్సిపాలిటీని హస్తగతం చేసుకున్నారు. ఒకటో వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సిపిఎం అభ్యర్థి పై స్వతంత్ర అభ్యర్థి ట్రాన్స్ జెండర్ నాగిళ్ల సుధాకర్

















102 ఓట్ల మెజారిటీతో గెలువగా, 2 వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి షబానా అజీమ్ 96 ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి జడల పూలమ్మ పై, మూడవ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గాలి యాదమ్మ లింగయ్య 302 ఓట్ల మెజారిటీతో తమ సమీప బీఆర్ఎస్ అభ్యర్థి షేపూరి జయమ్మ పై, నాలుగో వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోనేటి ఎల్లయ్య బిఆర్ఎస్ అభ్యర్థి కృష్ణా నాయక్ పై 181, ఐదవ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి గుండెబోయిన శ్రీ లక్ష్మీ సైదులు యాదవ్ బి ఆర్ ఎస్ అభ్యర్థి పై 34 ఓట్ల మెజార్టీతో గెలిచారు. ఆరో వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి జరిపోతుల సత్యనారాయణ గౌడ్ సమీప బీఆర్ఎస్ అభ్యర్థి జడల సంతోషిపై 89 ఓట్ల మెజార్టీతో గెలుపొందగా, ఏడవ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి దేశపాక లత రాజేష్ సమీప బీఆర్ఎస్ అభ్యర్థి కూరేళ్ల లింగస్వామి పై 11 ఓట్ల మెజార్టీతో, ఎనిమిదో వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి కుక్కల మోహన్ బిఆర్ఎస్ అభ్యర్థి కందటి రమేష్ రెడ్డి పై 142 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 9వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి ఏర్పుల పరమేష్ బిఆర్ఎస్ అభ్యర్థి నాకు అశోక్ పై 253 ఓట్ల మెజార్టీతో, పదో వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి నిమ్మన్నగోటి శ్రీనివాస్ కాంగ్రెస్ అభ్యర్థి సిలివేరు శేఖర్ పై 97 ఓట్ల మెజార్టీతో, 11వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తమ సమీప బీజేపీ అభ్యర్థి దుడ్డు భాగ్యమ్మ బిక్షంపై 459 ఓట్ల మెజార్టీతో, 12వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి పందిరి గీత రమేష్ సమీప బీఆర్ఎస్ అభ్యర్థి మెండే సుజాత పై 45 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. పోలింగ్ లో 12 వార్డుల్లో కలిపి చెల్లని ఓట్లు 55 కాగా, నోటా కు 11 ఓట్లు నమోదు అయ్యాయి.

# ప్రజల నమ్మకానికి కట్టుబడి పని చేస్తాం : ఎమ్మెల్యే వేముల వీరేశం

**చిట్యాల, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**

ప్రజలు కాంగ్రెస్ పార్టీ పై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ చిట్యాల పట్టణ అభివృద్ధికి కట్టుబడి పని చేస్తామని ఎంఎల్ఏ వేముల వీరేశం అన్నారు. శుక్రవారం మున్సిపల్ ఎన్నికలలో గెలిచిన కౌన్సిలర్ అభ్యర్థులను ఘనంగా సన్మానించారు. పట్టణంలో ప్రతి వార్డులో మౌలిక వసతులతో పాటు పారిశుద్ధం త్రాగునీరు రోడ్ల నిర్మాణం వంటి పనులకు రాజనగరంతో చేపడతామని తెలిపారు. తమపై నమ్మకాన్ని ఉంచి కాంగ్రెస్ పార్టీకి అఖండ మెజార్టీ అందించిన చిట్యాల పట్టణ ఓటర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. డిసిసి అధ్యక్షుడు పున్నా కైలాష్ నేత, వేలిమినేడు సింగిల్ విండో చైర్మన్ ఏనుగు రఘుమా రెడ్డి, పందిరి శ్రీనివాసులు, వనమా



వెంకటేశ్వర్లు, పాటి నర్సిరెడ్డి, జనగాం రవీందర్ గౌడ్, మారగొని ఆంజనేయులు గౌడ్, జడల చిన్న మల్లయ్య యాదవ్, బూరుగు కృష్ణలతోపాటు కౌన్సిలర్ గా గెలిచిన గాలి యాదమ్మ లింగయ్య, కోనేటి ఎల్లయ్య, గుండెబోన శ్రీ లక్ష్మీ సైదులు, జరిపోతుల సత్యనారాయణ, దేశపాక లత రాజేష్, కుక్కల మోహన్, ఏర్పుల పరమేష్, బొబ్బల సందీప రామ్ రెడ్డి, పందిరి గీత తదితరులు ఉన్నారు.

# నైపుణ్యాల పెంపునకు సంయుక్త కార్యాచరణ

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 13**

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలలతో సంయుక్తంగా విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపునకు ప్రణాళికబద్ధంగా వంద రోజుల కార్యాచరణ రూపొందించనున్నట్లు ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ తెలిపారు. నైపుణ్యాలు పెంపునకు సంయుక్త కార్యచరణతో విశ్వ విద్యాలయాల అధ్యక్షతన ప్రణాళికలు సిద్ధ పరచాలని తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ సూచనల అనుసారం శుక్రవారం ఎంజియూ సమావేశ మందిరంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాళ్ళతో సమావేశం నిర్వహించారు. ఈ వందరోజుల సంయుక్త కార్యాచరణలో సంస్థాగత పరిస్థితులు, సంయుక్తంగా చేపట్టవలసిన చర్యలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ డిగ్రీ కళాశాలల పరిధిలో విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడాలని తద్వారా విశ్వ విద్యాలయాల్లో పరిశోధనలు సాధ్య మవుతాయని అన్నారు. 75 హాజరు నియమాన్ని విధిగా పాటిస్తూ, పాఠ్య ప్రణాళిక రూపకల్పన, మౌలిక సదుపాయాలు మరియు పరిశోధనలపై దృష్టి సారించాలన్నారు. సంయుక్తంగా పరి శోధనలు సైతం తమ పూర్తి సహకారం అందించ నున్నట్లు, ప్రయోగశాలను డిగ్రీ విద్యార్థులకు సైతం అందుబాటులో ఉంచు నున్నట్లు అయన తెలిపారు. సాంకేతికతను ముఖ్యంగా కృత్రిమ మేధను, బోధనలో బాగం చేస్తూ విద్యార్థులకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. సంయుక్త కార్యాచరణల ద్వారా అన్ని స్థాయిల్లో వివిధ అంశాలపై చర్చించడం, తగు చర్యలు తీసుకునే వీలు ఉంటుందని అయన అన్నారు. వందరోజుల ప్రణాళిక కమిటీకి చైర్మన్గా వ్యవహరిస్తున్న ఆర్ట్స్ మరియు సోషల్ సైన్స్ డీన్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి నేతృత్వంలో ప్రణాళికలు సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యూ ఏసి డైరెక్టర్ డా మిరియాల రమేష్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ డైరెక్టర్ ఆచార్య ఆకుల రవి, ఆడిట్ సెల్ డైరెక్టర్ డా వై ప్రశాంతి, ఆచార్య రేఖ, ఆచార్య అన్నపూర్ణ, ఆచార్య శ్రీదేవి, డా సుధారాణి, డా జక్కా సురేష్ రెడ్డి, డా హరీష్ కుమార్ , డా తిరుమల, డా కె ప్రేమ్సాగర్, డా ఎం జయంతి, తదితర అధ్యాప కులు, ఎంజీయూ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ మరియు పాలిటెక్నిక్ కళాశాలల ప్రిన్సిపాల్లు పాల్గొన్నారు.




# చరిత్ర సృష్టించిన ట్రాన్స్ జెండర్

**చిట్యాల, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**



చిట్యాల మున్సిపాలిటీలో ఒకటో వార్డు శివనేని గూడెం గ్రామంలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన ట్రాన్స్ జెండర్ నాగిళ్ల సుధాకర్ 102 ఓట్ల మెజార్టీతో గెలుపొంది రాష్ట్రంలోనే కౌన్సిలర్ గా మొదటి ట్రాన్స్ జెండర్ గా రికార్డ్ సృష్టించింది. గెలిచిన తర్వాత సుధాకర్ మాట్లాడుతూ తాము కూడా ప్రజాసేవలో ముందుంటామని, అందరి సహకారంతో వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని, తనకు మద్దతు తెలిపి ఓటు వేసి గెలిపించిన వార్డు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

# మల్లమ్మను పరామర్శించిన స్థానికులు



**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 13**

నార్కెట్పల్లి పట్టణ కేంద్రానికి చెందిన నడింపల్లి రమేష్ తల్లి నడింపల్లి మల్లమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న పట్టణానికి చెందిన నడింపల్లి వెంకటేశ్వర్లు, నడింపల్లి సత్యనారాయణ, డాక్టర్ టి. జి. లింగం గౌడ్న, డింపల్లి సైదులు తదితరులు ఆమెను వారి నివాసంలో కలుసుకొని ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ పళ్ళు, బ్రెడ్ వంటివి అందజేశారు.

# రిఫ్రిజిరేటర్‌లో మరోసారి కప్ప కలకలం.

## . ఎబివిపి నాయకులు ఆందోళన...

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 13**

మహాత్మా గాంధీ యూనివర్సిటీ సైన్స్ కాలేజీలో రిఫ్రిజిరేటర్‌లో మరోసారి కప్ప కనిపించడం తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటన విద్యార్థుల్లో ఆందోళన, భయాందోళనలకు కారణమైంది. ఈ విషయం తెలుసుకున్న ఏబీవీపీ యూనివర్సిటీ అధ్యక్షులు హనుమాన్ చారి సంఘటనా స్థలానికి చేరుకుని యూనివర్సిటీ అధికారుల నిర్లక్ష్యంపై తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ



సందర్భంగా హనుమాన్ చారి మాట్లాడుతూ.. యూనివర్సిటీ వి సి, రిజిస్ట్రార్, ప్రిన్సిపల్, విద్యార్థుల ఆరోగ్యాన్ని పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా సమస్యలపై చర్యలు తీసుకోకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. ఈ ఘటనను నిరసిస్తూ సైన్స్ కాలేజ్ ఆవరణలో సుమారు మూడు గంటల పాటు విద్యార్థి సంఘం ఆందోళన కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా కాలేజ్ పరిపాలన అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీ పరిపాలనపై తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు మోహన్, ఛత్రపతి, విజయ్, అజయ్, సతీష్, సుధీర్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ కార్పొరేషన్ లో హస్తం హవా

**నల్లగొండ, ఫిబ్రవరి 13. ప్రభాతవార్త:.**

రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు 2026 నిర్వహణలో భాగంగా ఈనెల 11న జరిగిన నల్లగొండ పట్టణంలోని 48 డివిజన్లకు ఎన్నికలు జరిగాయి. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం శుక్రవారం నిర్వహించిన ఓట్ల లెక్కింపులో విజేతలను అధికారులు ప్రకటించారు. ఈ ఫలితాల్లో అధికార కాంగ్రెస్ పార్టీ అత్యధిక డివిజన్లను గెలుచుకొని మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుంది. 1వ డివిజన్లో ఆ లకుంట్ల నాగరాజు ( కాంగ్రెస్), 2వ డివిజన్లో పెరిక యాదయ్య (బారాస). 3వ డివిజన్లో పేర్ల మల్లేశ్వరి (బిఆర్ఎస్), 4వ డివిజన్లో రత్నగిరి తారకమ్మ (బిఆర్ఎస్), 5వ డివిజన్లో పున్న జ్ఞానేశ్వరి (కాంగ్రెస్), 6వ డివిజన్లో కుందూరు దీపిక (బిఆర్ఎస్ ), 7వ డివిజన్లో మారగోని భవాని (బారాస), 8వ డివిజన్లో వజ్జ సంతోషిణి (కాంగ్రెస్), 9వ డివిజన్లో బాణావత్ దీప్లా బిఆర్ఎస్) 10వ డివిజన్లో పిల్లి కృష్ణంరాజు (ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ), 11వ డివిజన్లో పాలకూరి సుమలత (ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ),12వ డివిజన్లో మామిడి క్రాంతి కుమార్( కాంగ్రెస్),13వ డివిజన్లో గుమ్ముల జానకి (కాంగ్రెస్), 14వ డివిజన్లో బొజ్జ శంకరయ్య (కాంగ్రెస్), 15వ డివిజన్లో దొడ్డి రమేష్ ( బిఆర్ఎస్),16వ డివిజన్లో పెరిక స్వాతి ( కాంగ్రెస్),17వ డివిజన్లో మందడి లిఖిత (బిఆర్ఎస్), 18 వ డివిజన్లో ఆలకుంట్ల ఝాన్సీ రాణి (ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ), 19వ డివిజన్లో గోగుల గణేష్(కాంగ్రెస్), 20వ డివిజన్లో అల్లి సుభాష్ (కాంగ్రెస్), 21 వ డివిజన్లో ఇబ్రహీం (కాంగ్రెస్),22వ డివిజన్లో అమీనా పర్వీన్ ( కాంగ్రెస్) 23వ డివిజన్లో మహబూబ్ అలీ (కాంగ్రెస్), 24వడివిజన్లో గోపగోని స్వాతిబిఆర్ఎస్), 25వ డివిజన్లో వంగూరి నవ్యశ్రీ (బిజెపి), 26వ డివిజన్ లో గౌసియా బేగం ( 27వ డివిజ న్లో సట్టు రేవతి (బిజెపి), 28వ డివిజన్లో గుండెబోయిన పుష్పలత (కాంగ్రెస్), 29వ డివిజన్లో మహమ్మద్ ఖాజా షమీ యుద్దిన్ ( ఎంఐఎం ), 30 వ డివిజన్లో మారగోని నవీన్ (కాంగ్రెస్),31 వ డివిజన్లో కౌసర్ (కాంగ్రెస్), 32వ






డివిజన్లో బుర్రి చైతన్య ( కాంగ్రెస్,33వ డివిజన్లో రేగట్టే అండాలు(కాంగ్రెస్) 34 వ డివిజన్లో ఎదుళ్ల శ్రీధర్ రెడ్డి (కాంగ్రెస్), 35వ డివిజన్లో ఇటికాల మంగమ్మ (కాంగ్రెస్), 36వ డివిజన్లో గంట్ల అనంతరెడ్డి (స్వతంత్ర), 37వ డివిజన్లో రామగిరి అఖిల్( బిజెపి), 38 వ డివిజన్లో బోయినపల్లి వేదశ్రీ (కాంగ్రెస్), 39 వ డివిజన్లో దాసరి సాయికుమార్ (బిజెపి) 40 వ డివిజన్లో బొడ్డుపల్లి లక్ష్మి (కాంగ్రెస్) 41 వ డివిజన్లో కేసాని వేణుగోపాల్ రెడ్డి ( కాంగ్రెస్), 42వ డివిజన్లో అ ల్లి నాగలక్ష్మి (ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్), 43వ డివిజన్లో ఎండి ఖలీల్ ( కాంగ్రెస్), 44 వ డివిజన్లో మహమ్మద్ ఇర్ఫాన్ అహ్మద్ ( కాంగ్రెస్), 45 వ డివిజన్లో అష్రఫ్ అలీ 46వ డివిజన్లో మహమ్మద్ రఫీయొద్దిన్( ఎంఐఎం),47 వ డివిజన్లో అబ్బగోని కవిత( కాంగ్రెస్). 48 వ డివిజన్లో యామ కవిత (కాంగ్రెస్ ) విజయం సాధించగా ఎన్నికల అధికారులు వారికి ఎన్నికల్లో గెలిచినట్లు ధృవీ కరణ పత్రాలను అందజేశారు.

# డీసీఎం ఢీకొని కానిస్టేబుల్ దుర్మరణం

**నల్గొండ రూరల్ ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:**

నల్గొండ మండలం చందన పల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో కానిస్టేబుల్ దుర్మరణం చెందారు. వివరాల్లోకి వెళితే.. మునుగోడు పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న షేక్ ఖయ్యూం మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ లో విధులు ముగించుకొని శుక్రవారం సాయంత్రం స్వగ్రామమైన నకిరేకల్ వెళ్తుండగా మండల పరిధిలోని చందనపల్లి వద్ద డీసీఎం ఢీకొని దుర్మరణం పాలయ్యారు. మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు కావడంపై అధికారులు ఎస్ఎల్బీసీ రామానంద తీర్థ కాలేజీ వద్ద డ్యూటీ వేశారు. సాయంత్రం విధులు ముగించుకొని స్వగ్రామమైన నకిరేకల్ కు బైక్ పై వెళుతుండగా చందనపల్లి వద్ద రాగానే ఎదురుగా డీసీఎం వచ్చి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కానిస్టేబుల్ ఖయ్యూం అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలియగానే ఘటనా స్థలానికి నల్లగొండ రూరల్ ఎస్సై సైదా బాబు చేరుకొని వివరాల సేకరించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదం అనంతరం డ్రైవర్ పారిపోగా రూరల్ ఎస్సై సైదబాబు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**.డిండి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త,**



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల డిండి ప్రాజెక్ట్ లో శుక్రవారం రోజున స్వపరిపాలన దినోత్స వాన్ని పురస్కరించుకుని విద్యార్థులందరు ప్రత్యేక ఆకర్షణలో ముస్తాబై వచ్చి తమకు ఇచ్చిన విషయాంశలు బోధించి తమ ప్రతిభను చాటుకుంటూ పాఠశాల ప్రధానోపాధ్యా యురాలిగా సోనాలి, గవర్నర్ గా ఇందు, ముఖ్యమంత్రిగా నిఖిత, విద్యా శాఖ మంత్రిగా సౌమ్య, యం.ఎల్.ఏ గా బన్ని, ఆర్.జె.డి గా భార్గవి, కలెక్టర్ గా గౌతమి, డి.ఇ.ఓ గా సింధు, యం.ఇ.ఓ గా నాగరాణి, యం.ఆర్.ఓ గా సామెల్, యం.పి.డి.ఓ గా స్పందన, సర్పంచ్ గా ప్రీతి విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గీతాంజలి,ఏపిపిసి చైర్మన్ ఎల్లమ్మ, ఉపాధ్యాయులు తిరుపతయ్య, ధనమ్మ, సరోజ, అనిత, సత్యనారాయణ, యాదయ్య, సుజాత, జ్యోతి, రాంబాబు, నవనీత థెరెసా, సుజల, పావని, హర్య, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో అరుదైన ఆపరేషన్

**గర్భసంచిలో 2 కేజీల ఫైబ్రాయిడ్ తొలగింపు**

**నల్గొండ టౌన్ ఫిబ్రవరి 13, ప్రభాత వార్త:**

నల్గొండ పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అరుదైన ఆపరేషన్ విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది. 43 సంవత్సరాల వయసు గల మహిళ పొత్తికడుపు నొప్పితో పాటు తీవ్రమైన రక్తస్రావం అవుతుందని ఆసుపత్రికి వచ్చింది. దానితోపాటు ఆమెకు బాగా రక్తహీనత కూడా ఉంది. ఆమె కడుపును గమనిస్తే ఆరు నెలల గర్భం దాల్చిన మహిళా కడుపు ఏ పరిమాణంలో ఉంటుందో, ఆ పరిమాణంలో కలదు. ఆమెకు రక్తం రావడానికి చికిత్స చేసి, తర్వాత ఆపరేషన్ ప్రారంభించారు. ఆపరేషన్ చేసే సమయంలో రక్తం ఎక్కించవలసి వస్తే రక్తం ఎక్కించుకుంటూ గర్భసంచికి పేగులకు మరియు మూత్ర సంచి మధ్య ఉన్న అతుకులను విడదీస్తూ ఆపరేషన్ చేయడం జరిగింది. గర్భసంచిలో రెండు కేజీల బరువు గల ఫైబ్రాయిడ్ లను గర్భసంచి తో పాటు తొలగించడం జరిగింది. ఆపరేషన్ అయిపోయిన తర్వాత పేషంట్ ఆరోగ్యం నిలకడగా ఉందని జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ నరసింహారావు నేత తెలియజేశారు. ఇలాంటి ఆపరేషన్లు ఇంకా బాగా చేయాలని ఆపరేషన్ చేసిన డాక్టర్ల బృందానికి అభినందనలు తెలియజేశారు. ఆపరేషన్ చేసిన డాక్టర్ల బృందం,డాక్టర్ స్వరూపారాణి, ప్రొఫెసర్ డాక్టర్ లావణ్య, అసిస్టెంట్ ప్రొఫెసర్, డాక్టర్ శాలిని, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సింధు, డాక్టర్ మాధురి



అలాగే అనస్తీసియా అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నవీన్, డాక్టర్ అనిరుద్, డాక్టర్ జేమ్స్, డాక్టర్ సింధు, నర్సింగ్ ఆఫీసర్స్ సునీత మరియు ఆపరేషన్ సంబంధించిన టీం సభ్యులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

**సర్పంచ్ ముక్కాముల శ్యామలశేఖర్**

**కట్టంగూర్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త,**

పెరిగిపోతున్న సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కట్టంగూర్ సర్పంచ్ ముక్కాముల శ్యామల శేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం లో భారతీయ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నల్లగొండ వారి ఆధ్వర్యంలో ప్రజలకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు ప్రతి రోజు కొత్త కొత్త పద్ధతుల తో ప్రజలను మోసం చేస్తున్నారని వివరించారు. మోసాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని, ఒక వేళ పొరపాటున మోసపోతే, వెంటనే 1930 నంబర్ కు ఫోన్ చేసి పోలీసులకు సైబర్ నేరం వివరాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఫ్.ఎల్.సి. కౌన్సిలర్ కట్టా పద్మావతి, గ్రామపంచాయతీ సిబ్బంది చిత్తలూరి జానకిరాములు, కాపుగంటి శ్రీనివాసులు, కానుగు వెంకన్న, ఎరుకల సత్తయ్య, రెడ్డిపల్లి సైదమ్మ, నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో యువ వికాసం

**కట్టంగూర్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త,**

విద్యార్థులు విద్యను కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని వందేమాతరం ఫౌండేషన్ సెక్రటరీ ఏడమ మాధవరెడ్డి అన్నారు. శుక్రవారం కట్టంగూర్ ఉన్నత పాఠశాలలో వందేమాతరం ఫౌండేషన్ సహకారంతో లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ డైమండ్, లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ సంయుక్తంగా నిర్వహించిన యువ వికాసంలో భాగంగా వ్యక్తిత్వ వికాసం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు పట్టుదల, క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాల న్నారు. విద్యార్థులు తమ కలలను సాకారం చేసుకునేందుకు నిరంతరం చదువుపై దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థులకు మెలుకువలు, సలహాలు,




సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ సర్పంచ్ ముక్కాముల శ్యామల శేఖర్, ఎంఈఓ అంబటి అంజయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ దోరేపల్లి పద్మావతి, లయన్స్ క్లబ్ సభ్యులు ఏదుల్ల అంజిరెడ్డి, అలుగుబెల్లి కురుణాకర్ రెడ్డి, బండ పురుషోత్తంరెడ్డి, సముద్రాల అశోక్, నన్నూరి నాగిరెడ్డి, అలుగుబెల్లి శ్రీనివాస్ రెడ్డి, లయన్స్ క్లబ్ కట్టంగూర్ కింగ్స్ అధ్యక్షులు చిక్కు శేఖర్, ఉపాధ్యక్షులు రెడ్డిపల్లి సాగర్, కల్లూరి వెంకటేశ్వర్లు, కోశాధికారి పోగుల రాములు, సభ్యులు బొడ్డుపల్లి వెంకన్న, గోషిక ఉమాపతి, ఉపాధ్యాయులు చిన్ని శ్రీనివాస్, జయమ్మ, రాణి, అబ్దుల్ గఫూర్ తదితరులు పాల్గొన్నారు.



# డీఎస్పీ ని వెంటనే సస్పెండ్ చేయాలి

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 13**

అధికార పార్టీకి వత్తాసు పలుకుతూ దొంగ ఓట్లకు సహకరించిన డీఎస్పి శివరాంరెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ నార్కెట్పల్లి పట్టణ భారతీయ జనతా పార్టీ నాయకులు ధర్నా నిర్వహించారు.నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల పోలింగ్ రోజున 10వ డివిజన్ లో దొంగ ఓట్లు వేస్తున్నారు అన్న సమాచారం మేరకు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి వచ్చి పరిశీలుస్తుండగా డి ఎస్ పి శివరాం రెడ్డి అసభ్య పదజాలంతో దూషించారని వారన్నారు. అధికార పార్టీకి తొత్తుగా మారి దొంగ ఓట్లు వేపిస్తున్న డియస్పీ శివరాం రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని కోరుతూ శుక్రవారం నార్కట్ పల్లి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు మేడబోయిన శ్రీనివాస్ ఆద్వర్యంలో నల్గొండ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శులు నోముల రాజు,బిళ్ళకంటి శ్రీకాంత్, 1వ వార్డు సభ్యులు వడ్డెగోని రామలింగం,3వ వార్డు సభ్యులు పాలకూర రమేష్,తోటకూర శివ కుమార్,రావుల తిరుమలేష్,పసునూరి సంపత్,పల్లెర్ల నాగరాజు,పానుగుల్ల శివ,దినేష్,మంచికంటి సంతోష్,వెంకట్ రెడ్డి, వేణు తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరిలో ఘన విజయం సాధించిన కాంగ్రెస్



**భువనగిరి రూరల్ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**

:స్థానిక మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం వెలువడిన ఫలితాలలో కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. అభివృద్దే ధ్యేయంగా స్థానిక శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డి విస్తృత ప్రచారం చేయడంతో కనివిని ఎరగని రీతిలో 35 సీట్లకు గాను 23 సీట్లు గెలుపొంది భువనగిరి ఖిల్లా పై కాంగ్రెస్ జెండా ఎగరవేశారు. భువనగిరి పట్టణంలో 35 వార్డులకు గాను కాంగ్రెస్ 23 టిఆర్ఎస్ 4 బిజెపి 4 స్వతంత్ర అభ్యర్థులు 4 విజయం సాధించారు. వార్డుల వారీగా విజయం సాధించిన అభ్యర్థులు వీరే 1.బిఆర్ఎస్ ఏలే భువనేశ్వరి 2 కాంగ్రెస్ పోలిశెట్టి అనిల్ 3.కాంగెస్ పాల్ తీయ వెంకటేష్ 4.స్వసంత అభ్యర్థి అరుణ పూర్ణ చందర్ 5.బిజెపి తుమ్మల నాగేష్ యాస్మిన్ 6.కాంగ్రెస్ జంగిటి వినోద్ 7.కాంగ్రెస్ కుక్కలు సోమయ్య పద్మ 8. కాంగ్రెస్ తాహీరా బబ్లు 9. 9. కాంగ్రెస్ బొంతల నరసిం10 కాంగ్రెస్ బింగి నరేష్ 11 కాంగ్రెస్ గంజి శ్రీవాణి గణేష్ రెడ్డి 12 కాంగ్రెస్ తోటకూరి విజయలక్ష్మి ‌ ్మ వెంకటేశం 13 కాంగ్రెస్ గుర్రాల సంతోష శ్రీనివాస్ 14 స్వతంత్ర అభ్యర్థి తుమ్మేటి పాండు 15 కాంగ్రెస్ గంటెపాక జంగయ్య 16. బీజేపీ బోజన శారద 17 చెన్న స్వాతి మహేష్ 18 స్వతంత్ర అభ్యర్థి పాశం అమర్ నాథ్19 బీజేపీ బండారు స్వర్ణలత 20 కాంగ్రెస్ .. పచ్చల జగన్ 21 బీజేపీ సుచరిత 22 కాంగ్రెస్ విఘ్నేష్ 23 కాంగ్రెస్ బర్రె పూజిత జహంగీర్ 24 కాంగ్రెస్ చల్లగుల రాఘుబాబు 25 కాంగ్రెస్ బెండ స్వరుప లాల్ రాజ్ 26 బీఆర్ఎస్ చీమల రాజు 27 కాంగ్రెస్ బురనోద్దీన్28 కాంగ్రెస్ సుదగాణి సరిత రాజు 29 కాంగ్రెస్ పొతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు 30 కాంగ్రెస్ లయిక్ అహ్మద్ 31 కాంగ్రెస్ సుమయ్య తపస్సుం32 స్వతంత్ర అభ్యర్థి.. బర్రె సంఘవి కరుణాకర్ 33 బీఆర్ఎస్ నాకోటి నాగేష్ 34 కాంగ్రెస్ రాజ్యలక్ష్మి ్మ అమర్ 35 కాంగ్రెస్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్.

## కాంగ్రెస్ కే పట్టం కట్టిన హాలియా



**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 13:**

రెండో సాధారణ మున్సిపాలిటీ ఎన్నికల్లో హాలియా పట్టణ ప్రజలు కాంగ్రెస్ కు పట్టం కట్టి మరోసారి ప్రజలు జైవీర్ కు జై కొట్టారు. మున్సిపాలిటీలోని 12 కౌన్సిలర్ వార్డులకు గాను 10వ వార్డు పిల్లి చంద్రకళ



ఆంజనేయులు ఏకగ్రీవం కాగా 11 వార్డులకు ఎన్నికలు జరగగా 10 వార్డులను కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్గా గెలుపొందగా బిఆర్ఎస్ పార్టీ ఒక వార్డుకు కౌన్సిలర్ గా పరిమితమైంది. మున్సిపాలిటీలో 7వ వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతల చంద్రరెడ్డి 651 భారీ మెజార్టీతో గెలుపొందగా, 4వ వార్డ్ నుంచి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కడమంచి ప్రమీల 35 ఓట్ల స్వల్ప మెజార్టీతో విజయం సాధించింది.

## ఆలేరు, యాదగిరిగుట్టలో కాంగ్రెస్‌కు ఘన విజయం

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

ఆలేరు, యాదగిరిగుట్ట మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలను కైవసం చేసుకోవడం పట్ల ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య హర్షం వ్యక్తం చేశారు. ఫలితాల అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఈ విజయాన్ని ప్రజా ప్రభుత్వంపై ఉన్న నమ్మకానికి నిదర్శనంగా పేర్కొన్నారు.అయిలయ్య మాట్లాడుతూ, బీఆర్ఎస్, బీజేపీలు కలిసివచ్చినా కాంగ్రెస్ పార్టీని ఎక్కడా తట్టుకోలేకపోయాయని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే ఈ విజయానికి కారణమని స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం, రైతుల అభ్యున్నతి, యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో ముందంజలో ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలకు పెద్దపీట వేస్తూ అమలు చేస్తున్న పథకాలు ఫలితాలపై ప్రభావం చూపాయని తెలిపారు. ఈ ఎన్నికల్లో మహిళలు పెద్దఎత్తున కాంగ్రెస్‌కు మద్దతు తెలపడం విశేషమని చెప్పారు.యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత జిల్లాలోని ఆరు మున్సిపాలిటీలను భారీ మెజారిటీతో గెలిపించడం తనకు ఆనందంగా ఉందన్నారు. ఆలేరు నియోజకవర్గ పరిధిలోని



మున్సిపాలిటీల్లో కూడా కాంగ్రెస్‌కు విశేష ఆదరణ లభించిందని పేర్కొన్నారు.బీఆర్ఎస్, బీజేపీలు ఎక్కడా పోటీ ఇవ్వలేకపోయాయని, ఇది ప్రజలు ప్రభుత్వ పనితీరును విశ్వసిస్తున్నారనే స్పష్టమైన సంకేతమని అభిప్రాయపడ్డారు. ఈ ఆరు మున్సిపాలిటీలను ముఖ్యమంత్రి సహకారంతో మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లాకు పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి, ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి సారిస్తామని తెలిపారు. గత రెండేళ్లలో ప్రభుత్వం చేసిన పనులను గుర్తించిన ప్రజలే ఈ విజయాన్ని అందించారని పేర్కొన్నారు.రాబోయే జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో కూడా 90 శాతం పైగా సీట్లు గెలుచుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఇది ప్రజా ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదమని, రేవంత్ రెడ్డి ప్రజాపాలనకు ఈ ఫలితాలు నిదర్శనమని అన్నారు.ఈ విజయానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు, పార్టీ కార్యకర్తలకు, జిల్లా మంత్రులుకోమటిరెడ్డి వెంకటరెడ్డి,ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎంపీచామల కిరణ్ కుమార్ రెడ్డి ల కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




## హాలియా పట్టణ అభివృద్ధికి కృషి

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 13:**



మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా హాలియాను ప్రణాళిక బద్దంగా మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని సాగర్ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి అన్నారు. శుక్రవారం 11 కౌన్సిలర్ అభ్యర్థుల గెలుపు విజయోత్సవ ర్యాలీలో పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థుల విజయం కోసం ప్రతి కార్యకర్తకు, వివిధ మండలాల నుంచి వారి గెలుపు కోసం శ్రమించిన అందరికీ అభినందనలతో కూడిన ధన్యవాదాలు తెలిపారు. ఇదే ఉత్సాహంతో రాబోయే స్థానిక ఎన్నికల్లో కూడా గెలుపొందాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తను గుర్తుంచుకొని భవిష్యత్తులో వారికి పెద్దపీట వేస్తామన్నారు. గెలిచిన అభ్యర్థులను శాలువాలతో సన్మానించారు. అదేవిధంగా అభిమానులు ఎమ్మెల్యే దేవి రెడ్డికి క్రేన్ సాయంతో భారీ గజమాలతో సన్మానించారు.

## స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు ముమ్మరం

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త,**



శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి దేవస్థానంలో ఈనెల 18వ తేదీ నుంచి 28వ తేదీ వరకు నిర్వహించనున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాట్లు శరవేగంగా కొనసాగుతున్నాయి. కొండపై గల రథశాలకు ఎదురుగా ప్రత్యేకంగా యాగశాలను ఏర్పాటు చేస్తున్నారు. యాగశాలలో స్వామివారి ఉత్సవ మూర్తులకు అధిష్టానం చేయడానికి ప్రత్యేక పీఠంతో పాటు హోమ గుండాన్ని సిద్ధం చేశారు.ఈ పనులు త్వరలో పూర్తవుతాయని ఆలయ అధికారులు, అర్చకులు తెలిపారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా సుమారు 60 మంది రుత్వికులను ఆహ్వానించినట్లు వెల్లడించారు. విద్యుత్ దీపాల ఏర్పాటుకు టెండర్లు పూర్తి చేసినట్లు అధికారులు పేర్కొన్నారు.స్వామివారి అలంకార వాహన సేవల కోసం అవసరమైన ఏర్పాట్లు ఇప్పటికే సిద్ధం చేసినట్లు అర్చకులు తెలిపారు. బ్రహ్మోత్సవాలకు సంబంధించిన సుమారు రెండు వేల ఆహ్వాన పత్రికలు, అదనంగా 1500 పత్రికలు ముద్రించినట్లు అధికారులు చెప్పారు. మరో రెండు రోజుల్లో అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి బ్రహ్మోత్సవాలను గతంలోకన్నా మరింత ఘనంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.బ్రహ్మోత్సవాల ప్రధాన కార్యక్రమాలుగా ఈనెల 24న స్వామివారి ఎదుర్కోలు, 25న కళ్యాణ మహోత్సవం, 26న దివ్య విమాన రథోత్సవం నిర్వహించనున్నారు. ఈ మూడు రోజుల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నట్లు దేవస్థానం అధికారులు స్పష్టం చేశారు.

# పటిష్ట బందోబస్తు మధ్య మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 13. ప్రభాతవార్త:.**

మిర్యాలగూడ మండలం అవంతిపురం వ్యవసాయ మార్కెట్ యార్డులో మిర్యాలగూడ, నందికొండ, హాలియా మున్సిపాలిటీల ఓట్ల లెక్కింపు పటిష్ట బందోబస్తు మధ్య పకడ్బందీగా నిర్వహించారు. మిర్యాలగూడ మున్సిపాలిటీలోని 48 వార్డుల కౌంటింగ్ కొరకు 49 టేబుల్ లను రెండు హాళ్లలో ఏర్పాటు చేసి మొదటిగా 241 పోస్టల్ బ్యాలెట్లను లెక్కించారు. అనంతరం ఆయా వార్డుల్లోని అన్ని బూతులను కలిపి ఓట్లను ఒకచోట గొప్పగా పోసి 25 చొప్పున కట్టలు కట్టి తర్వాత గుర్తుల వారిగా వేరు చేశారు. అనంతరం కౌంటింగ్ ప్రక్రియను ప్రారంభించిన కౌంటింగ్ అధికారులు కౌంటింగ్ సూపర్వైజర్ల పర్యవేక్షణలో ఎన్నికల కమిషన్ మార్గ నిర్దేశాల మేరకు ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా సజావుగా ఓట్ల లెక్కింపు పెట్టిన ప్రారంభించారు. . కౌంటింగ్ ఏర్పాటను సమీక్షి ంచిన అనంతరం ఆయన కౌంటింగ్ సిబ్బంది సూపర్వైజర్లు అధికారులకు పలు సూచనలు చేసి అలాంటి పొరపాట్లకు



ఆస్కారం లేకుండా అభ్యర్థులకు ఏ జెంట్ల కు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారదర్శకంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియను సజావుగా నిర్వహించాలన్నారు. పటిష్టమైన నిఘా ఏర్పాట్ల మధ్య మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో పోలీసులు కౌంటింగ్ కు అవసరమైన చర్యలను చేపట్టారు.

## ఎస్సీ మహిళ రిజర్వేషన్‌తో ముగ్గురి మధ్య రేసు

**మోత్కూరు ఫిబ్రవరి 13 ప్రభాతవార్త;**

మోత్కూరు మున్సిపాలిటీలో ఎన్నికల ఫలితాలు వెలువడడంతో చైర్మన్ పీఠంపై ఎవరు కూర్చుంటారనే చర్చ జోరుగా సాగుతోంది. మొత్తం 12 వార్డులు ఉన్న మున్సిపాలిటీలో 10 వార్డులను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. చైర్మన్ పదవి సంపూర్ణ మెజార్టీ కాంగ్రెస్‌కు లభించడంతో అంతర్గతంగా పదవి కోసం పోటీ పెరిగింది. మున్సిపాలిటీ చైర్మన్ పదవి ఎస్సీ మహిళకు రిజర్వ్ కావడంతో కాంగ్రెస్ తరఫున గెలుపొందిన ముగ్గురు మహిళా కౌన్సిలర్లు ప్రధానంగా రేసులో ఉన్నట్లు సమాచారం. రెండో వార్డు నుండి గెలిచిన కురిమిళ్ల ప్రమీల, ఆరవ వార్డు గడ్డం స్వప్న, 12వ వార్డు మెంట రమణ పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. చైర్మన్ పదవి ఎస్సీ మహిళకు కేటాయించడంతో వైస్ చైర్మన్ పదవిపై జనరల్, బీసీ కేటగిరీల్లో గెలుపొందిన అభ్యర్థులు ఆశలు పెట్టుకున్నారు. జనరల్ స్థానాల నుంచి గెలిచిన మొదటి వార్డు పల్లెర్ల వెంకన్న, ఎనిమిదో వార్డు పన్నాల శ్రీవిద్య పేర్లు వినిపిస్తుండగా, బీసీ స్థానాల నుంచి ఏడో వార్డు ఘనగాని శైలజ, తొమ్మిదో వార్డు బీసు శ్రీకాంత్, పదకొండో వార్డు కారు



పోతుల వెంకన్న పోటీలో ఉన్నట్లు చర్చ జరుగుతోంది. చైర్మన్, వైస్ చైర్మన్ పదవుల ఎంపికలో పార్టీ పెద్దల నిర్ణయం కీలకంగా మారనుంది. స్థానిక సమీకరణాలు, పరిగణనలోకి తీసుకుని నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ ఉత్కంఠకు ఈ నెల 16న తెర పడనుంది.

## చౌటుప్పల్ మున్సిపాలిటీని కైవసం చేసుకున్న కాంగ్రెస్

**చౌటుప్పల్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త;**

మున్సిపాలిటీలో మొత్తం 20 వార్డులకు గాను 17వ వార్డు కాంగ్రెస్ పార్టీకి చెందిన చింతల ఉమామహేశ్వరి ఏకగ్రీవంగా ఎన్నికయింది. ఈనెల 11న మిగతా 19 వార్డు లకమెజార్టీతో గెలుపొందారు. 4వ వార్డులో టిఆర్ఎస్ పార్టీకి చెందిన ఉదరి యాదయ్య 585 ఓట్లు సాధించి తన సమీప కాంగ్రెస్ పార్టీ చెందిన ఇప్ప వెంకటేశంపై 156 ఓట్లతో గెలుపొందారు. 5వ వార్డులో టిఆర్ఎస్ అభ్యర్థి కొయ్యడ శేఖర్ 699 ఓటు సాధించి తన సమీప కాంగ్రెస్ పార్టీకి చెందిన కొండూరు ధర్మేందర్ పై 217 ఓట్లతో విజయం సాధించారు. 6వ వార్డులో బిజెపి చెందిన ఆలె శ్రీలత 604 ఓట్లు సాధించి తన సమీప కాంగ్రెస్ పార్టీకి చెందిన రావుల వసంత పై 203 ఓట్లతో గెలుపొందారు. 7వ వార్డులో కాంగ్రెస్ పార్టీకి చెందిన కాసర్ల మంజుల, టిఆర్ఎస్ పార్టీకి చెందిన కానుగు యాదమ్మ హోరా హోరీ పోటీ పడ్డారు. చివరకు ఇరువురికి సమానం ఓట్లు సాధించారు. టాస్ వేయడంతో కాంగ్రెస్ పార్టీకి చెందిన కాసర్ల మంజుల గెలుపొందారు. 8వ వార్డులో కాంగ్రెస్ పార్టీకి చెందిన బద్రి గాలయ్య 694 ఓట్లు సాధించి తన సమీప బి ఆర్ ఎస్ అభ్యర్థి చుక్క యాదయ్య పై 197 ఓట్లతో విజయం సాధించారు. 9వ వార్డులో కాంగ్రెస్ పార్టీకి చెందిన మోగుదాల పావని 915 ఓట్లు సాధించి తమ సమీప సిపిఎం అభ్యర్థి దండా అరుణ్ కుమార్ పై 542 ఓట్లతో విజయం సాధించారు. 10వ వార్డులో కాంగ్రెస్ పార్టీకి చెందిన దేప రమ్య 802 ఓట్లు సాధించి బిజెపి చెందిన మసనం సంగీత పై 577 ఓట్లతో విజయం సాధించారు. 11వ వార్డులో కాంగ్రెస్ పార్టీకి చెందిన గోషిక వినయ్ కుమార్ 705 ఓట్లు సాధించి తన సమీప బీజేపీ అభ్యర్థి పోలోజు శ్రీధర్ బాబు పై 145 ఓట్లతో విజయం సాధించారు. 12వ వార్డులో కాంగ్రెస్ పార్టీకి చెందిన పాక చిరంజీవి 709 ఓట్లు సాధించి తన సమీప బిఆర్ ఎస్ అభ్యర్థి తాడూరు పరమేశ్‌పై 277 ఓట్లతో విజయం సాధించారు. 13వ వార్డులో కాంగ్రెస్ పార్టీకి చెందిన బత్తుల వాణి 832 ఓట్లు సాధించి తన సమీప బీజేపీ



అభ్యర్థి చెవ్వగోని స్వాతి పై 552 ఓట్లతో ఘనవిజయం సాధించారు. 14వ వార్డులో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఊడుగు జ్యోతి 940 ఓట్లు సాధించి తన సమీప బీఆర్ఎస్ అభ్యర్థి చింతల విజయలక్ష్మి పై 403 ఓట్లతో గెలుపొందారు. 15 వార్డులో టిఆర్ఎస్ కు చెందిన గడ్డం ఇందిరా 821 ఓట్లు సాధించి తన సమీప కాంగ్రెస్ పార్టీకి చెందిన అంతటి విజయలక్ష్మి పై 520 ఓట్లతో విజయం సాధించారు. 16వ వార్డులో సిపిఎం బలపర్చిన బతుల జయమ్మ 817 ఓట్లు సాధించి కాంగ్రెస్ పార్టీకి చెందిన వెన్ రెడ్డి సంధ్యపై 374 ఓట్లతో విజయం సాధించారు. 17వ వార్డులో కాంగ్రెస్ పార్టీకి చెందిన చింతల ఉమామహేశ్వరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 18వ వార్డులో బిజెపికి చెందిన బుడ్డ సురేష్ 869 ఓటు సాధించి తన సమీప కాంగ్రెస్ అభ్యర్థి గుగులోతు అరుణపై 509 ఓట్లతో ఘన విజయం సాధించారు. 19వ వార్డులో కాంగ్రెస్ పార్టీకి చెందిన పిల్లల మర్రి మధుసూదన్ 495 ఓట్లు సాధించి తన సమీప బీజేపీ అభ్యర్థి రమణగోని శంకర్ పై 50 ఓట్లతో గెలుపొందారు. 20వ వార్డులో కాంగ్రెస్ పార్టీకి చెందిన మహమ్మద్ హను బాయ్ 742 ఓట్లు సాధించి తన సమీప టిఆర్ఎస్ కు చెందిన మహమ్మద్ అతహార్ పాషా పై 327 ఓట్లతో విజయం సాధించారు.




## ఈనెల 16 వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుంది

**డీఎస్పీ రాజశేఖర్ రాజు.**

**మిర్యాలగూడ,ఫిబ్రవరి 13. ప్రభాతవార్త:.**



రెండవ సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ మార్గ నిర్దేశాల మేరకు ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఈనెల 16 వరకు ఆయా మున్సిపాలిటీ పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల కౌంటింగ్ అనంతరం ఎలాంటి ర్యాలీలు, డీజేలకు, ఊరేగింపులకు ఎలాంటి అనుమతులు లేవని, అదేవిధంగా జనాలు ఒకే చోట గుమి కూడా వద్దని పోలీస్, సెక్యూరిటీ యాక్టు అమలులో వాటిని ఎవరు అతిక్రమించవద్దని, రాజకీయ పార్టీలు పోలీసులకు సహకరించాలన్నారు. 144 సెక్షన్ అమల్లో ఉన్నందున దానిని ఎవరు అతిక్రమించవద్దని డీజే లకు ఎలాంటి అనుమతులు లేనందున డీజే యజమానులు వాటిని గమనించి నడుచుకోవాలన్నారు. అతిక్రమిస్తే డీజే లను షేర్ చేయడంతోపాటు కేసులు నమోదు చేస్తామన్నారు. ఈనెల 16 తర్వాత పోలీసు ముందస్తు అనుమతులతో పరిమిత సంఖ్యతో ఊరేగింపులు ర్యాలీలు చేపట్టాలన్నారు.

## తండ్రి సేవా దృక్పధంతో కొడుకు రాజకీయాల్లోకి

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**



తండ్రి సేవా దృక్పధంతో 22 ఏండ్లకే రాజకీయాల్లోకి వచ్చిన కొడుకు ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలో నిలిచి 127 ఓట్ల మెజారిటీ సాధించి విజయదుందుభి మోగించడం మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో ఆసక్తిగా మారింది. మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో తండ్రి కొడుకులైన పొదిల వెంకన్న, పొదిల నిక్షి త్ యాదవ్ లు కాంగ్రెస్ తరఫున సీట్లు ఆశించారు. గత మున్సిపల్ ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ పార్టీ ఉధృతిలో సైతం వెంకన్న తన తల్లిని, చిన్నమ్మ ఇద్దరినీ వార్డు కౌన్సిలర్లుగా గెలిపించుకుని సత్తా చాటాడు. ప్రస్తుత ఎన్నికల్లో తనకు తన కొడుక్కి కాంగ్రెస్ బీ ఫారం ఇవ్వాలని కోరగా, అధిష్టానం నిరాకరించింది. దీంతో 26వ వార్డు నుంచి కొడుకు నిక్షి త్ యాదవ్ ని, 40 వ వార్డు వెంకన్నలు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేశారు. హోరా హోరిగా సాగిన ఎన్నికలో తండ్రి వెంకన్న 41 ఓట్ల స్వల్ప తేడాతో ఓటమి పాలవగా, కొడుకు పొదిల నిక్షి త్ యాదవ్ ని 127 ఓట్ల మెజారిటీతో గెలిపించి మరోసారి సత్తాచాటారు. మాస్ కమ్యూనికేషన్ జర్నలిజంలో డిగ్రీ చేసిన నిక్షి త్ యాదవ్ గెలుపు మిర్యాలగూడ మున్సిపాలిటీలో హాట్ టాపిక్ గా మారింది. కౌన్సిలర్లలో అతి పిన్న వయస్కుడిగా రికార్డు సాధించనున్నాడు.

## 4వ వార్డు స్వతంత్ర అభ్యర్థి పుట్టపాక శ్రీనివాస్ యాదవ్ విజయడంకా

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**



మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోని ఈదులగూడెం గొల్ల గూడెం, రాంనగర్ బంధం 4వ వార్డు స్వతంత్ర అభ్యర్థిగా పుట్టపాక శ్రీనివాస్ యాదవ్ విజయకేతనం ఎగురవేశారు. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీ ఆర్ ఎస్ అభ్యర్థులు బరిలో ఉన్నప్పటికీ వారిపై 31 ఓట్ల మెజారిటీ సాధించి శ్రీనివాస్ యాదవ్ విజయడంకా మోగించారు.

# నేరేడుచర్ల మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం

### 9కాంగ్రెస్, 5 బి ఆర్ఎస్, జనసేన 1 స్థానాలలో గెలుపు



**నేరేడుచర్ల ఫిబ్రవరి 13 ప్రభాతవార్త** మున్సిపాలిటీ రెండవ సాధారణ ఎన్నికలలో నేరేడుచర్ల మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కైవాసం చేసుకుంది, 15 వార్డులలో 9 కాంగ్రెస్ పార్టీ, 5బిఆర్ఎస్ పార్టీ, 1 జనసేన పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు, 1 వార్డ్ బిఆర్ఎస్ అభ్యర్థి గుగులోత్ రవీందర్ నాయక్ (మెజార్టీ 146) 2వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థియారవ లక్ష్మి (మెజారిటీ 294), మూడవ వార్డు బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దొండపాటి అప్పి రెడ్డి (మెజారిటీ100), 4వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొణతం మంజుల(మెజారిటీ 75) 5వ వార్డుకాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నన్నేపంగు శ్రీనివాస్(మెజారిటీ 212) 6వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నూకల సందీప్ రెడ్డి(మెజారిటీ 189) 7 ఏడవ వార్డు బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థివాస జ్యోతి (మెజార్టీ 112), 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాళ్ల లావణ్య సురేష్ రెడ్డి (మెజారిటీ 25) 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిఇంజమూరి శ్రీకాంత్(మెజారిటీ 211)11 వార్డ్ బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మహమ్మద్ షాహిద్ ( మెజార్టీ 92) 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అబ్దుల్ కలీం మహమ్మద్(మెజారిటీ 115)13వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిబొలిశెట్టి లక్ష్మయ్య(మెజారిటీ113) 14 వ వార్డ్ జనసేన పార్టీ అభ్యర్థి అరూరు విజయలక్ష్మి ( మెజార్టీ29) 15వవార్డుకొణతంవెంకటరెడ్డి (మెజారిటీ 205). లు విజయం సాధించారు

# మున్సిపల్ చైర్మన్ ఎవరో...

### మెజార్టీతో గెలిచిన కాంగ్రెస్ చైర్మన్ పోటీ అభ్యర్థులు

### 699 ఓట్లతో టాప్ మెజార్టీ సాధించిన తన్నీరు మల్లికార్జున్



**హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** హుజూర్ నగర్ మున్సిపాలిటీ ఎన్నిక లో భాగంగా కౌంటింగ్ ఫలితాలు శుక్రవారం వెలువడి అధికార కాంగ్రెస్ పార్టీ మొత్తం 28 స్థానాల్లో 19 స్థానాల్లో విజయం, ఒక స్థానం ఏకగ్రీవం, మిత్రపక్ష సిపిఐ, సిపిఎం పార్టీలు చెరొక స్థానం లో గెలుపొందగా మొత్తంగా 21 వార్డులు గెలుచు కోవడం జరిగింది. కాగా ఈ ఎన్నికల్లో భాగంగా మున్సిపల్ చైర్మన్ పదవి బీసీ జనరల్ కావడంతో ఈ పార్టీ నుంచి చైర్మన్ పదవిని ఆశి స్తున్న ముగ్గురు బిసిల నుంచి బలమైన నాయకులు గెలుపొందడం తో చైర్మన్ పదవి ఎవరికి దక్కు తుందో అని ఊహాగానాలు పట్టణంలో చక్కర్లు కొడుతు న్నాయి. ఈ మున్సిపాలిటీ ఎన్నిక ల్లో 21 వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గా గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పట్టణంలో పార్టీ నుంచి గెలు పొందిన కౌన్సిలర్ల కన్నా టాప్ 699 మెజార్టీ ఓట్లు సాధించి చైర్మన్ పీఠం కోరుతున్న వారిలో ఒకరుగా ఉండగా అదే మాదిరి గా గతంలో మాజీ మున్సిపల్ చైర్మన్గా పనిచేసిన దొంతగాని శ్రీనివాస్ గౌడ్ 20 వ వార్డ్ నుంచి 511 ఓట్ల మెజార్టీ సాధించి మరో మారు చైర్మన్ పదవి రేసులో నిలిచారు. అలాగే యాదవ సామాజిక వర్గానికి చెందిన జక్కుల మల్లయ్య 18 వ వార్డు నుంచి. 417 ఓట్లతో విజయం సాధించి నేను సైతం చైర్మన్ పదవిలో పోటీకి రెడీగా ఉన్నానని ప్రకటించు కోవడం విశేషం. బీసీ జనరల్ అయిన మున్సిపల్ చైర్మన్ పదవిని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎవరికి కట్టబెడతారు అనే విషయంలో ప్రస్తుతానికి సస్పెన్స్ నెలకొంది. గెలిచిన ముగ్గురు అభ్యర్థులు తమకి అవకాశం కల్పించాలని పార్టీ వర్గాలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరుతున్నారు. చైర్మన్ పదవికి ముగ్గురు అభ్యర్థులు పోటీ పడుతున్న సందర్భంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆచితూచి ఈ విషయంలో వారిని సమన్వ యం చేసి చైర్మన్ పదవి అందులో ఒకరికి అప్పజెప్పే అవకాశం ఉంది. గతంలో ఇదే మున్సిపాలిటీలో చైర్మన్ పదవి విషయంలో ఇద్దరి మధ్య పోటీ ఏర్పడగా అప్పుడు పార్టీ నుంచి జక్కుల వెంకయ్యను రెండున్నర సంవత్సరాలు, దొంతగాని శ్రీనివాస్ గౌడ్ కు రెండున్నర సంవత్సరాలు పరిపాలన చేసే విధంగా రాజీ చేసి పదవులు ఇచ్చారు. కానీ ప్రస్తుతం ముగ్గురు అభ్యర్థులు ఈ పదవికి పోటీ పడుతుండడంతో ఈ విషయంలో ఎలాంటి నిర్ణయం మంత్రి తీసుకుంటారు, ఎవరిని చైర్మన్ చేస్తారు అనేది ప్రశ్నార్థ కంగా మారింది. ఇక వైస్ చైర్మన్ పదవి విషయానికొస్తే పార్టీ నుంచి గెలుపొందిన మహిళల కు అవకాశం కల్పిస్తారని వార్త లు వినిపిస్తున్నాయి. బీసీలకు చైర్మన్ పదవి ఇస్తున్న విషయం లో వైస్ చైర్మన్ ను ఓసి మహి ళ లేదా ఎస్సీ మహిళ కు ఇచ్చే అవకాశం ఉందని పార్టీ నేతలు అంటున్నారు. ఏది ఏమైనా హుజూర్ నగర్ మున్సిపల్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మెజార్టీ కౌన్సిలర్లను గెలుచుకొని కాంగ్రెస్ పార్టీ చరిత్ర సృష్టించింది.

# హుజూర్ నగర్ మున్సిపాలిటీలో హస్తందే హవా...

### చైర్మన్ పీఠం కాంగ్రెస్ కే మొత్తం 28 వార్డులు కాంగ్రెస్ కు 19

### బిఆర్ఎస్ 04 సిపిఎం 01 సిపిఐ 01 స్వతంత్రులు 3 చోట్ల విజయం





**హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 13, ప్రభాత వార్త :** హుజూర్నగర్ మున్సిపాలిటీకి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయదుందుభి మోగిం చింది. పట్టణంలోని 28 వార్డులలో ఆ పార్టీ మొత్తంగా 19 కౌన్సిలర్ స్థానాలను సాధించి రికార్డు సృష్టించింది. బి ఆర్ఎస్ పార్టీకి నాలుగు స్థానాలు, కాంగ్రెస్ మిత్రపక్షం సిపిఐ ఒకటి, సిపిఎం ఒక కౌన్సిలర్ స్థానాల్లో గెలుపొందడం జరిగింది. ఇక ఇండిపెండెంట్లు మూడు చోట్ల విజయం సాధించారు. వార్డుల వారిగా పరిశీలిస్తే 1వ వార్డ్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి మోదాల కామేశ్వరి (13 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఇక అలాగే 2 వ వార్డ్ నుంచి కోడి జ్యోతి( కాంగ్రెస్)... 497 ఓట్ల మెజార్టీ సాధించగా 3 వార్డ్ నుంచి సులువ నాగలక్ష్మి ( కాంగ్రెస్ ఏకగ్రీవం ఎన్నికయ్యారు ) అలాగే 4 వార్డ్ నుంచి దొంతి రెడ్డి పద్మ( కాంగ్రెస్) 489 ఓట్లు మెజార్టీతో 5 వ వార్డ్ నుంచి యరగాని సుష్మ( కాంగ్రెస్) 242 ఓట్లు మెజార్టీతో విజయం సాధించారు 6వ వార్డ్. నుండి శీలం నాగ మణి శ్రీను ( సిపిఎం). 517 ఓట్లతో గెలుపొందారు. 7 వ వార్డ్ నుంచి వల్లెపు నాగరాజు (బిఆర్ఎస్) 153 ఓట్లు 8వ వార్డ్ నుంచి కోలా. ఉదయ భాను( కాంగ్రెస్). 58 ఓట్లు మెజారిటీ 9వ వార్డ్ బొల్లె ద్దు ధనమ్మ ( కాంగ్రెస్) 41 ఓట్లు మెజార్టీ పొందగా 10 వ వార్డ్ లో చేన్నగాని సైదులు( సిపిఐ) 228 ఓట్లు మెజార్టీతో గెలుపొం దారు. ఇక 11వ వార్డ్ లో పులి చింతల వెంకట్ రెడ్డి( కాంగ్రెస్)... 285 ఓట్లు మెజార్టీ సాధించారు. 12 వ వార్డ్ నుంచి అమరవరపు ప్రవీణ్( స్వతంత్ర)93 ఓట్లు మెజార్టీ 13 వ వార్డ్ నుంచి చిన్నపంగు సావిత్రి ( కాంగ్రెస్) 244 ఓట్లు మెజార్టీతో గెలుపొందారు. ఇక 14వ వార్డ్ నుంచి దగ్గుపాటి కవిత ( స్వతంత్ర ) 192 ఓట్లతో గెలవగా 15 వ వార్డ్ నుంచి నల్లగొండ సుజాత( బిఆర్ఎస్ ) 298 ఓట్లతో,16వ వార్డ్ లో చిట్టి పోతుల భద్రమ్మ( బిఆర్ఎస్ ). 11 ఓట్లు మెజారిటీ తో గెలిచారు. 17వ వార్డ్ లో బెల్లంకొండ లలిత శ్రీనివాస్ 122 ఓట్లు మెజార్టీతో 18వ వార్డులో జక్కుల మల్ల య్య( కాంగ్రెస్) 417 ఓట్ల తో,19 వ వార్డ్ లో వల్లపు దాసు కృష్ణ( ఇండిపెండెంట్) 30 ఓట్ల మెజార్టీ, 20వ వార్డులో దొంత గాని శ్రీనివాస్ గౌడ్ ( కాంగ్రెస్) 511 ఓట్ల మెజార్టీ తో గెలిచారు. ఇక 21వ వార్డ్ లో తన్నీరు మల్లికా ర్జునరావు( కాంగ్రెస్) 699 మొత్తంగా టాప్ మెజార్టీ తో గెలిచారు. 22 వ వార్డ్ లో అమరబోయిన ఊహ సతీష్ ( కాంగ్రెస్) 44 ఓట్లతో గెలిచారు. 23 వ వార్డ్ లో అట్లూరి మంజు ల హరిబాబు ( కాంగ్రెస్) 363 ఓట్ల మెజార్టీతో 24 వ వార్డ్ లో యడ్ల విజయ్( కాంగ్రెస్) 92 ఓట్లతో, 25 వ వార్డ్ లో కోతి సంపత్ రెడ్డి( కాంగ్రెస్) 503 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు 26 వ వార్డ్ లో బెల్లంకొండ లలి త శ్రీనివాస్ ( కాంగ్రెస్) 122 ఓట్లతో, 27 వ వార్డ్ లో తండు ప్రసాద్ గౌడ్ ( కాంగ్రెస్) 427 ఓట్ల మెజార్టీతో, 28 వ వార్డు లో నందిగామ శ్రీనివాస్ ( కాంగ్రెస్) 9 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు .




# గరిడేపల్లి గ్రామపంచాయతీకి ఫ్రీజర్ అందించిన దాతలు

**గరిడేపల్లి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :**



మండల కేంద్రమైన గరిడేపల్లి గ్రామపంచాయతీ కి ఫ్రీజర్ ను దాతలు శుక్రవారం అందజేశారు. ఎవరైనా చనిపోయిన సమయంలో మృతదేహాన్ని వారి బంధువులు, కుటుంబ సభ్యులు దూరం నుంచి గ్రామానికి చేరేవరకు ఫ్రీజర్ లో ఉంచే అవకాశం ఉండటంతో దీనిని గ్రామపంచాయతీకి అందజేసినట్లు దాతలు తెలిపారు. గరిడేపల్లి కి చెందిన ప్రధాని కిష్టయ్య పేరుమీద వారి కుమారులు ప్రధాని నాగయ్య, ప్రధాని రామ్మూర్తి, ప్రధాని సైదులు, ప్రధాని వెంకటేశ్వర్లు బహూకరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి, ఉప సర్పంచ్ మాతంగి సంజీవ, మేకపోతుల అఖిల్, మాజీ సింగిల్ విండో చైర్మన్ పెండెం ముత్యాలు గౌడ్, గట్టి గొప్పల కృష్ణారెడ్డి, బండ సీతారాంరెడ్డి, గుంటూరు రాము, గుండు సైదులు, పెండెం కాశయ్య, మేకపోతుల రామకృష్ణ, రాగిరెడ్డి చంద్రారెడ్డి, మేకపోతుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అత్యధిక మెజార్టీ 2 వ వార్డు, అత్యల్ప మెజార్టీ 10 వ వార్డ్

**నేరేడుచర్ల ఫిబ్రవరి13 ప్రభాతవార్త**



నేరేడుచర్ల మున్సిపాలిటీలో జరిగిన ఎన్నికల లో అత్యధిక మెజారిటీ రెండవ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యారవ లక్ష్మి 294, బి ఆర్ఎస్ పార్టీ10 వార్డ్ అభ్యర్థి అభ్యర్థి వింజమూరి వెంకటమ్మ అత్యల్ప మెజార్టీ 10 ఓట్లతో గెలుపొందారు, రెండవ వార్డులో 889 ఓట్లకు గాను 751 ఓట్ల పోలింగ్ జరగా యారవ లక్ష్మి( కాంగ్రెస్ )520 ఓట్లు, పోరెడ్డి పద్మ ( బి ఆర్ఎస్)226 ఓట్లు, చేపూరి కృష్ణవేణి (బిజెపి)2 ఓట్లు, సట్టు రమ్య (ఇండిపెండెంట్) 11 ఓట్లు, 10 వ వార్డులో ఇంజమూరి వెంకటమ్మ ( బి ఆర్ఎస్)317 ఓట్లు, మచ్చ వాణి (కాంగ్రెస్)307 ఓట్లు, నందిపాటి అనసూర్య (బిజెపి) 19 ఓట్లు, సిపిఎం పార్టీ అభ్యర్థి కొదమగుండ్ల సరిత బిఆర్ఎస్ పార్టీకి మద్దతు ప్రకటించడంతో 2 ఓట్లను పొందారు

# ఘనంగా సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు

**మేళ్ళచెరువు ఫిబ్రవరి 13 ప్రభాతవార్త** స్థానిక శ్రీదుర్గాదేవి శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి శ్రీనగర్కాలనీలో వేంచేసి యున్న శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయాలలో శుక్రవారం సంధర్భముగా అమ్మవార్లకు సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు, అభిషేకములు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, యాతవాకిళ్ళ భానుకిరణ్ శర్మ, సుధర్శనం ప్రసాదాచార్యులు, మోహన క్రిష్ణమా చార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవా చార్యులు, భట్టర్ శేషు, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఆలేరు మున్సిపల్ చైర్మన్ పీఠం కాంగ్రెస్ కైవసం

**ఆలేరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**

:తెలంగాణ రాష్ట్ర రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో ఆలేరు మున్సిపాలిటీలో చైర్మన్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. మొత్తం 12 వార్డుల్లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 7 స్థానాలు గెలుచుకుని ఆధిక్యత సాధించింది. బీఆర్ఎస్ 3, బీజేపీ 2














స్థానాల్లో విజయం సాధించాయి. వార్డుల వారీగా ఫలితాలు: 1వ వార్డు: కాంగ్రెస్ అభ్యర్థి చింతలపణి సునీత,పై బీఆర్ఎస్ అభ్యర్థి కోమల్ల మోనిక హరీష్ 365 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 2వ వార్డు: బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మోతే కనకమ్మ పై కాంగ్రెస్ అభ్యర్థి వానరాశి మరియమ్మ మార్క్, 477 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. 3వ వార్డు: కాంగ్రెస్ అభ్యర్థి సందుల సురేష్,పై బి ఆర్ఎస్ అభ్యర్థి యాట శివ 52 ఓట్ల మెజారిటీతో గెలిచారు. 4వ వార్డు: కాంగ్రెస్ అభ్యర్థి గుత్తా శమంతా రెడ్డి,పై బీఆర్ఎస్ అభ్యర్థి బీజని కళ్యాణి మధు 46 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. 5వ వార్డు: కాంగ్రెస్ అభ్యర్థి చింతకింది మురళిపై బీజేపీ అభ్యర్థి పాషకంటి సంపత్, 160 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 6వ వార్డు: బిఆర్ఎస్ అభ్యర్థి రాయపురం శ్రీనివాస్ పై కాంగ్రెస్ అభ్యర్థి అంగిడి ఆంజనేయులు, 449 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. 7వ వార్డు: బి ఆర్ ఎస్ అభ్యర్థి బింగి లతా పై కాంగ్రెస్ అభ్యర్థి బాలామణి భాస్కర్, 532 ఓట్ల మెజారిటీతో గెలిచారు. 8వ వార్డు: బిఆర్ఎస్ అభ్యర్థి పాశికంటి శ్రీనివాస్ పై బీజేపీ అభ్యర్థి బోట్ల సంపత్, కేవలం 3 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. 9వ వార్డు: బిఆర్ఎస్ అభ్యర్థి కందుల బాబుపై కాంగ్రెస్ అభ్యర్థి పస్తం ఆంజనేయులు, 474 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 10వ వార్డు: బిఆర్ఎస్ అభ్యర్థి పోరెడ్డి జయపై కాంగ్రెస్ అభ్యర్థి మల్లెల సరిత శ్రీకాంత్, 171 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. 11వ వార్డు: బిఆర్ఎస్ అభ్యర్థి పంతం కృష్ణ పై కాంగ్రెస్ అభ్యర్థి జుకంటి సంపత్, 32 ఓట్ల మెజారిటీతో గెలిచారు. 12వ వార్డు: బిఆర్ఎస్ అభ్యర్థి మోర్తాల సునీత పై కాంగ్రెస్ అభ్యర్థి జట్ట నీరజ సిద్దులు, 412 ఓట్ల మెజారిటీతో విజయకేతనం ఎగురవేశారు. ఈ ఫలితాలతో ఆలేరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన ఆధిక్యత సాధించి చైర్మన్ పీఠాన్ని దక్కించుకుంది.

## కౌన్సిలర్లుగా గెలిచిన రాజపేట ఆడపడుచులు.

**రాజాపేట, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**




మున్సిపల్ ఎన్నికల్లో రాజపేట మండలానికి చెందిన ఆడపడుచులు వివిధ పట్టణాల్లో కౌన్సిలర్లుగా గెలిచి సత్తా చాటారు. శుక్రవారం జరిగిన మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఫలితాలు అనంతరం పలువురు వివరాలు చెప్పారు. రాజాపేట మండలం నమిల గ్రామానికి చెందిన గుడికంటి వెన్నెల రాము( ఆరే వెన్నెల ) జనగామ మున్సిపాలిటీలో టిఆర్ఎస్ పార్టీ తరపున 9 వ వార్డు నుండి గెలిచారు. పుట్టగూడెం




గ్రామానికి చెందిన బిట్టు సరోజా హరీష్ యాదగిరిగుట్ట మునిసిపాలిటీ ఎన్నికల్లో ఐదవ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచారు. రాజాపేట కు చెందిన భువనేశ్వరి శివ టిఆర్ఎస్ పార్టీ తరఫున భువనగిరి మున్సిపాలిటీలో ఒకటవ వార్డు నుండి పోటీ చేసి గెలుపొందారు. రాజకీయంగా మహిళలను పోటీలో నిలబెట్టిన ఆ ముగ్గురి భర్తలు ఆదర్శంగా నిలిచారు. రిజర్వేషన్లు అనుకూలించకపోవడంతో మహిళలను పోటీలో నిలబెట్టి తమ శక్తి యుక్తులు వడ్డీ గెలిపించుకోవడంతో రాజాపేట మండలంలోని ఆ మూడు గ్రామాలే కాకుండా మండల ప్రజలు కూడా సంతోషం వ్యక్తం చేశారు సంబరాలు జరుపుకున్నారు పార్టీలకతీతంగా అభినందించారు. ఆ ముగ్గురి మహిళల కుటుంబాల్లో ఎనలేని ఆనందం నెలకొంది. ముగ్గురి మహిళలను పోటీలో నిలబెట్టిన వారి భర్తలను ప్రతి ఒక్కరూ అభినందించి ప్రశంసించారు.



## ఉచిత దంత, కంటి వైద్య శిబిరం

**తుర్కపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**

వీరారెడ్డిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం కరుణ డెంటల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం, ఎంఎస్ రెడ్డి కంటి హాస్పిటల్స్ లైన్స్ క్లబ్ ఆఫ్ మీర్పేట్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల విద్యార్థులకు 140 మంది విద్యార్థులకు దంత, కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తునికి లక్ష్మి రామ్ రెడ్డి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు బండారి సత్యం లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కరుణ డెంటల్ హాస్పిటల్ డాక్టర్ అంబటి సునీత కరుణాసాగర్ ,సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య, ఉప సర్పంచ్ తాటికొండ నరసింహులు యాదవ్, ఉపాధ్యాయులు గీత ,శ్రీనివాస్, జరీనా భాను బేగం, బిక్కం సాహెబ్, కచ్చి గళ్ళ మల్లయ్య, వసంత, సిహెచ్ విజయ్ కుమార్, కంటి ఆస్పత్రి సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

## అంగన్వాడీ కేంద్రానికి కుర్చీల బహుకరణ

**తుర్కపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రానికి అయిదవ వార్డు సభ్యులు ఎరుకల హరీష్ గౌడ్ విద్యార్థులకు కుర్చీలను బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో చిన్నపిల్లలు కింద కూర్చోవడం ఇబ్బందిగా ఉందని గుర్తించి తన సొంత నిధులతో అంగన్వాడీ కేంద్రానికి కుర్చీలను అందజేసినట్టు తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో బ్లాక్ బోర్డును పోగుల ప్రశాంత్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొమ్మాట అనురాధ బాబు, గ్రామస్తులు నాగపురి రమేష్, కొక్కొండ రాము, తోడేటి వెంకటేష్, ఇటుక పల్లి భాస్కర్, గడ్డమీది మధు, అంగన్వాడీ టీచర్లు నారా భాగ్య ,పలుగుల సరిత, అంగన్వాడి పిల్లలు పాల్గొన్నారు




## యాదగిరిగుట్టలో వార్ వన్ సైడ్.....

**• చైర్మన్ పీఠం దక్కించుకున్న కాంగ్రెస్.**

**.. చైర్మన్ గా గుండ్లపల్లి వాణి వైస్ చైర్మన్గా ముకర్ల మల్లేష్ లు.**




**బొమ్మలరామారం( యాదగిరిగుట్ట), ఫిబ్రవరి 13 ప్రభాతవా**

యాదగిరిగుట్ట మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వార్ వన్ సైడ్ అన్నట్లుగా సత్తా చాటుకుంది. మొత్తం 12 వార్డులకు గాను మెజార్టీగా కాంగ్రెస్ పార్టీ తొమ్మిది సీట్లను ( పదవ వార్డు కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవం,














12వ వార్డు సిపిఐ అభ్యర్థి గెలుపు ) గెలుచుకుంది. ప్రభుత్వ పథకాలు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సమయస్ఫూర్తి చక్రం తిప్పిన విధానంతో కాంగ్రెస్ పార్టీ చైర్మన్ పదవి దక్కించుకోనుంది. ముందుగానే ప్రకటించిన విధంగా 10వ వార్డు ఏకగ్రీవంగా ఎన్నికైన గుండ్లపల్లి వాణి భరత్ ను చైర్మన్ గా, 11వ వార్డు నుండి ఎన్నికైన ముక్కెర్ల మల్లేష్ ను వైస్ చైర్మన్ గా ఈనెల 16వ తేదీన లాంచనంగా ఎన్నుకోనున్నారు. మొత్తం 12 వార్డులకు గాను పదవ వార్డు ఏకగ్రీవం కాగా కాంగ్రెస్ పార్టీ కి చెందిన గుండ్లపల్లి వాణి ఎన్నికయ్యారు. మిగిలిన 11 వార్డులకు ఎన్నికలు జరగగా 38 మంది పోటీలో ఉండగా ఏడు కాంగ్రెస్ పార్టీ, రెండు బీజేపీ పార్టీ, ఒకటి టిఆర్ఎస్, మరొకటి కాంగ్రెస్ పార్టీతో పొత్తు ఉన్న సిపిఐ పార్టీ అభ్యర్థులు గెలుపొందారు. దీంతో కాంగ్రెస్ 9 బిజెపి 2 టిఆర్ఎస్ ఒకటి సీట్లు దక్కించుకున్నారు. కాగా మూడు స్థానాలు పోటీ చేసిన జనసేన పార్టీ డిపాజిట్ దక్కించుకోలేకపోయింది. ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు కూడా డిపాజిట్ దక్కించుకోలేదు. దీంతో యాదగిరిగుట్ట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకుంటూ బాణాసంచా కాలుస్తూ మిఠాయిలు పంపిణీ చేసుకుంటున్నారు.

## ముగిసిన కుష్టు వ్యాధి నివారణ పక్షోత్సవాలు

**రాజాపేట, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :**

కుర్రారం గ్రామంలో పాఠశాలలో కుష్టు నివారణ పరోత్సవాల ముగింపు కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. అంతర్జాతీయ కుష్టు నివారణ దినోత్సవ కార్యక్రమాలను హెచ్. ఈ. ఓ. బీకు నాయక్ విద్యార్థులకు గ్రామస్తులకు కుష్టు వ్యాధి పట్ల అవగాహన కల్పించారు. సామూహిక ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు విజయలక్ష్మి, ఎం ఎల్ హెచ్ పి చైతన్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఏఎన్ఎం మాధవి ఆశలు పాల్గొన్నారు. టీవీ క్యాంపు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. పరీక్షల నిర్వహించారు. టీబీ క్యాంపు నిర్వహణ సూపర్వైజర్ జ్యోతి ల్యాబ్ టెక్నీషియన్ నటేష్ పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచి బొడ్డు భాస్కర్, ఉపసర్పంచి రావి కొండల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# కారుకు బ్రేకులు వేయలేని కాంగ్రెస్

### చైర్మన్ పీఠం కైవసం చేసుకున్న టిఆర్ఎస్

### .తిరుమలగిరి మున్సిపాలిటీ రెండవసారి బిఆర్ఎస్ విజయం

**.తిరుమలగిరి ఫిబ్రవరి 13 ప్రభాతవార్త.**



తిరుమలగిరి మున్సిపాలిటీలో రెండవ సాధారణ ఎన్నికల ఫలితాల్లో కారు జోరుగా దూసుకుపోయింది. తిరుమలగిరి మున్సిపాలిటీ ప్రజలు కాంగ్రెస్ కు దిమ్మతిరిగే సమాధానం చెప్పారు. అధికారంలో ఉన్న సరే ప్రతి పక్ష బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు ఆకర్షితులు అయ్యారు. మున్సిపాలిటీ లో మొత్తం 15 వార్డులు ఉండగా అందులో బిఆర్ఎస్ పార్టీ 10,కాంగ్రెస్ 5 స్థానాలు గెలిచేయి. 10 వార్డుల స్థానాలు బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులు గెలవడంతో తిరుమలగిరి మున్సిపాలిటీ చైర్మన్ పీఠం బి ఆర్ ఎస్ పార్టీ కైవసం చేసుకుంది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ రచించిన వ్యూహాలు ఫలించకపోవడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిరుత్సాహంతో ఉన్నారు. బి ఆర్ ఎస్ అభ్యర్థులు 1వార్డు పనికెర లక్ష్మి యాదగిరి(76మెజారిటీ), 2వ వార్డు జక్కుల రమేష్ (74 మెజారిటీ), 3వ వార్డు కారుపోతుల సోమలక్ష్మి నరేష్(88 మెజారిటీ), 4వ వార్డు బత్తుల శకుంతల(98 మెజారిటీ), 10 వ వార్డు భూక్యా యాకుబ్ నాయక్(2 మెజారిటీ), 11వ వార్డు ఎల్సొజు గోవిందమ్మ రవీందర్(321 మెజారిటీ), 12వవార్డు కందుకూరి గీత బాబు(150 మెజారిటీ), 13వవార్డు సంకెపల్లి జ్యోతినరోత్తమ్ రెడ్డి(67 మెజారిటీ), 14వవార్డు సంకెపల్లి రఘునందన్ రెడ్డి(128 మెజారిటీ), 15వవార్డు పత్తేపురం త్రిషుల్(215 మెజారిటీ), కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు 5వ వార్డు తిరుమని యాదగిరి(83 మెజారిటీ), 6వ వార్డు కేసీడి కవిత వెంకట్ రెడ్డి(89 మెజారిటీ), 7వ వార్డు బత్తుల శ్రీనివాస్(78 మెజారిటీ), 8వ వార్డు చిలుక వెన్నెల అంజి(173 మెజారిటీ), 9వవార్డు కన్నెబోయిన మల్లయ్య(123 మెజారిటీ), లు గెలుపొందారు. గెలుపొందిన బి ఆర్ ఎస్ అభ్యర్థులను బి ఆర్ ఎస్ అధిష్టానం క్యాంపు కు తరలించారు. మొత్తంగా తిరుమలగిరి మున్సిపాలిటీ పిఠం బి ఆర్ ఎస్ పార్టీ కైవసం చేసుకోవడంతో బి ఆర్ ఎస్ శ్రేణులు ఆనందంతో మునిగిపోయారు. కాంగ్రెస్ పార్టీ నుండి చైర్మన్ అభ్యర్థిగా ప్రకటించిన అభ్యర్థి ఓడిపోవడం కాంగ్రెస్ పార్టీకి ఇది పెద్ద దెబ్బగా భావించవచ్చు ఏది ఏమైనా కాంగ్రెస్ వ్యూహం ఏ మాత్రం పని చేయలేదని ప్రజల్లో చర్చించుకుంటున్నారు అధికారంలో ఉండి చైర్మన్ సీటు కోల్పోవడం ఇది కాంగ్రెస్ ఎదురుదెబ్బ కార్యకర్తలతో సమయం లేకపోవడమే ఈ ఓటమికి కారణాలుగా చెప్పుకోవచ్చు.తిరుమలగిరి మున్సిపాలిటీలో మహిళలే అగ్రస్థానం.తిరుమలగిరి మున్సిపాలిటీలో 15 వార్డులకు గాను 8 వార్డులో మహిళా వార్డు కౌన్సిలర్లు గెలిచి అగ్రస్థానం నిలిచారు పురుషులు ఏడుగురు మాత్రమే ఉన్నారు.

# నాభిశిల-పోతురాజు సంప్రోక్షణ మహోత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

**జాజిరెడ్డిగూడెం ఫిబ్రవరి 13 (ప్రభాత వార్త):**



జాజిరెడ్డిగూడెం గ్రామంలో నాభిశిల (బొడ్రాయి)-పోతురాజు సంప్రోక్షణ మహోత్సవ ఆహ్వాన కరపత్రిక ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పురోహితులు మోత్కూరు వెంకట ప్రవీణ్ శర్మ, సర్పంచ్ బింగి కృష్ణమూర్తి, ఉప సర్పంచ్ కమటం స్వర్ణలత రాజు, వార్డు సభ్యులు తాడూరు నర్సమ్మ, అయ్యన్న నిమ్మల మహేశ్వరి, సందీప్, ఎల్మకంటి యాదగిరి, మానస, చింతల దీపికా, సురేష్, కీర్తి, విజయ, వెంకటేశ్వర్లు, మండల ప్రవీణ్, సంధ్య, వల్లాల ఖాజా, స్వప్న, గోళ్ళ వేణు, అరుణ, బొల్లం సైదులు, మాధవి, నోముల స్వాతి, నరేష్, నర్సింగ శ్రీనివాస్, సిగ నసీర్, నర్సింగ కృష్ణమూర్తి, కోమిరెల్లి, సత్తయ్య, అనిల్, సందీప్‌తో పాటు గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు,కెఆర్డబ్ల్యూఏ సభ్యులు పాల్గొన్నారు.ఫిబ్రవరి 22, 2026 ఆదివారం గణపతి పూజతో మహోత్సవాలు ప్రారంభం కానున్నాయి. అనంతరం బొడ్రాయి మరియు పోతరాజు దేవతలకు ఆడపడుచులు నీళ్లు అర్పించే సంప్రదాయ కార్యక్రమం జరుగుతుంది. ఫిబ్రవరి 23 సోమవారం రోజున గ్రామ పండుగ ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని నిర్వాహకులు తెలిపారు.

# పర్మినెంట్ గ్రామ కార్యదర్శిని నియమించాలి

**మోతె, ఫిబ్రవరి 13 ప్రభాత వార్త..**



. మోతె గ్రామానికి పర్మినెంట్ గ్రామ కార్యదర్శిని నియమించాలని కోరుతూ గ్రామ ప్రజా ప్రతినిధులుఎంపీడీవో ఆంజనేయులుకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దోసపాటి అనురాధ, ఉప సర్పంచ్ బొక్క ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రజలకు గ్రామ కార్యదర్శి నిరంతరం అందుబాటులో ఉండడం అత్యవసరమని తెలిపారు. ప్రస్తుతం ఇన్‌చార్జి కార్యదర్శితో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పూర్తి స్థాయిలో విధులు నిర్వర్తించే పర్మినెంట్ గ్రామ కార్యదర్శిని నియమించి గ్రామ పరిపాలనలో ఆటంకాలు లేకుండా చూడాలని ఎంపీడీవోను కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు వీరబాబు, తరుణ్, నవీన్, రమేష్, యశోద, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహ శంకుస్థాపన

**మోతె, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**



మండల కేంద్రంలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహ శంకుస్థాపన కార్యక్రమాన్ని పల్లెల పరివర్తన సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ దోసపాటి అనురాధ, ఉపసర్పంచ్ బొక్క ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ మహాత్మా పూలే గొప్ప సామాజిక సంస్కర్త, చరిత్రకారుడని పేర్కొన్నారు. ఆయన చరిత్రను ప్రతి ఒక్కరికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో సమానత్వం కోసం పూలే చేసిన సేవలను కొనియాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ఆయన జీవితం భావితరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.కార్యక్రమంలో పల్లెల పరివర్తన సొసైటీ చైర్మన్ లక్ష్మణ్, వార్డు సభ్యులు వీరబాబు, తరుణ్, నవీన్, యశోద, మాధవి, భద్రమ్మ, రమేష్, కమిటీ సభ్యులు ఎల్.ఎన్.రాజు, రాము తదితరులు పాల్గొన్నారు

# సూర్యాపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ ఘనవిజయం

**సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**

:శుక్రవారం, జిల్లా కేంద్రంలోని జరిగిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలలో జిల్లా కేంద్రంలోని మొత్తం 48, వార్డులకు గాను అధికార కాంగ్రెస్ పార్టీ 31 వార్డులు గెలిచి చైర్మన్ పీఠం కాంగ్రెస్ కైవాసం చేసుకుంది బి ఆర్ఎస్ పార్టీ 11 సీట్లకే పరిమితం అయింది. బిజెపి 1, ఒక స్థానం కైవాసం చేసుకుంది స్వతంత్ర అభ్యర్థులు 5, స్థానాలను గెలిచారు కాంగ్రెస్ నాయకులు బాణాసంచాలతో విజయోత్సవాలు జరుపుకున్నారు






# వేర్వేరు పార్టీల నుంచి తల్లీకొడుకుల విజయం

**తిరుమలగిరి ఫిబ్రవరి 13. ప్రభాతవార్త.**



తిరుమలగిరి మున్సిపాలిటీలో ఒకేకుటుంబానికి చెందిన నాలుగో వార్డ్ నుండి బత్తుల శకుంతల బిఆర్ఎస్ పార్టీ నుండి ఏడో వాడు నుండి బత్తుల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నుండి తల్లికొడుకు వేర్వేరు రాజకీయ పార్టీల నుంచి పోటీ చేసి కౌన్సిలర్లుగా పోటీచేసి విజయం సాధించారు. తల్లి కొడుకులు పోటీచేసి గెలుపొందడంతో మున్సిపాలిటీలో ఆసక్తికరంగా మారింది తల్లికి మున్సిపాలిటీలో ఎన్నికలలో పూడించడం మొదటి అనుభవం కొడుకుకు మాత్రం గతంలో ఇది గ్రామపంచాయతీలో వార్డ్ మెంబర్ ఉప సర్పంచ్ గా పని చేశారు అనంతరం మున్సిపాలిటీగా ఏర్పడిన తర్వాత కౌన్సిలర్ అప్పట్లో డిఆర్ఎస్ పార్టీ నుండి పోటీచేసి గెలుపొందారు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ నుండి విజయం సాధించారు.

# శివరాత్రి ముస్తాబు అవుతున్న శ్రీ ఉమా మహేశ్వర స్వామి ఆలయం



**జాజిరెడ్డిగూడెం ఫిబ్రవరి 13(ప్రభాత వార్త)**

:అర్వపల్లి గుట్ట సమీపంలోని కొండపై వెలిసిన స్వయంభూ శివలింగం వద్ద ఈ సంవత్సరం మహా శివరాత్రి వేడుకలు వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆలయ పరిసరాలు శివతత్వంతో మార్మోగుతూ, ఆదివారం బ్రహ్మముహూర్తం నుంచే భక్తులు భారీ సంఖ్యలో విచ్చేసి పూజలు, అభిషేకాలు చేసేందుకు సిద్ధమవుతున్నారు. శివనామస్మరణలతో ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణంలో తేలియాడుతోంది. అర్వపల్లి గ్రామంలో ఒకవైపు లక్ష్మీనరసింహ స్వామి, మరోవైపు గుట్ట సమీపంలో ఖాజా నసీరుద్దీన్ బాబా దర్గా ఉండటం వలన ఇక్కడ మతసామరస్యానికి ప్రతీకగా భావిస్తారు. ఈ క్షేత్రాన్ని దర్శించుకుంటే పుణ్యం జరుగుతుందన్నది భక్తుల ప్రగాఢ నమ్మకం.యాదవ కులస్తులైన పులిచర్ల వంశస్తులు ధర్మకర్తలుగా ప్రతి సంవత్సరం స్వామి వారి కళ్యాణాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. ఈసారి కూడా పరిసర ప్రాంతాల నుంచి భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో ధర్మకర్తలు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. ఆలయం పక్కన ఉన్న హనుమాన్ ఆలయం, నాగులమ్మ గుడి వద్ద కూడా ప్రత్యేక పూజలు చేస్తే పుణ్యం కలుగుతుందని భక్తులు విశ్వసిస్తారు .శివరాత్రి వేడుకలతో అర్వపల్లి ప్రాంతం పుణ్యక్షేత్రంలా సందడి చేయనుంది.

## ముస్తాబైన మహాదేవపురం అక్కన్న మాదన్న ఆలయాలు

**బీబీనగర్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:**

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం మహాదేవపురం గ్రామంలో గల అతి ప్రాచీన దేవాలయాలైన అక్కన్న మాదన్నలచే నిర్మించబడిన రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి, ఉమామహేశ్వర ఆలయాలు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నిర్వహించే వార్షిక బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు సర్పంచ్ దండెం అనిత ప్రభాకర్, ఈవో రుద్ర వెంకటేశం లు తెలిపారు.ఆలయ స్థల మహత్యం..హైదరాబాదు నగరానికి అతి సమీపంలో వరంగల్ హైవే నుండి మూడు కిలోమీటర్ లోపు గల మహాదేవపురం గ్రామంలో గోల్కొండ నవాబు తానిషా ఆస్థానంలో ఉన్న మంత్రులు అక్కన్న మాదన్నలు హైదరాబాదు నుండి వరంగల్ వెళుతూ ఈ ప్రాంతంలో తరచూ విడిది చేసిన చేసేవారు. ఒకరోజు రాత్రి శ్రీకృష్ణుడు వారి ఇరువురికి స్వప్నంలో పరిసర ప్రాంతాల్లో తాము కొలువై ఉన్నామని తమకు ఆలయాలను నిర్మించాలని ఆదేశించారు. సువిశాలమైన ప్రదేశంలో పెద్ద



ఎత్తున ఆలయాలను నిర్మించారు. మొదటి ఆలయంలో రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి, రెండవ ఆలయంలో మహాదేవుడు శివుడు, మూడవ ఆలయంలో పార్వతి అమ్మవారి విగ్రహాలను ప్రతిష్టించారు. ఆలయ నిర్మాణ సమయంలో రామదాసు బందీ కావడంతో ఆలయాలు కొంత మేర అసంతృప్తిగా మిగిలిపోయాయి. దక్షి ణాది రాష్ట్రాల్లో శ్రీకృష్ణ ఆలయాలు అరుదు. అందులో విష్ణు స్వరూపంలో నాలుగు చేతులతో ఆరు అడుగుల శ్రీ వేణుగోపాల స్వామి ఎక్కడ లేడని ఇక్కడ ఉన్న స్వామివారిని సంతాన వేణుగోపాల స్వామిగా పిలుస్తారని, ఇక్కడ స్థలపురాణం

## వేసవి కాలంలో త్రాగునీటి సమస్య కలగకుండా చూడాలి

**బీబీనగర్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:**

వేసవి కాలంలో ఎలాంటి త్రాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని జడ్పీ సీఈవో శోభారాణి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎఫ్ ఎఫ్ సి పనులపై, వేసవికాలం వార్షిక ప్రణాళిక పై రివ్యూ మీటింగ్ నిర్వహించారు. అనంతరం మండలంలోని పడమటి సోమారం గ్రామంలో స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతరలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో



నిర్వహించిన క్యాంప్ నిర్వహణ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై. శ్రీనివాస్ రెడ్డి, సూపరెంటెంట్ హరి శివకుమార్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా తీర్పును శిరసా వహిస్తాం

### మాజీ ఎమ్మెల్యే నోముల భగత్

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 13:**



హాలియా, నందికొండ మున్సిపాలిటీలో ప్రజలు ఇచ్చిన తీర ్పును శిరసా వహిస్తామని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీకి ఓటు వేసిన ప్రజలకు, శ్రమించిన కార్య కర్తలకు ధన్యవాదాలు తెలిపారు. మున్సిపాలిటీలో ఉన్న సమస్యలపై అభివృద్ధి పనులపై నిరంతరం మీ గొంతుకై బిఆర్ఎస్ పార్టీ పక్షాన పోరాడుతామన్నారు.

## ఘనంగా వీడ్కోలు పార్టీ నిడమనూరు

**ప్రబాత వార్త ఫిబ్రవరి 13**



మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో శుక్రవారం ప్రథమ సంవత్సర విద్యార్థులు ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు పార్టీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి నృత్యాలతో అలరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ బూరుగు నిర్మల విద్యార్థులఉద్దేశించి మాట్లాడుతూ బాగా చదువుకోవాలని పాఠశాలకు మంచి పేరు తేవాలని తల్లిదండ్రులకు పేరుప్రఖ్యాతులు సంపాదించాలని ఆమె అన్నారు.అనంతరం గ్రామ సర్పంచ్ సంధ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆటపాటల్లో కాకుండా చదువులో కూడా ముందుండాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో నిడమనూర్ సర్పంచ్ శేషరాజు సంధ్య శ్రీనివాస్, పంతులు తుకారాం సంధ్య, ఉపాధ్యాయులు షాహిన్, సంధ్య, చంద్రకళ, పద్మావతి, క్రాంతి విద్యార్థులు తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

## ఘనంగా స్వరిపాలన దినోత్సవ వేడుకలు

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 13:**

అనుముల మండలం కొత్తపల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఘనంగా స్వరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కొందరు విద్యార్థులు ఉపాధ్యాయులుగా చక్కటి బోధన చేయగా మరికొందరు అధికారులు గా పర్యవేక్షణ చేసారు. పాఠశాల అంతా చిట్టి పొట్టి పంతుళ్లు, చిన్నారి పంతులమ్మలతో కొత్త కళ సంతరించుకుని కోలాహాలంగా మారింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు లోక్యానాథ్ మాట్లాడుతూ విద్యార్థులకు స్వరిపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఇట్టి కార్యక్రమం లో ఉపాధ్యాయులు దివ్యలక్ష్మి ౖ, ఓ.సరిత, కృష్ణవేణి, అండాలు, విద్యార్థులు , విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## పోచంపల్లి మున్సిపాలిటీ విజేతలు

**భూదాన్ పోచంపల్లి,ఫిబ్రవరి13, ప్రభాతవార్త:**









పోచంపల్లి మున్సిపాలిటీలో విజేతలుగా గెలుపొందిన అభ్యర్థులు మొదటి వార్డు శ్రీరామ్ మంజుల (బీజేపీ)రెండవ వార్డు కొండమడుగు ఎల్ల స్వామి (కాంగ్రెస్) మూడవ వార్డు రావుల జంగయ్య (కాంగ్రెస్) నాలుగో వార్డ్ పెద్దల చక్రపాణి (బిఆర్ఎస్) ఐదవ వార్డు బత్క లింగస్వామి (బిఆర్ఎస్) ఆరవ వార్డు కర్నాటి వరలక్ష్మి ౖ(బిఆర్ఎస్) ఏడవ వార్డు రాపోలు కావ్య వేణు(బిఆర్ఎస్) దేవరాయ కుమార్(కాంగ్రెస్) తొమ్మిదవ వార్డు జినుకల లావణ్య యాదగిరి(స్వతంత్ర) పదో వార్డు కొయ్యడ రజిని శ్రీనివాస్ గౌడ్ (కాంగ్రెస్)పదకొండవ వార్డు కుడికాల అఖిలా బలరాం (బిఆర్ఎస్) 12వ వార్డు వెంకటేశ్వర్లు (కాంగ్రెస్) 13వ సూరపల్లి రాధిక రమేష్ (కాంగ్రెస్) మున్సిపల్ లో గెలుపొందడం జరిగింది.




## కన్నుల పండువగా శ్రీ లింగ బసవేశ్వర స్వామి అగ్నిగుండాలు

**బీబీనగర్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:**

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం పరిధిలోని పడమటి సోమారం గ్రామంలో గల శ్రీ లింగ బసవేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా గురువారం రాత్రి శ్రీ లింగ బసవేశ్వర స్వామి అగ్నిగుండాల కార్యక్రమం అశేష భక్తుల నడుమ కన్నుల పండుగగా జరిగింది.ఝుర్పుల రాం సింగ్, పుణ్యాసింగ్, యలమంచి రాజశేఖర్ శర్మ లు అగ్నిగుండాల కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం తెల్లవారుజామున స్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా గ్రామంలోని పురవీధుల గుండా అత్యంత వైభవ వేదంగా కొనసాగింది. రాత్రి సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారుల నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సంది గారి బస్వయ్య, ఈవో నరేందర్ రెడ్డి, ధర్మకర్తలు ఆలేటి బలరాం, నడికుడి వెంకటేశ్, ఆల్వా గొపాల్ రెడ్డి, సుజాత, వంటల శ్రీశైలం, మాజీ ఎంపీటీసీ బొమ్మగోని బసవయ్య, ఆలయ మాజీ చైర్మన్లు యర్రబోతు శ్రీనివాస్ రావు, ఆల్వ వీరరెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆల్వ రామకృష్ణారెడ్డి, నాయకులు ఆలేటి రామ్ కొండల్, కుంభం సుభాష్ గౌడ్, ఎలిమినేటి కిషోర్ రెడ్డి, సందిగారి చందు తదితరులు పాల్గొన్నారు.

## లింగ బసవేశ్వర స్వామి ఆలయంలో ఎంపీ, ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**బీబీనగర్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:**



యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల పరిధిలోని పడమటి సోమారం గ్రామంలోని శ్రీ లింగ బసవేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల భాగంగా శ్రీ లిగబసవేశ్వర స్వామి ఆలయంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి వేరువేరుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ అధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,పంజాల రామంజనేయులు గౌడ్,పొట్టోల్ల శ్యామ్ గౌడ్,బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్,మండల పార్టీ అద్యక్షులు సురకంటి సత్తి రెడ్డి, పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, మహాదేవపురం సర్పంచ్ దండం అనిత ప్రభాకర్, కొండమడుగు ఉపసర్పంచ్ అరిగే శ్రీధర్ ముదిరాజ్, మాజీ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి, కాసుల అంజనేయులు గౌడ్,కొండల్,పంజాల శ్రీకాంత్ గౌడ్, వాసుదేవ రెడ్డి, రాజెందర్ నాయక్,కాసుల మహెష్ గౌడ్,సోమ ముత్యాలు, పింగల్ అన్న సేవాదల్ గౌరవ అద్యక్షులు కాసుల రఘునందన్ గౌడు,తుమ్మల నరసింహ్మా రెడ్డి, సామల ప్రవీణ్ రెడ్డి, సొమ శివ కుమర్, ఓవల్దస్ మహేష్, యూత్ కాంగ్రెస్ టౌన్ అద్యక్షులు ఉప్పలంచి శ్రీకాంత్,పంజాల సాధనంద్ గౌడ్,అకుల భరత్,ఊటుకూరి నాని తదితరులు పాల్గోన్నారు

## శివ భక్తులకు అన్నదానం.

**. ఆత్మకూర్ యం ఫిబ్రవరి 13 ప్రభాతవార్త.**

ఆత్మకూర్యం మండల కేంద్రంలో శివదీక్ష చేసిన శివ మాల వేసి తీర్థ యాత్రలకు బయలుదేరిన భక్తులకు పోతగాని పద్మ రాములు గౌడ్ కుమారుడు సాయినాథ్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా అన్న ప్రసాదం బిక్ష ఏర్పాటు చేశారు శివుడు అందరికీ అష్ట ఐశ్వర్యాలు కలిగించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో శివ భక్తులు సుడి నర్సి రెడ్డి శ్రీశైలం సాయి రెడ్డి భాగ్యలక్ష్మి ౖ శ్యాము సంతు విజయ్ ఉపేందర్ వెంకటేష్ యాదగిరి ప్రసాద్ పురుషోత్తం వనం రాజు తదితరులు పాల్గొన్నారు

## రాజపేటలో నగర సంకీర్తన

**రాజాపేట, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:**

రాజాపేట మండలంలో ఏకాదశి పర్వదినం సందర్భంగా మర్కుకుక్ శ్రీ భావానంద స్వామి వారి ఆశీస్సులతో శుక్రవారం నగర సంకీర్తన జరిగింది. అదరాసు పల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పర్యవేక్షణలో రాజపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు నగర సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులతో పాటు జై శ్రీమన్నారాయణ భక్త బృందం పాల్గొన్నారు. హరే రామ నామ జపం చేస్తూ రాజపేట పట్టణ ప్రధాన వీధుల గుండా పలు ఆలయాల సందర్శన చేస్తూ భక్తిశ్రద్ధలతో కార్యక్రమం నిర్వహించారు. అనంతరం శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో దీపారాధన మంగళహారతి, నారికేల సమర్పణ, తీర్థ ప్రసాద వినియోగం జరిగింది. ఈ కార్యక్రమంలో నంగునూరు రాజు, బిర్రు శ్రీనివాసులు, నాళ్ళ శేఖర్, కూనూరు బిక్షపతి, ఉప్పల రమేష్, నంగునూరు జగదాంబ, బోగ లత, పరమేశ్వరి, పుష్పలత, చామకూర అరుణ తదితరులున్నారు. మండలంలోని రఘునాథపురం, కాల్వపల్లి, చల్లూరు, రేణిగుంట గ్రామాలలో నగర సంకీర్తన సాగింది. ఆధ్యాత్మిక భావం పెంపొందించేందుకు, గ్రామ సంక్షేమం కోసం నగర సంకీర్తన నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ....



**రాజాపేట ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**

విద్యార్థు భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే గురుతరమైన బాధ్యత గురువులపైననే ఉన్నదని నెమిల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నమిల భరత్‌కుమార్ అన్నారు. శుక్రవారం నమిల మండల ప్రాథమిక పాఠశాల స్వయంపరిపాలన దినోత్సవంలో భరత్‌కుమార్ మాట్లాడుతూ అక్షరాలు దిద్దించి విదార్థుల జీవితాలను మలుపు తిప్పే శక్తి ఒక్క ఉపాధ్యాయునికే ఉందన్నారు. ప్రశ్నలు అడిగి ప్రపంచాన్ని పరిచయం చేసేవాడే, విజ్ఞాన అక్షర సమాజానికి దిక్సూచి ఉపాధ్యాయులేనన్నారు. ఈ సందర్భంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకల వివరాలు చెప్పారు. కలెక్టర్ గా కొలిపాక తనూజ, డి. ఈ. ఓ గా బి. చక్రవర్ధన, ఎంఈవోగా జె.సాత్విక్, ప్రధానోపాధ్యాయురాలిగా యశ్విత, ఎండీవోగా ఎన్. హరిక, తహసిల్దార్ గా లక్ష్మీప్రియ, పి. ఈ. టి. గా మేఘవర్షిత, డాక్టర్‌గా పూజ అధికారులుగా ఇంజ హర్షవర్ధన్, దీక్షిత, ప్రవళిక, ప్రయాంక వర్షిణి, పరమేశ్వరి, ధనలక్ష్మిలు తెలుగు, ఇంగ్లీష్, గణితం. సైన్సు ఉపాధ్యాయులుగా భవశ్రీ, తేజస్విని,, ప్రసాద్, చారీలు 4 వ తరగతి ఉద్యోగులుగా వ్యవహరించారని వివరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. చక్కగా బోధించిన విద్యార్థులకు బహుమతులు పంపిణి చేసి అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయులుగా కె.మమత, ఎం భార్గవి లు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించి అక్షరోపన్యాసం చేసి విద్యార్థులు భావిజీవితాల్లో అద్భుతమైన ఫలితాలు సాధించాలని పిలుపునిచ్చారు. వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

## వేసవిలో నీటి ఎద్దడి తీవ్రతకు ముందస్తు చర్యలు

## ....సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి

**చింతపల్లి, ఫిబ్రవరి13, ప్రభాతవార్త:**



తీదేడు గ్రామంలో నీటి ఎద్దడి నివారణకు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి చర్యలు చేపట్టారు. గ్రామంలోని బోర్ మోటార్లను మరమత్తులు చేయించడం జరిగిందన్నారు. నీటి కొరత రాకుండా అన్ని చర్యలు తీసుకుంటామని ఆమె భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప్ప సర్పంచ్ ఇడబోయిన వెంకటయ్య మాజి ఉపసర్పంచ్ ధరణిపతి రమణరావు, ఉలుపాల శేఖర్‌రెడ్డి, వార్డు సభ్యులు బొడ్డు పార్వతమ్మ యాదగిరి, మాదగోని కృష్ణ గౌడ్, గంటెల అలివేలు సోమయ్య, దాసరి కళమ్మ ముత్తయ్య, రెడ్డి పద్మ పరమేష్, మర్ల యాదగిరి, శివర్ల పర్వతాలు గ్రామస్తులు సిమర్ల శ్రీను యాదవ్, మొరుపోజు లక్ష్మి మ్రపతి, జూలురు శ్రీధర్, కలగోని మల్లయ్య, సందె శ్రీశైలం, మల్టిపర్పస్ వర్కర్స్ ఐతమోని భరత్, రాశిక మల్లయ్య, సందె ఎల్లయ్య, సందె లక్ష్మయ్య తదితరులున్నారు.

## స్వామి వివేకానంద బుర్రకథ పుస్తకావిష్కరణ

**ఆలేరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:**

శ్రీ రామకృష్ణ విద్యాలయం ప్రధానాచార్య, తెలంగాణ బుర్రకథ కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు అయిన బండిరాజుల శంకర్ రచించిన ఖిస్వామి వివేకానంద బుర్రకథఖి పుస్తకావిష్కరణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆవిష్కరించారు. గురువారం సాయంత్రం హైదరాబాద్ రవీంద్రభారతిలో తెలంగాణ బుర్రకథ కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారు డా. కె.వి. రమణాచారి 74వ జన్మదిన వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ తెలంగాణ జానపద కళలను కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందని అన్నారు. కళల పట్ల, కళాకారుల పట్ల డా. కె.వి. రమణాచారి సేవలు ప్రశంసనీయమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులుమ డా. ఏనుగు నరసింహారెడ్డి, ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు డా. కసిరెడ్డి వెంకట రెడ్డి మాట్లాడుతూ సమాజంలో చైతన్యం తీసుకురావడంలో బుర్రకథ ప్రముఖపాత్ర పోషించిందని అన్నారు ఈ. కార్యక్రమంలో సంఘం కార్యదర్శి సాలం కృష్ణయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు డా. పోరెడ్డి రంగయ్య, కళాకారులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వీర సోమేశ్వర స్వామి ద్వితీయ వార్షికోత్సవం

**రాజాపేట ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**

భక్తి మార్గం అనుసరించడం ద్వారానే మానవునికి ముక్తి సాకారం అవుతుందని, "కాయకమే కైలాసం" అనే బసవేశ్వరుని హితబోధను అనుసరించాలని హైకోర్టు న్యాయవాది పగడాల సంహిత పేర్కొన్నారు. శుక్రవారం బేగంపేట గ్రామం రాజాపేట మండలంలో 470 సంవత్సరాల పురాతన చరిత్ర కలిగిన శ్రీ వీర సోమేశ్వర స్వామి దేవాలయ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా ఆమె హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ పారిశ్రామికవేత్త కోటి బాలరాజు మాట్లాడుతూ ముఖ్యంగా మానవుడు భక్తి మార్గంతో పాటు నిష్కామ కర్మలు చేసినప్పుడే భగవంతుడు సంతోషిస్తాడని ఆయన అన్నారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రాంగణంలో గణపతి హోమము, నవగ్రహ పూజ, రుద్రహోమము, శిఖర పూజను ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా ద్వితీయ వార్షికోత్సవం పురస్కరించుకొని భక్తులకు అన్నప్రసాద్ వితరణ చేశారు. కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు మరియు పగడాల వంశస్థులు పగడాల హరినాథ్, శ్రీశైలం, శివప్రసాద్, సందీప్, శశాంక్ శివశంకర్, కోటి బాలరాజ్, రాకేష్ గురుస్వామి, బేగంపేట్ జిపిఓ ఉమా, మాజీ ఎంపీటీసీ భోగ హరినాథ్, నరేందర్ రెడ్డి, ఇంద్రారెడ్డి, అచ్చుతానంద రెడ్డి, మంత్రాల సుమన్, తోట శశి గౌడ్ , చిగుళ్ల లింగం, ముల హరినాథ్, గణేష్ ఆలయ పూజారులు విష్ణు, ఏలే విట్టల్ తో పాటు గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు, ఈ సందర్భంగా హరే రామ హరే కృష్ణ భక్తబృందం చెడిదీపు సత్యనారాయణ ఆధ్వర్యంలో భజన కార్యక్రమం వీనుల విందుగా సాగింది.

## అనురాగ్ లో తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరం

**అనంతగిరి ఫిబ్రవరి 13 ప్రభాత వార్త:**

మండల కేంద్రంలోని అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో తల సేమియా బాధితులకు ఉచిత రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. నిఖిల్ సెల్ సొసైటీ నోవా బ్లడ్ బ్యాంక్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో సుమారు143 మంది విద్యార్థులు రక్తాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా సొసైటీ ప్రతినిధి డా. ఆదిల్ ఖాన్ మాట్లాడుతూ సేకరించిన రక్త



నమూనాలను తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు అందివ్వడం జరుగుతుందని అన్నారు. రక్తదాన శిబిరంలో చురుకుగా పాల్గొని రక్తాన్ని అందించినవిద్యార్థిని విద్యార్థులను ఆయన అభినందించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ సురేష్ కుమార్ మాట్లాడుతూ తమ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ప్రోగ్రాం ఇన్చార్జి వెంకటేశ్వరరావు నేతృత్వంలో ఇలాంటి సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించడం, అందులో విద్యార్థులు చురుకుగా పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇదే విధంగా ప్రతి ఒక్కరు ఇలాంటి సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రతినిధులు జైపాల్ రెడ్డి, పాండురంగా ప్రసాద్, భూపతి రావు, వివిధ విభాగాల అధిపతులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆంగ్ల భాష దినోత్సవం

**తుర్కపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కవయిత్రి, స్వతంత్ర సమరయోధురాలు సరోజినీ నాయుడు జయంతి ని ఆంగ్ల భాష దినోత్సవం గా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు రాంపల్లి శ్రీనివాస్ ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆంగ్ల భాషలో మంచి ప్రావీణ్యం సంపాదిస్తే భవిష్యత్తులో మంచి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల ఉపాధ్యాయుడు పలుగుల సతీష్, కుమార్ భూక్య గోవింద్, ఉపాధ్యాయులు పెద్ది బిక్షమయ్య, దూదిపాల జ్యోతి, విశ్వేశ్వరరావు, మాధురి, సుజాత, హరిత, మధుకర్, అంబాజీ, వెంకటలక్ష్మి ,చంద్రమోళి, అనూష, విద్యార్థులు పాల్గొన్నారు

వీరారెడ్డిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఆంగ్లభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్వతంత్ర సమరయోధురాలు సరోజినీ నాయుడు జయంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు బండారి సత్యం, ఉపాధ్యాయులు గీతా, శ్రీనివాస్, జరీనా భాను బేగం, బిక్కం సాహెబ్ ,కచ్చిగళ్ళ మల్లయ్య, వసంత విజయ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు

## చల్లూరు శివాలయ ఉత్సవాలు



**రాజాపేట, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**

చల్లూరు గ్రామంలోని అతి పురాతన, కోరిన కోర్కెలు తీర్చే శ్రీశ్రీశ్రీ శివ శంకర పార్వతీ దేవాలయ 18వ వార్షికోత్సవ వేడుకలు, శివరాత్రి ఉత్సవాలు శుక్రవారం సాయంత్రం గోమాత గణపతి పూజతో ప్రారంభమయ్యాయి. సర్పంచి బీమా గాని రూపా బాల నరసయ్య పుణ్య దంపతులు, పలువురు దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అర్చకులు శ్రీనివాసచార్యులు ఆధ్వర్యంలో బ్రాహ్మణోత్తములు పూజలు నిర్వహించారు. గోమాత పూజ గణపతి పూజ పుణ్యాహవాచనం వాస్తు పూజ ఇత్యాది పూజలు మొదటి రోజు ప్రారంభమయ్యాయి. అగ్ని ప్రతిష్ట అనంతరం తీర్థ ప్రసాద వినియోగం జరిగింది. శనివారం రోజు రుద్ర హోమం సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలు జరుగుతాయని నిర్వాహకులు చెప్పారు. కార్యక్రమం సందర్భంగా ఆలయాన్ని పూలమాలలు విద్యుత్తు దీపాలు పచ్చని తోరణాలతో అలంకరించారు ఆలయ పరిసరాలలో ప్రత్యేక పందిళ్లను ఏర్పాటు చేశారు. సర్పంచి భీమ గాని రూప బాల నరసయ్య గౌడ్ ఉపసర్పంచి బొంత సుధాకర్, వార్డు సభ్యులు గ్రామ ప్రజలు ఆలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరుగుతున్నాయి.

## మాజీ ఎంపీటీసీ మృతికి సంతాపం

**నడిగూడెం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**

:మండలంలోని వల్లపురం మాజీ ఎంపీటీసీ రణబోతు భిక్షమారెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యం తో బాధపడుతూ శుక్రవారం మృతి చెందారు. ఆయన మృతి పట్ల మాజీ జెడ్పిటిసి సభ్యులు కిన్నెర నాగయ్య, కాంగ్రెస్ నాయకులు వల్లపు రెడ్డి సురేందర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి, పల్లా యుగంధర్ రెడ్డి ,కళింగ రెడ్డి, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ తవణం వెంకటరెడ్డి, స్థానిక సర్పంచ్ కేశగాని సరిత, సిరిపురం సర్పంచ్ వెంపటి రామారావు, దేవస్థానం చైర్మన్ తాళ్లూరు రమేష్, తదితరులు సంతాపం తెలిపి నివాళులర్పించారు.

## రోడ్డు వెంబడి కంపచెట్లను తొలగించిన సర్పంచ్

**అనంతగిరి ఫిబ్రవరి 13 ప్రభాత వార్త:**

మండల పరిధిలోని బొజ్జగూడెం తండా గ్రామంలో గల లంబాడి బావి సమీపంలో రోడ్డుకు ఇరువైపుల కంపచట్లు ఉండడంతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తున్న విషయాన్ని తెలుసుకున్న సర్పంచ్ గుగులోతు నీలాబాయి శ్రీనివాస్ నాయక్ శుక్రవారం గ్రామ పంచాయితీ సిబ్బందితో కంప చెట్లను తొలగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపులా కంప చెట్లు పెరగడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా కంప చెట్లను తొలగించామని అన్నారు. సర్పంచ్ చర్యతో సంతోషించిన గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## కన్నుల పండువగా శ్రీ లింగ బసవేశ్వర స్వామి అగ్నిగుండాలు

**బీబీనగర్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:**

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం పరిధిలోని పడమటి సోమారం గ్రామంలో గల శ్రీ లింగ బసవేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా గురువారం రాత్రి శ్రీ లింగ బసవేశ్వర స్వామి అగ్నిగుండాల కార్యక్రమం అశేష భక్తుల నడుమ కన్నుల పండుగగా జరిగింది. ఝుర్పుల రాం సింగ్, పుణ్యాసింగ్, యలమంచి రాజశేఖర్ శర్మ లు అగ్నిగుండాల కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం తెల్లవారుజామున స్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా గ్రామంలోని పురవీధుల గుండా అత్యంత వైభవ వేదంగా కొనసాగింది. రాత్రి సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారుల నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సంది గారి బస్వయ్య, ఈవో నరేందర్ రెడ్డి, ధర్మకర్తలు



ఆలేటి బలరాం, నడికుడి వెంకటేశ్, ఆల్వా గొపాల్ రెడ్డి, సుజాత, వంటల శ్రీశైలం, మాజీ ఎంపీటీసీ బొమ్మగోని బసవయ్య, ఆలయ మాజీ చైర్మన్లు యర్రబోతు శ్రీనివాస్ రావు, ఆల్వ వీరరెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆల్వ రామకృష్ణారెడ్డి, నాయకులు ఆలేటి రామ్ కొండల్, కుంభం సుభాష్ గౌడ్, ఎలిమినేటి కిషోర్ రెడ్డి, సందిగారి చందు పాల్గొన్నారు

## మల్లన్నసాగర్ 15వ కాల్వ నుంచి బస్వపూర్‌కు సాగునీటి విడుదరైతుల కోరిక





**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

యాదాద్రి భువనగిరి జిల్లాలో సాగునీటి సమస్యకు ఉపశమనం కలిగించే కీలక చర్యగా మల్లన్నసాగర్ 15వ కాల్వ ప్యాకేజీ నుంచి బస్వపూర్ రిజర్వాయర్‌కు నీటిని విడుదల చేశారు. జగదేవపూర్ మండలం పీర్లపల్లి గ్రామం వద్ద గేట్ వాల్‌ను తిప్పి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అధికారికంగా నీటిని ప్రవహింపజేశారు. రైతుల విజ్ఞప్తి మేరకు చేపట్టిన ఈ చర్యతో యాదగిరిగుట్ట పరిసర ప్రాంతాలు, జగదేవపూర్, ఆలేరు మండలాల పరిధిలోని పలు గ్రామాలకు సాగునీటి సరఫరా మెరుగుపడనుంది. ముఖ్యంగా రబీ పంటల సాగు దశలో నీటి కొరతతో ఇబ్బందులు పడుతున్న రైతులకు ఇది ఊరటగా మారింది. నీటి విడుదల అనంతరం స్థానిక సంప్రదాయ ప్రకారం గంగమ్మకు కొబ్బరికాయలు కొట్టి, పూలు చల్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రైతులు మంచి దిగుబడులు సాధించాలని ప్రార్థిస్తూ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అయిలయ్య మాట్లాడుతూ, రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. సాగునీటి అందుబాటును విస్తరించడం ద్వారా వ్యవసాయాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. అవసరమైన మేరకు నీటి పంపిణీ చేపట్టి, రైతుల అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. భవిష్యత్తులో కూడా మల్లన్నసాగర్, బస్వపూర్ ప్రాజెక్టుల ద్వారా మరింత విస్తీర్ణానికి నీరు అందించే దిశగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సాగునీటి శాఖ అధికారులు, రైతు సంఘాల నాయకులు, స్థానిక రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జిల్లాలో సాగునీటి నిర్వహణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు అధికారులు తెలిపారు.

## ఇండిపెండెంట్ల తరలింపుపై కాంగ్రెస్ ,బీఆర్ఎస్ మధ్య ఘర్షణ

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**



మున్సిపల్ ఎన్నికల ఫలితాల తర్వాత రాజకీయ వాతావరణం ఒక్కసారిగా ఉద్రిక్తమైంది. జనగామ జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీలో గెలుపొందిన ఇండిపెండెంట్ అభ్యర్థులను హైదరాబాద్‌కు తరలించే ప్రయత్నం నేపథ్యంలో కాంగ్రెస్ ,బిఆర్ఎస్ మధ్య తీవ్ర ఘర్షణ యాదాద్రి భువనగిరి జిల్లా రాయగిరి గ్రామ శివారులో చోటుచేసుకుంది.

### జనగామ నుంచి తరలింపు ప్రయత్నం..

.జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో గెలిచిన ఇండిపెండెంట్ అభ్యర్థులను హైదరాబాద్‌కు తీసుకెళ్తున్నట్లు సమాచారం. చైర్మన్ ఎన్నికల దృష్ట్యా వారి మద్దతు కీలకం కావడంతో ఈ పరిణామం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.

### ముందస్తు సమాచారం..

శివారులో కాపుఈ సమాచారం అందుకున్న భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కాంగ్రెస్ నాయకులు భువనగిరి శివారులో ముందుగానే చేరి వాహనాలను అడ్డుకున్నారు. అభ్యర్థులు ప్రయాణిస్తున్న వాహనం భువనగిరి చేరగానే కాంగ్రెస్ నాయకులు అడ్డుకోవడంతో వాగ్వాదం మొదలై, కాసేపటికే తోపులాటకు దారి తీసింది. ఇండిపెండెంట్లను బలవంతంగా తరలిస్తున్నారని కాంగ్రెస్ ఆరోపించగా, బీఆర్ఎస్ నేతలు అభ్యర్థులు స్వచ్ఛందంగా వస్తున్నారు అంటూ ఆరోపణలను ఖండించారు.

### నినాదాలతో మార్మోగిన ప్రాంతం.

.రెండు పార్టీల శ్రేణులు భారీగా ఘటనాస్థలికి చేరుకోవడంతో వాతావరణం ఉద్రిక్తంగా మారింది. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా బీఆర్ఎస్ శ్రేణుల నినాదాలు చేయగాకిడ్నాప్ రాజకీయాలు ఆపాలి" అంటూ కాంగ్రెస్ పోటీ గా ఆందోళన చేశారు. రోడ్డుపై గలాట, తోపులాట చోటుచేసుకుంది. పరిస్థితి అదుపు తప్పే అవకాశం ఉండడంతో పోలీసులు రంగప్రవేశం చేసి రెండు వర్గాలను చెదరగొట్టారు. అదనపు బలగాలను మోహరించి శాంతిభద్రతలను కట్టుదిట్టం చేశారు.

ఈ ఘటనలో బీఆర్ఎస్ నాయకులు గొంగిడి మహేందర్ రెడ్డి, క్యామ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. చివరకు ఇండిపెండెంట్ అభ్యర్థులను బీఆర్ఎస్ తమ ఆధీనంలోకి తీసుకుని అక్కడి నుంచి తరలించినట్లు తెలిసింది. జనగామ మున్సిపల్ చైర్మన్ ఎన్నికల ముందు ఇండిపెండెంట్ అభ్యర్థుల మద్దతు కీలకంగా మారింది. ఈ నేపథ్యంలో రెండు ప్రధాన పార్టీలు తీవ్ర రాజకీయ వ్యూహాలు అమలు చేస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా పరిస్థితులపై పోలీసులు నిఘా పెంచగా, నాయకుల కదలికలపై ప్రత్యేక దృష్టి సారించారు. రాబోయే రోజుల్లో రాజకీయ పరిణామాలు మరింత వేడెక్కే అవకాశముందని వర్గాలు భావిస్తున్నాయి.

## మున్సిపాలిటీల్లో సెక్షన్ 163 అమలు

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**



:జిల్లాలోని భువనగిరి, ఆలేరు, యాదగిరిగుట్ట, పోచంపల్లి, చౌటుప్పల్, మోత్కూర్ మున్సిపాలిటీలలో చైర్‌పర్సన్ ,వైస్ చైర్‌పర్సన్ పరోక్ష ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ఈ నెల 16వ తేదీ వరకు భారతీయ నాగరిక సురక్షా సంహిత సెక్షన్ 163 (పాత సీఆర్‌పీసీ 144) అమల్లో ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం జిల్లాలో కట్టుదిట్టమైన చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. పరోక్ష ఎన్నికలు ప్రశాంతంగా, నిర్భయంగా, పారదర్శకంగా జరిగేలా ముందస్తు జాగ్రత్త చర్యల భాగంగా సెక్షన్ 163ను అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ఏ ప్రజా లేదా ప్రైవేట్ ప్రదేశంలో ముగ్గురికి మించి వ్యక్తులు గుమికూడరాదని స్పష్టం చేశారు. అనధికార సమావేశాలు, శిబిరాలు, ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహించడం, ఎన్నికల నియమావళిని ఉల్లంఘించే విధంగా గుంపులు ఏర్పాటు చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనకు పాల్పడిన వారిపై తక్షణమే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రైవేట్ వాహనాలు, టూర్ వాహనాలు లేదా ఇతర మార్గాల ద్వారా ముందస్తు అనుమతి లేకుండా ప్రదర్శనలు, ర్యాలీలు నిర్వహించడం కూడా నిబంధనల ఉల్లంఘనగా పరిగణించబడుతుందని తెలిపారు. జిల్లా ప్రజలు, రాజకీయ పార్టీలు మరియు నాయకులు ఎన్నికల నియమాలను గౌరవించి పరిపాలనకు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి విజ్ఞప్తి చేశారు.

## మహిళా సమైక్య సంఘం భవనాల నిర్మాణ పనులు శంకుస్థాపన చేసిఎమ్మెల్యే వేముల వీరేశం

**నకిరేకల్. ప్రభాతవార్త. ఫిబ్రవరి. 13**



నకిరేకల్ మండలం లోని పాలెం, నోముల, చందుపట్ల గ్రామాల్లో నూతనంగా నిర్మిస్తున్న మహిళా సమాఖ్య సంఘం భవనాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబన, స్వయం ఉపాధి అవకాశాల పెంపు, సంఘాల బలోపేతం దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉంది . మహిళా సంఘాలకు సకల సదుపాయాలతో కూడిన భవనాలు ఏర్పాటు చేయడం ద్వారా వారి సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు మరియు ఆదాయ వనరుల అభివృద్ధికి ఈ భవనాలు కేంద్రాలుగా మారనున్నాయి. గ్రామాల అభివృద్ధి మహిళల అభివృద్ధితోనే సాధ్యమని పేర్కొంటూ, ప్రతి గ్రామంలో మహిళా శక్తిని ప్రోత్సహించే కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళా సంఘాల సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## డిగ్రీ బ్యాక్ లాగ్ విద్యార్థులకు చివరి అవకాశం

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త**

ఫిబ్రవరి 13 మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ పరిధిలో సంవత్సరం ప్రాతిపదికన 2011 12 విద్యా సంవత్సరం నుండి బ్యాక్లాగ్ విద్యార్థులకు, 2016 17, 2017 18, 2018 19 విద్యా సంవత్సరం బ్యాక్లాగ్ విద్యార్థులకు చివరి అవకాశం కల్పిస్తున్నట్లు సి ఓ ఈ డా ఉపేందర్ రెడ్డి తెలిపారు. పరీక్ష ఫీజు ఎటువంటి ఆలస్య రుసుము లేకుండా మార్చి 4వ తారీఖు వరకు చెల్లించవచ్చుని, 100 రూపాయల ఆలస్య రుసుముతో మార్చి ఆరవ తారీకు వరకు చెల్లించవచ్చని ఆయన తెలిపారు. పూర్తి వివరాలకు యూనివర్సిటీ వెబ్ సైట్ మరియు సంబంధిత కళాశాలను సంప్రదించాలని ఆయన తెలిపారు

## రాజపేటలో నగర సంకీర్తన

**రాజాపేట, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:**

రాజాపేట మండలంలో ఏకాదశి పర్వదినం సందర్భంగా మర్కుకుక్ శ్రీ భావానంద స్వామి వారి ఆశీస్సులతో శుక్రవారం నగర సంకీర్తన జరిగింది. అదరాసు పల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పర్యవేక్షణలో రాజపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు నగర సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులతో పాటు జై శ్రీమన్నారాయణ భక్త బృందం పాల్గొన్నారు. హరే రామ నామ జపం చేస్తూ రాజపేట పట్టణ ప్రధాన వీధుల గుండా పలు ఆలయాల సందర్శన చేస్తూ భక్తిశ్రద్ధలతో కార్యక్రమం నిర్వహించారు. అనంతరం శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో దీపారాధన మంగళహారతి, నారికేల సమర్పణ, తీర్థ ప్రసాద వినియోగం జరిగింది. ఈ కార్యక్రమంలో నంగునూరు రాజు, బిర్రు శ్రీనివాసులు, నాళ్ళ శేఖర్, కూనూరు బిక్షపతి, ఉప్పల రమేష్, నంగునూరు జగదాంబ, బోగ లత, పరమేశ్వరి, పుష్పలత, చామకూర అరుణ తదితరులున్నారు. మండలంలోని రఘునాథపురం, కాల్వపల్లి, చల్లూరు, రేణిగుంట గ్రామాలలో నగర సంకీర్తన సాగింది. ఆధ్యాత్మిక భావం పెంపొందించేందుకు, గ్రామ సంక్షేమం కోసం నగర సంకీర్తన నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ....



**రాజాపేట ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**

విద్యార్థు భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే గురుతరమైన బాధ్యత గురువులపైననే ఉన్నదని నెమిల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నమిల భరత్‌కుమార్ అన్నారు. శుక్రవారం నమిల మండల ప్రాథమిక పాఠశాల స్వయంపరిపాలన దినోత్సవంలో భరత్‌కుమార్ మాట్లాడుతూ అక్షరాలు దిద్దించి విదార్థుల జీవితాలను మలుపు తిప్పే శక్తి ఒక్క ఉపాధ్యాయునికే ఉందన్నారు. ప్రశ్నలు అడిగి ప్రపంచాన్ని పరిచయం చేసేవాడే, విజ్ఞాన అక్షర సమాజానికి దిక్సూచి ఉపాధ్యాయులేనన్నారు. ఈ సందర్భంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకల వివరాలు చెప్పారు. కలెక్టర్ గా కొలిపాక తనూజ, డి. ఈ. ఓ గా బి. చక్రవర్ధన, ఎంఈవోగా జె.సాత్విక్, ప్రధానోపాధ్యాయురాలిగా యశ్విత, ఎండీవోగా ఎన్. హరిక, తహసిల్దార్ గా లక్ష్మీప్రియ, పి. ఈ. టి. గా మేఘవర్షిత, డాక్టర్‌గా పూజ అధికారులుగా ఇంజ హర్షవర్ధన్, దీక్షిత, ప్రవళిక, ప్రయాంక వర్షిణి, పరమేశ్వరి, ధనలక్ష్మిలు తెలుగు, ఇంగ్లీష్, గణితం. సైన్సు ఉపాధ్యాయులుగా భవశ్రీ, తేజస్విని,, ప్రసాద్, చారీలు 4 వ తరగతి ఉద్యోగులుగా వ్యవహరించారని వివరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. చక్కగా బోధించిన విద్యార్థులకు బహుమతులు పంపిణి చేసి అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయులుగా కె.మమత, ఎం భార్గవి లు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించి అక్షరోపన్యాసం చేసి విద్యార్థులు భావిజీవితాల్లో అద్భుతమైన ఫలితాలు సాధించాలని పిలుపునిచ్చారు. వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

## వేసవిలో నీటి ఎద్దడి తీవ్రతకు ముందస్తు చర్యలు
## ....సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి

**చింతపల్లి,ఫిబ్రవరి13,ప్రభాతవార్త:**



తీదేడు గ్రామంలో నీటి ఎద్దడి నివారణకు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి చర్యలు చేపట్టారు.గ్రామంలోని బోర్ మోటార్లను మరమత్తులు చేయించడం జరిగిందన్నారు.నీటి కొరత రాకుండా అన్ని చర్యలు తీసుకుంటామని ఆమె భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప్ప సర్పంచ్ ఇడబోయిన వెంకటయ్య మాజి ఉపసర్పంచ్ ధరణిపతి రమణరావు,ఉలుపాల శేఖర్‌రెడ్డి,వార్డు సభ్యులు బొడ్డు పార్వతమ్మ యాదగిరి,మాదగోని కృష్ణ గౌడ్,గంటెల అలివేలు సోమయ్య,దాసరి కళమ్మ ముత్తయ్య,రెడ్డి పద్మ పరమేష్,మర్ల యాదగిరి,శివర్ల పర్వతాలు గ్రామస్తులు సిమర్ల శ్రీను యాదవ్,మొరుపోజు లక్షి మ్రపతి,జూలురు శ్రీధర్,కలగోని మల్లయ్య,సందె శ్రీశైలం,మల్టిపర్పస్ వర్కర్స్ ఐతమోని భరత్,రాశిక మల్లయ్య,సందె ఎల్లయ్య,సందె లక్ష్మయ్య తదితరులున్నారు.

## స్వామి వివేకానంద బుర్రకథ పుస్తకావిష్కరణ

**ఆలేరు, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త:**

శ్రీ రామకృష్ణ విద్యాలయం ప్రధానాచార్య, తెలంగాణ బుర్రకథ కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు అయిన బండిరాజుల శంకర్ రచించిన ఖిస్వామి వివేకానంద బుర్రకథఖి పుస్తకావిష్కరణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆవిష్కరించారు. గురువారం సాయంత్రం హైదరాబాద్ రవీంద్రభారతిలో తెలంగాణ బుర్రకథ కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారు డా. కె.వి. రమణాచారి 74వ జన్మదిన వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ తెలంగాణ జానపద కళలను కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందని అన్నారు. కళల పట్ల, కళాకారుల పట్ల డా. కె.వి. రమణాచారి సేవలు ప్రశంసనీయమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులుమ డా. ఏనుగు నరసింహారెడ్డి, ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు డా. కసిరెడ్డి వెంకట రెడ్డి మాట్లాడుతూ సమాజంలో చైతన్యం తీసుకురావడంలో బుర్రకథ ప్రముఖపాత్ర పోషించిందని అన్నారు ఈ. కార్యక్రమంలో సంఘం కార్యదర్శి సాలం కృష్ణయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు డా. పోరెడ్డి రంగయ్య, కళాకారులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వీర సోమేశ్వర స్వామి ద్వితీయ వార్షికోత్సవం

**రాజాపేట ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**

భక్తి మార్గం అనుసరించడం ద్వారానే మానవునికి ముక్తి సాకారం అవుతుందని, "కాయకమే కైలాసం" అనే బసవేశ్వరుని హితబోధను అనుసరించాలని హైకోర్టు న్యాయవాది పగడాల సంహిత పేర్కొన్నారు. శుక్రవారం బేగంపేట గ్రామం రాజాపేట మండలంలో 470 సంవత్సరాల పురాతన చరిత్ర కలిగిన శ్రీ వీర సోమేశ్వర స్వామి దేవాలయ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా ఆమె హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ పారిశ్రామికవేత్త కోటి బాలరాజు మాట్లాడుతూ ముఖ్యంగా మానవుడు భక్తి మార్గంతో పాటు నిష్కామ కర్మలు చేసినప్పుడే భగవంతుడు సంతోషిస్తాడని ఆయన అన్నారు.ఈ సందర్భంగా దేవాలయ ప్రాంగణంలో గణపతి హోమము, నవగ్రహ పూజ, రుద్రహోమము, శిఖర పూజను ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా ద్వితీయ వార్షికోత్సవం పురస్కరించుకొని భక్తులకు అన్నప్రసాద్ వితరణ చేశారు. కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు మరియు పగడాల వంశస్థులు పగడాల హరినాథ్, శ్రీశైలం, శివప్రసాద్, సందీప్, శశాంక్ శివశంకర్, కోటి బాలరాజ్, రాకేష్ గురుస్వామి, బేగంపేట్ జిపిఓ ఉమా,మాజీ ఎంపీటీసీ భోగ హరినాథ్, నరేందర్ రెడ్డి, ఇంద్రారెడ్డి, అచ్చుతానంద రెడ్డి, మంత్రాల సుమన్,తోట శశి గౌడ్ , చిగుళ్ల లింగం, ముల హరినాథ్, గణేష్ ఆలయ పూజారులు విష్ణు, ఏలే విట్టల్ తో పాటు గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు, ఈ సందర్భంగా హరే రామ హరే కృష్ణ భక్తబృందం చెడిదీపు సత్యనారాయణ ఆధ్వర్యంలో భజన కార్యక్రమం వీనుల విందుగా సాగింది.

## అనురాగ్ లో తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరం

**అనంతగిరి ఫిబ్రవరి 13 ప్రభాత వార్త:**

మండల కేంద్రంలోని అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో తల సేమియా బాధితులకు ఉచిత రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. నిఖిల్ సెల్ సొసైటీ నోవా బ్లడ్ బ్యాంక్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో సుమారు143 మంది విద్యార్థులు రక్తాన్ని ఇచ్చారు.ఈ సందర్భంగా సొసైటీ ప్రతినిధి డా. ఆదిల్ ఖాన్ మాట్లాడుతూ సేకరించిన రక్త



నమూనాలను తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు అందివ్వడం జరుగుతుందని అన్నారు.రక్తదాన శిబిరంలో చురుకుగా పాల్గొని రక్తాన్ని అందించినవిద్యార్థిని విద్యార్థులను ఆయన అభినందించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ సురేష్ కుమార్ మాట్లాడుతూ తమ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ప్రోగ్రాం ఇన్చార్జి వెంకటేశ్వరరావు నేతృత్వంలో ఇలాంటి సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించడం,అందులో విద్యార్థులు చురుకుగా పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఇదే విధంగా ప్రతి ఒక్కరు ఇలాంటి సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రతినిధులు జైపాల్ రెడ్డి, పాండురంగా ప్రసాద్,భూపతి రావు,వివిధ విభాగాల అధిపతులు,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆంగ్ల భాష దినోత్సవం

**తుర్కపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కవయిత్రి, స్వతంత్ర సమరయోధురాలు సరోజినీ నాయుడు జయంతి ని ఆంగ్ల భాష దినోత్సవం గా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు రాంపల్లి శ్రీనివాస్ ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆంగ్ల భాషలో మంచి ప్రావీణ్యం సంపాదిస్తే భవిష్యత్తులో మంచి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల ఉపాధ్యాయుడు పలుగుల సతీష్, కుమార్ భూక్య గోవింద్, ఉపాధ్యాయులు పెద్ది బిక్షమయ్య, దూదిపాల జ్యోతి, విశ్వేశ్వరరావు, మాధురి, సుజాత, హరిత, మధుకర్, అంబాజీ, వెంకటలక్ష్మి ,చంద్రమోళి, అనూష, విద్యార్థులు పాల్గొన్నారు

వీరారెడ్డిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఆంగ్లభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్వతంత్ర సమరయోధురాలు సరోజినీ నాయుడు జయంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు బండారి సత్యం, ఉపాధ్యాయులు గీతా, శ్రీనివాస్, జరీనా భాను బేగం, బిక్కం సాహెబ్ ,కచ్చిగళ్ళ మల్లయ్య, వసంత విజయ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు

## చల్లూరు శివాలయ ఉత్సవాలు



**రాజాపేట, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**

చల్లూరు గ్రామంలోని అతి పురాతన, కోరిన కోర్కెలు తీర్చే శ్రీశ్రీశ్రీ శివ శంకర పార్వతీ దేవాలయ 18వ వార్షికోత్సవ వేడుకలు, శివరాత్రి ఉత్సవాలు శుక్రవారం సాయంత్రం గోమాత గణపతి పూజతో ప్రారంభమయ్యాయి. సర్పంచి బీమా గాని రూపా బాల నరసయ్య పుణ్య దంపతులు, పలువురు దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అర్చకులు శ్రీనివాసచార్యులు ఆధ్వర్యంలో బ్రాహ్మణోత్తములు పూజలు నిర్వహించారు. గోమాత పూజ గణపతి పూజ పుణ్యాహవాచనం వాస్తు పూజ ఇత్యాది పూజలు మొదటి రోజు ప్రారంభమయ్యాయి. అగ్ని ప్రతిష్ట అనంతరం తీర్థ ప్రసాద వినియోగం జరిగింది. శనివారం రోజు రుద్ర హోమం సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలు జరుగుతాయని నిర్వాహకులు చెప్పారు. కార్యక్రమం సందర్భంగా ఆలయాన్ని పూలమాలలు విద్యుత్తు దీపాలు పచ్చని తోరణాలతో అలంకరించారు ఆలయ పరిసరాలలో ప్రత్యేక పందిళ్లను ఏర్పాటు చేశారు. సర్పంచి భీమ గాని రూప బాల నరసయ్య గౌడ్ ఉపసర్పంచి బొంత సుధాకర్, వార్డు సభ్యులు గ్రామ ప్రజలు ఆలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరుగుతున్నాయి.

## మాజీ ఎంపీటీసీ మృతికి సంతాపం

**నడిగూడెం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**

:మండలంలోని వల్లపురం మాజీ ఎంపీటీసీ రణబోతు భిక్షమారెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యం తో బాధపడుతూ శుక్రవారం మృతి చెందారు. ఆయన మృతి పట్ల మాజీ జెడ్పిటిసి సభ్యులు కిన్నెర నాగయ్య, కాంగ్రెస్ నాయకులు వల్లపు రెడ్డి సురేందర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి,పల్లా యుగంధర్ రెడ్డి ,కళింగ రెడ్డి, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ తవణం వెంకటరెడ్డి, స్థానిక సర్పంచ్ కేశగాణి సరిత, సిరిపురం సర్పంచ్ వెంపటి రామారావు, దేవస్థానం చైర్మన్ తాళ్లూరు రమేష్, తదితరులు సంతాపం తెలిపి నివాళులర్పించారు.

## రోడ్డు వెంబడి కంపచెట్లను తొలగించిన సర్పంచ్

**అనంతగిరి ఫిబ్రవరి 13 ప్రభాత వార్త:**

మండల పరిధిలోని బొజ్జగూడెం తండా గ్రామంలో గల లంబాడి బావి సమీపంలో రోడ్డుకు ఇరువైపుల కంపచట్లు ఉండడంతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తున్న విషయాన్ని తెలుసుకున్న సర్పంచ్ గుగులోతు నీలాబాయి శ్రీనివాస్ నాయక్ శుక్రవారం గ్రామ పంచాయితీ సిబ్బందితో కంప చెట్లను తొలగించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపులా కంప చెట్లు పెరగడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా కంప చెట్లను తొలగించామని అన్నారు. సర్పంచ్ చర్యతో సంతోషించిన గ్రామస్తులు అభినందనలు తెలిపారు.